REGISTERED No. 1118.

విడిపత్రిక అణా.

అనుబంధము

ఆంధ్రపత్రిక

Founder K. NAGESWARA RAO

ANDHRA PATRIKA DAILY

Editor B. SAMBHU PRASAD

Vol. 26 { మద్రాసు 3-12-39 ఆదివారము MADRAS, SUNDAY DECEMBER 3, 1939 { No. 214

ఫిన్లండు తీవ్రప్రతిఘటన

రష్యాపై అమెరికావర్య

నూతన ఫిన్లండు ప్రభుత్వంతో రష్యా ఒడంబడిక

ప్రజాప్రభుత్వ సైన్యాలు యుద్ధం సాగిస్తూనే యున్నవి

రష్యాకోరిక లన్నియు అంగీకరింపబడుట

రష్యాదౌర్జన్యమునుగురించి సమితికి ప్రభుత్వపువిజ్ఞప్తి

పెట్సమొక్రొనగరముమరల ఫిన్లండుకు స్వాధీనమైనది-రష్యాసైన్యాలకుఅపారనష్టం

హిట్లరుసలహాను స్టాలిను తిరస్కరించుట—హిట్లరు ఆందోళన

రష్యా అధికారుల ఆదరణకు టెరిజోకిలో స్థాపింపబడిన ప్రజాప్రభుత్వము సోవియటు ప్రభుత్వముతో ఒడంబడికి గావించుకొనినట్లు వార్త వచ్చినది. రష్యా ప్రభుత్వమువారు కోరుచున్న షరతు లన్నియు అంగీకరింపబడినవి.

ఫిన్లాండులో రష్యా సైనికులదాడి సాగుచున్నదనియు, ఉభయసేనలకు పోరాటము జరుగుచున్నదనియు వార్తలు వచ్చుచున్నవి. హెలిసింకి నగరము ఇతరనగరములు గ్రామములు రష్యా వైమానికుల బాంబులవల్ల తగులబడి పోవుచున్నవి.

జర్మని-రష్యాఒడంబడికి నాడీనాయకుల అంతఃకలహములకు దోహదమొసగుచున్నదనియు స్టాలినువిధానము హిట్లరుకు ఆందోళన కలుగజేయుచున్నదనియు తటస్థరాజ్యములనుండి వచ్చుచున్న వార్తలవల్ల తెలియుచున్నది.

ఒడంబడిక షరతులు

లండను, డిసెంబరు 2:—

ఉభయరాజ్యములు పరస్పరము సహాయము గావించుకొనుటకు టెరిజోకిలోఏర్పడినఫిన్లండు ప్రొత్తప్రజాప్రభుత్వమువారుసోవియటు ప్రభుత్వముతో ఒక ఒడంబడిక గావించుకొనిరని మాస్కోనుండి వైరులెసుద్వారా వార్తవచ్చినది. ఆ ఒడంబడికయందలి ముఖ్యషరతు లీడిగువ వివరింపబడినవి.

(1) కెరలియను ఇస్తుమసులో లెనిను గ్రాడుకు ఉత్తరముగ 3970 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణమైన రాజ్యభాగమును ఫిన్లాండు ప్రభుత్వమువారు రష్యాపర మొనర్చెదరు. దీనికి బదులుగ ఫిన్లండును ఆనుకొనియున్న కెరెలియాఅను రష్యారాష్ట్రమున 70 వేల చదరపు కిలోమీటర్ల విస్తీర్ణమైన రాజ్యభాగమును రష్యా ప్రభుత్వమువారు ఫిన్లాండుపర మొనర్చెదరు (8 కిలోమీటర్లు 8 మైళ్లు) ఈ రాజ్యభాగము కాక 1200 లక్షల ఫిన్లాండు మార్కులను పరిహారముక్రింద రష్యా ప్రభుత్వమువారు ఫిన్లాండుకు చెల్లించెదరు.

(2) హాంగో ద్వీపకల్పము, చుట్టుప్రక్కలనున్న ద్వీపములు, సముద్రప్రదేశములు రష్యాకు 30 సంవత్సరములకాలము గుత్తకు ఇవ్వబడును. ఇతరరాజ్యములు ఫిన్లాండు గల్పద్వార దౌర్జన్యకార్యము జరుపుటకు వీలులేనివిధమునహాంగోలో రష్యాప్రభుత్వమువారు సైనిక నావిక కేంద్రములను స్థాపించెదరు.

(3) ఫిన్లాండు గల్పందలి హోగోలాండు, సీసుకారి, జోర్కో ద్వీపములు మరికొన్ని ద్వీపములు రష్యాకు ఇవ్వబడును ఆర్టికుపసముద్రములో స్రిడ్డి ద్వీపకల్పములుకూడ రష్యాకు ఇవ్వబడును. ఈ రాజ్యభాగములను రష్యాపర మొనర్చినందులకురష్యాప్రభుత్వమువారు ఫిన్లాండుకు 3000 లక్షల మార్కులను పరిహారము చెల్లించెదరు.

(4) ఫిన్లాండు ప్రజాప్రభుత్వమునకు రష్యాప్రభుత్వమువారు ఆయుధములను యుద్ధసామగ్రిని సప్లయిచేయుదురు.

ఈ ఒడంబడిక 20 సంవత్సరముల కాలము అమలునందుండును. ఒడంబడిక వెంటనే అమలునకు వేబడును.

సంతకములు చేయబడుట

మాస్కో, డిసెంబరు 2:—

నేటిదినము మాస్కోలో స్టాలిను గారిఎదుట రష్యా ప్రభుత్వము పక్షమున మాలోటావు గారు ఫిన్లాండుపక్షమున ఫిన్లాండు ప్రజాప్రభుత్వపుప్రధానమంత్రి కుసినెను గారు ఈఒడంబడికయందు సంతకములుచేసిరి.

రాయబారులను నియమించుకొనుటకు నిర్ణయము

మాస్కో, డిశంబరు 2:—

నూతనముగ ఏర్పరుపబడిన ఫిన్లండు ప్రజాప్రభుత్వపు ప్రధాని కొసినెను గారు రష్యాతో రాజకీయసంబంధముల నేర్పరచుకొనుటకు రష్యాప్రభుత్వమువారి కొక సందేశ మంపిరి. రష్యాప్రభుత్వమువారు ఫిన్లండు ప్రజాప్రభుత్వమును అంగీకరించి రాజకీయసంబంధముల నేర్పరచుకొనుటకు రాయబారిని నియమించుటకును తీర్మానించుకొనిరి.

వైటిప్రభుత్వపు వైఖరి

హెలిసింకి, డిసెంబరు 2:—

హెలిసింకినగరమున యేర్పడిన ఫిన్లండుప్రభుత్వవర్గపు ప్రధాని వైటిగారు అమెరికాప్రజలకు బ్రాడ్‌కాస్టుద్వారా ఈక్రింది సందేశమంపిరి:—

ప్రక్క ప్రక్కగనుండు రెండురాజ్యములకు సహజముగయేర్పడు తగాదాలను సామ్యమునువిధమున పరిష్కరించుకొనుటకు రష్యాతో సంప్రదింపులుజరుప ఫిన్లండుప్రభుత్వమువారు సిద్ధముగనున్నారు. కాని ఫిన్లండు స్వాతంత్ర్యమును భంగపరచునట్టిమరతులను ఫిన్లండు ప్రజలెన్నటికిని అంగీకరింపరు. ఫిన్లండుసమస్యలను ఫిన్లండు ప్రజలే పరిష్కరించుకొనవలయునుగాని దౌర్జన్యముతో ఇతరరాజ్యములు గావించుకొన్నయములను ఫిన్లండుప్రజలు ఏమాత్రము అంగీకరింపరు.

వైటిప్రభుత్వమును రష్యా నిరాకరించును

లండను, డిశంబరు 2:—

హెలిసింకిలో బ్రిటను రాయబారిగనున్న స్మోగారు లండనుకు పంపినసందేశములను బట్టి చూడ ప్రభుత్వస్థానమును హెలిసింకినుండి మార్చవలయునను ఉద్దేశము ఫిన్లండు ప్రభుత్వమువారికి లేదనియు బ్రిటను రాయబారికార్యాలయమును హెలిసింకియందే యుండుననియు స్పష్టమగుచున్నది. కొత్తప్రధాని వైటిగారు ఫిన్లాండు బాంకి గవర్నరుగ పనిచేసినవారు. వీరికి ఫిన్లాండులో నేగాక బ్రిటనులోకూడ గొప్పపలుకుబడి గలదు. ఈ ప్రభుత్వవర్గమున అన్నిపక్షములవారికి ప్రాతినిధ్యముకలుగజేయబడినది. ఫిన్లాండు పైరష్యా సేనలదాడి విరమింపబడిన ఒడంబడిక విషయమైరష్యాతో మరల సంభాషణలు ప్రారంభింప వైటిప్రభుత్వమువారు సిద్ధముగ నున్నట్లు తెలియుచున్నది. కాని ఇందులకు రష్యాప్రభుత్వమువారు అంగీకరింపరని తోచుచున్నది. టెరిజోకిలో ప్రజాప్రభుత్వమను పేరుతో క్రొత్తప్రభుత్వము స్థాపింపబడినదను వార్తవల్ల ఫిన్లాండు రష్యా భావిసంబంధములు ఏవిధముగ నుండునో ఊహించుటకు వీలుగనున్నది. టెరిజోకిలో స్థాపింపబడిన ప్రభుత్వమునే రష్యాప్రభుత్వమువారు అంగీకరించెదరనియు, ఈ ప్రభుత్వవర్గముతో రాజీ రాయబారములు జరుపబడునని మాలోటావుగారు ఇటీవల గావించిన బ్రాడ్‌కాస్టుప్రకటన ఫిన్లాండులో రష్యా అవలంబింపగల విధానమును సూచించుచున్నది.

కుసునెను పూర్వ చరిత్ర

ప్రజాప్రభుత్వపు ప్రధాని కుసునెను గారి పూర్వచరిత్రను గమనించి ఇతడుపూర్తిగ కమ్యూనిస్టు అనుచరుడని తేలుచున్నది. కొన్నిసంవత్సరములక్రితము కుసునెను గారు అంతర్జాతీయ కమ్యూనిస్టుపక్షపు కార్యదర్శిగ పని చేసియుండిరి. 15 సంవత్సరముల క్రితము బ్రిటను రాజకీయములందు గొప్ప కలవరము కలుగజేసిన జినో విలేఖరియందు సంతకము చేసిన వారిలో నొకరుగ నున్నారు.

నానాజాతిసమితికి అప్పీలు

హెలిసింకి, డిసెంబరు 2:—

ఫిన్లాండుపై సోవియటు సేనలు దాడివెడలుట గురించి సమితి సంఘమునకు విన్నపము పంప ఫిన్లాండు ప్రభుత్వమువారు తీర్మానించుకొనిరి. సమితి నిర్మాణము నందలి 11, 15 ఆర్టికలుల ననుసరించి వెంటనే తగు చర్య తీసికొనవలయునని ఫిన్లాండు ప్రభుత్వమువారు జెనీవాయందలి తమ ప్రతినిధికి ఉత్తరువులు పంపిరి. (ఇతర రాజ్యముల దౌర్జన్యమునకు ఒకసభ్యరాజ్యము గురియైనప్పుడు సమితిసంఘమును సమావేశపరచు విషయమున అనుసరింపవలసిన విధానము ఈ ఆర్టికలులయందు వివరింపబడినది.

ఫిన్లాండు సేనాని ప్రకటన

హెలిసింకి, డిశంబరు 2:—

ఫిన్లాండు ప్రధానసేనాని ఫీల్డు మార్షలు మానరహీం గారు ఫిన్లాండు సైనికులనుద్దేశించి ఈ క్రింది ప్రకటన గావించిరి:—

ఫిన్లాండు స్వాతంత్ర్యసంగ్రామము మరల ప్రారంభమైనది ఈ సంగ్రామమున ఇదియే కడపటిఘట్టమని చెప్పవచ్చును. ఈ స్వాతంత్ర్యసంగ్రామమున ప్రతి ఫిన్లాండుసైనికుడు తనధర్మమును నిర్వహింపగలడని నమ్ముచున్నాను.

స్వీడను హాలండుప్రజల సహాయము

లండను, డిశంబరు 2:—

ఫిన్లాండుప్రభుత్వపక్షమున యుద్ధముచేయవేలకొలది స్వీడను డెన్మార్కుప్రజలు ఉత్సాహము ప్రకటించుచున్నారు. వాలంటీరులుగ చేరదలచిన వారుస్టాకుహోల్ంలో పెనుహాగెను నగరములందలి ఫిన్లాండు రాయబారుల కార్యాలయములందు తమ పేర్లను ఇచ్చుచున్నారు.

ఫిన్లాండు రష్యా బలాబలములు

పారిస్, డిసెంబరు 2:—

ఈ యుద్ధము సందర్భమున రష్యాఫిన్లాండు బలాబలములు గురించి సైనికనిపుణులు తర్కించుచున్నారు. రష్యాకున్నంత సైనిక బలముప్రపంచములో మరియే ఇతరరాజ్యమునకులేదు. సంఖ్యయందు రష్యా సైనికబలము అద్వితీయమైనదనను రెండు ఖండములందు రష్యాసైనికదళములు వెదజల్లబడియుండుటచే సంగ్రామసమయములందు ఈ బలమునంతయు ఉపయోగించుటకు వీలులేదు. అంతేకాక రష్యాసేనల నిర్మాణము కూడ అంత తృప్తికరముగ లేదు. 1937 సంవత్సరమున తనకు ప్రతికూలముగనున్న సైనికోద్యోగులను స్టాలినుగారు ఉద్యోగములనుండి తరిమివైచిన పిమ్మట అల్పమగు అనుభవముగల యువకులు సైనికశాఖాధికారులుగ నియమింపబడిరి. యుద్ధపు బాధ్యతలను వీరు నిర్వహింపగలరా అను సందేహము ఏర్పడుచున్నది. కాని ఫిన్లాండుసేనలో 9 దళములు మాత్రమే యున్నను ఇవి సమగ్రమగు శిక్షపొందినవిగ నున్నవి. అంతేకాక ఫిన్లండులో చలి అధికము. వాడుకపడిన ఫిన్లండుసైనికులు ఈ చలిని భరింపగలరు గాని రష్యాసైనికులు భరింపజాలరు.

కాని ఫిన్లాండుకు ఆయుధసామగ్రి తక్కువగ నున్నది. 150 విమానములు మాత్రమేయున్నవి. కొన్ని సంవత్సరముల క్రితము తయారుచేయబడిన టాంకీలు ఫిర్తనులు మాత్రమే యున్నవి. కొత్తరకపు యుద్ధసామగ్రిలేదు. కాని పరిహార్దులవద్ద నిర్మింపబడిన కోటల శ్రేణి కొంతవరకు దుర్భేద్యమైనదిగ పరిగణింపబడుచున్నది.

(2-వ పేజి చూడుడు)

రష్యాకు విమానములను విక్రయించవద్దు

అమెరికా వర్తకులకు రూజువెల్టు హెచ్చరిక

తటస్థవిధానములో మార్పులా?

సివిలియను ప్రజలపై బాంబులు వేయలేదని మాలటావు సమాధానం

వాషింగ్టను, డిసెంబరు 2:—

సైనికులుగాని నిరపరాధులగు సాధారణ ప్రజలపై నిష్కారణంగా బాంబులువేయు చర్యలను నిరసించుటకు అమెరికాసంయుక్తరాష్ట్రముల ప్రభుత్వము అవలంబింప దలచిన విధానమును మన్నించుచుండు కొని వ్యవహరింప వలెనని గోరుచు రూజువెల్టు అధ్యక్షుడు నేడు, అమెరికాలో విమానముల తయారు చేయు పారిశ్రామికులకు ఎసమతి వ్యాపారస్థులకు ఒక ప్రకటన గావించిరి. ఆ ప్రకటనలో ఏ దేశపు పేరును పేర్కొన బడలేదు.

ఈ ప్రకటనను ప్రచురించుచు, రూజువెల్టుగారి కార్యదర్శియైన యర్లీగారు, ఆ ప్రకటనలో సూచింపబడిన విధానమును అమలు జరుపుటలో, అమెరికను పారిశ్రామికులు వర్తకులు గన్పరచుచున్న సహకార సద్భావములను చాల ప్రశంసించిరి.

ప్రస్తుత యుద్ధ పరిస్థితులలో సంయుక్తరాష్ట్రము అవలంబింప వలసిన విదేశాంగ విధానమునునిర్ణయించుకొనుటకు రూజువెల్టుగారి ప్రకటన చాలవరకు మార్గదర్శక మగుననియు, అందుచే నిది చాలముఖ్యమైనదనియు, రాజకీయనాయకులు విదేశాంగ రాజ్యతంత్రజ్ఞులు భావించుచున్నారు. తటస్థవిధానచట్టముచే చిక్కుపరుపబడి, శృంఖలాబద్ధమైయున్న అమెరికను విదేశాంగవిధానము, రూజువెల్టుగారి ప్రకటనవలన అంతర్జాతీయ వ్యవహారములలో నికమీద అమెరికా చురుకైనచర్యల తీసుకొనుటకు అవకాశము కలుగుతుంది.

ప్రస్తుత రష్యా-ఫిన్లండు కలహములో దురాక్రమణ మొనర్చినది రష్యాయేయని ప్రకటించుటయు, ఆ దేశమునకు యుద్ధసామానులు ఎసమతులు సాపవలెననుటలోను రూజువెల్టుగారి చర్యను ప్రజలు పూర్తిగ బలపరచుచున్నారు. ఈరెండు చర్యలనుగూడ, నిజముగ, అమెరికా తటస్థవిధాన చట్టముయొక్క ఉద్దేశములకు విరుద్ధమే.

నిరపరాధులగు ప్రజాసామాన్యముపై బాంబులువేయరాదని రూజువెల్టు అధ్యక్షుడు గావించిన విన్నపమునకు- ఆ విన్నపములో అర్థములేదనియు, రష్యావారు సివిలియన్‌ప్రజలపై బాంబులు వేయుటయే లేదనియు, రష్యా విదేశాంగమంత్రి మాలటావుగారు రొసగిన ప్రత్యుత్తరము సంయుక్తరాష్ట్రములలో ప్రజల ఆగ్రహమును ఇనుమడింపచేసినది. సివిలియన్ ప్రజలు పిల్లలు పున్నచోట బాంబులు వేయబడెననియు కొందరు మరణించిరనియు అమెరికా రాయబారులు స్పష్టముగ చెలిపిరని కొన్ని బాంబుల శబ్దము, టెలిఫోను ద్వారా అమెరికాలోకూడా వినిపించెనని అమెరికా అధికారులు తెలుపుచున్నారు.

ముందుకర్తవ్యాన్ని గురించి ఆలోచనలు

రూజువెల్టు అధ్యక్షుడు, కార్డెలుహుల్లుగారు, రష్యాతోగల సంబంధముల గురించియు ముందు అవలంబింపవలసిన కార్యవిధానమును గురించియు చేటిదినమున దీర్ఘముగ చర్చించిరి.

విమానాలవిక్రయము నిలిపివేయబడెను

న్యూయార్కు, డిసెంబరు 2:—

రష్యాకు విమానముల ఎసమతులను, అమెరికను పారిశ్రామికులు అప్పుడే నిలిపివేసిరనియు, విమానములు మిందలను యుద్ధయంత్రములకొనుటకిచటనున్న రష్యను అధికారులు ఒకఫాక్టరీనుండి మరియొక ఫాక్టరీకి - తిరుగులాడుచున్నారనియు, రొక్కంగా ఎంతెంతో హెచ్చుధరల నిచ్చెదమని చెప్పుచున్నను సరకు సెవరు విక్రయించుట కంగీకరించుట లేదనియు, న్యూయార్కు పోస్టుపత్రిక తెలుపుచున్నది. (యూటరు)

రాయర్లీగారి విమర్శ

వాషింగుటను, డిసెంబరు 2:—

రష్యావారు నిరపరాధులను సివిలియన్‌ప్రజలపైనను పిల్లలపైనను బాంబులు వేయుటలేదనియు,

(2 వ పేజి చూడుడు

పశ్చిమరంగం

యుద్ధరంగానికి క్రొత్త బ్రిటిషుపటాలములు

కార్మిక సంఘములకు కూడ బ్రిటిషు పరిశ్రమలయందు అధికారము

ప్యారిస్, డిసెంబరు 2:—

గతరాత్రి యుద్ధరంగంలో విశేషాలుఏమీన్నీ లేవు.

క్రొత్తబ్రిటిషు పటాలములు

లండను, డిసెంబరు 2:—

రిజర్వు సైనికదళములలోని మొదటి దళము యీనెల 15-వ తేదిని వచ్చి హాజరు కావలెను అని ఇంగ్లండులో ఉత్తర్వు చేయబడెను యుద్ధ వ్యవహారసంబంధంలేని ప్రాంతాలలోఉన్న సైనికులు యుద్ధరంగానికి పంపబడుదురు. యుద్ధరంగంలోఉన్న 1919 సంలిపు సైనికదళముల తాలూకు వారందరును యుద్ధరంగంలోనుండి పంపివేయబడుదురు. వారిస్థానే క్రొత్తదళములు ఉంచబడును.

బ్రిటిష్ కార్మికులకు క్రొత్తఅధికారం

ఇంగ్లాండులో యుద్ధావసరములకై తయారు చేయవలసిన యావత్తు వస్తుసామగ్రి నిన్న సమృద్ధిగా గరిష్ఠప్రమాణంలో ఉత్పత్తి చేయగల్గునిమిత్తమై ఉత్పత్తివిషయంలో ఫ్యాక్టరీలను ఏవిధంగా పనిచేయించవలెనని ఆలోచించునట్టి మంత్రియొక్క పరిపాలనా వ్యవహారములందు కార్మిక సంఘములకుకూడా కొంత పలుకుబడిని అధికారావకాశములను వోటింగుప్రపత్తికి కలుగజేయుటకు సప్లయిలు శాఖామంత్రి ఒక క్రొత్త స్కీమును తయారుచేసెను. ఇంగ్లాండులోని 18 ప్రాంతాలలో కార్మికశాఖలయొక్క ప్రతినిధి వర్గములు కమిటీలున్ను బోర్డులున్ను ఏర్పాటు చేయబడును. బోర్డులకంటె కమిటీలు ఎన్కువగా నుండును.

ఫ్యాక్టరీలయొక్కయు కార్ఖానాలయొక్కయు యజమానులున్ను, కార్మికసంఘ ప్రతినిధులున్ను యీ కమిటీలయందు మెంబర్లుగాఉండి కలిసి ఆలోచించి కొన్ని నిర్ణయములు చేయుదురు ఈ కమిటీలున్ను బోర్డులున్ను ప్రస్తుతం పంపుడు సామగ్రియొక్క ఉత్పత్తిని హెచ్చించు విషయమై ఆలోచింపగలవు. ఇవన్నియు ఇంజనీరింగు పరిశ్రమలకు సంబంధించినవై యున్నవి.

పెరూ రాజ్యపు క్రొత్తప్రెసిడెంటు

లిమా, డిసెంబరు 2:—

దక్షిణ అమెరికాలోని పెరూ రాజ్యమునకు సీనియరు మాన్యయలు ప్రొబోగారు క్రొత్త ప్రెసిడెంటుగా ఎన్నుకోబడిరి. (యూటరు)

పోలెండు సైన్యము ఫ్రాన్సులో సిద్ధమైనది

పోలెండు ప్రసిడెంటు రేడియోప్రసంగం

లండను, డిసెంబరు 2:—

ప్రస్తుతము ఫ్రాన్సులో పరస్థానమందున్న పోలెండు మంత్రివర్గం తాలూకు ప్రధానమంత్రి యగు ప్రెసిడెంటు రాడిమిజ్ గారు లండనులో గతరాత్రి రేడియోలో ప్రసంగించుచు ఇట్లు చెప్పిరి:—

పోలెండు సైనికులు మెట్టపటాలమున్ను, వైమానికదళమున్ను జనరలు సికోర్స్కీగారి సేనాధిపత్యమున ఫ్రాన్సులో సిద్ధపరచబడుచున్నది. పోలెండునుండి పారిపోయివచ్చిన శరణాగతులగు పోలెండువాసులలో ప్రముఖులైనవారిని కొందరిని సమకూర్చి పోలెండు ప్రతినిధివర్గసభగా ప్రస్తుతం ఏర్పాటు చేయబడును. ప్రస్తుత యుద్ధం పూర్తియైన పిమ్మట తిరిగి యథాప్రకారంగా పోలెండు స్వతంత్రరాజ్యం కాగానే, ప్రజాస్వామ్యపద్ధతి ననుసరించి ప్రజల వోట్లమీద ఎన్నుకోబడిన ప్రతినిధివర్గసభ యథావిధిగా ఏర్పాటు చేయబడును.

పోలెండులో జర్మనుల ఘోర కార్యములు

ప్రస్తుతం పోలెండులోఉన్న ప్రజలను అనేకజర్మను అధికారులు ఏరీతిగా ఘోరంగా హింసించుచున్నారో ఆఘోరమైన హింసల నన్నింటిని వివరించుచు లండనులోని పోలెండు రాయబారి బ్రిటిషు విదేశాంగ మంత్రియగు హాలిఫాక్సు ప్రభువున కొక విజ్ఞాపనను సమర్పించెను.

నౌకా విఘాతములు

జర్మను జలాంతర్గామి ముంచివేయబడెను

బ్రిటిషు కిరసనాయిలు నావమునిగె

ప్యారిస్, డిసెంబరు 2:—

ఒక జర్మనుజలాంతర్గామి ఫ్రెంచియుద్ధనావ చే ధ్వంసము చేయబడెను. నీటిలోనికి ఫిరంగి గుండ్లను బారుచేసి కొట్టెను. జలాంతర్గామి ధ్వంసమై కిరసనాయిలు నీళ్లపైకి తేలెను.

పట్టుకోబడిన జర్మనునావలు

లండను, డిసెంబరు 2:—

ఈల్బెక్కు అన్న 2185 టన్నుల జర్మనునావ యున్ను "సోఫీబుస్సె" అను 215 టన్నుల జర్మనుల బెస్తనావయున్ను బ్రిటిషువారిచే పట్టుకోబడెను. ఈల్బెక్కు అనే స్టీమరు యుద్ధారంభమునకు పూర్వమే కెనడానుండి బయలుదేరును. టటుపిమ్మట ఉత్తరసముద్రములో అడ్డుర్సువద్ద కుచేరెను.

పై చెప్పిన రెండు జర్మనునావలతో సహా యుద్ధారంభమునుండి యింతవరకును పట్టుకోబడినట్టి లేదా ముంచివేయబడినట్టి జర్మను నావల మొత్తంటన్నుల ప్రమాణం 145301 టన్నులై యున్నది. ఇందులో బ్రిటిషువారు పట్టుకొన్నది. 6 నావలు. వీని వెరసి టన్నులప్రమాణం 55874- ఫ్రెంచివారు 8 నావలను పట్టుకొనిరి. వెరసి టన్నుల ప్రమాణం 16122-15 నావలు ముంచబడెను. లేదా అవి ఆత్మనాశనము చేసికొనెను. వీని వెరసి టన్నుల ప్రమాణం 69425 టన్నులు.

జర్మను నావ ఆత్మనాశనం

కేపుటవును, డిశంబరు 2:—

దక్షిణాఫ్రికా సముద్రతీరంవద్ద కేపు అగ్రంవద్ద నేటి యుదయం వాటుస్సీ అను జర్మను నావ ఆత్మనాశనం చేసికొనెను. మొలాంబెక్కువద్ద చిరకాలం శరణు కొచ్చియున్నది. 23-11-39 తేదీని అచటి నుండి నెమ్మదిగా బయలుదేరింది. ఇది 9521 టన్నుల జర్మను రహదారీ స్టీమరు. దక్షిణాఫ్రికాలో బ్రిటిష్ బాంబు విమానాలు వెళ్లి దానిని అడ్డగించినవి. తమ స్టీమరు శత్రువులకు పట్టుబడకుండా అందులోని నావికులు దాని ధ్వంసం చేసిరి. నావికులు మాత్రం ఇతర నావలచే రక్షింపబడిరి.

"సాంకలిస్టా" ముంచబడెను.

లండను, డిసెంబరు 2:—

"సాంకలిస్టా" అను బ్రిటిష్ కిరసనాయిలు రవాణా నావ ఇంగ్లాండుకు ఆగ్నేయదిగనున్న సముద్రతీరంవద్ద నేడు ముంచివేయబడెను. నావ పేలి పగిలిపోయెను. నావికులలో ఇద్దరు మరణించిరి. మిగిలిన 30 మందియో 40 మందియో రక్షింపబడిరి. వీరిలో 4 గురు గాయపడిరి.

నావలను రక్షించిన బ్రిటిషువిమానము

లండను, డిసెంబరు 2:—

బ్రిటిషు వర్తకనావలు కొన్ని మట్టుగా కలిసిపోవుచుండెను. ఇంతలో మార్గమధ్యమందొక జర్మను జలాంతర్గామి వాటిని ముంచివేసెనని వెదరించెను. ఆ నావల యజమానులు కొన్ని అటుయిటు చెదరి పారిపోయెను. ఆ నావలలో లక్షటన్నుల ఆహారపదార్థములు కలవు. ఆ నావలు సముద్రములో ఎక్కడున్నవో చూచి వచ్చుటకు కోస్తా సమీపం బ్రిటిషు విమానము పంపబడెను. అది వెళ్లి చెదరిపోయిన నావల నన్నింటిని తిరిగి ఒకచోటకు చేర్చి గొర్రెలమందను కాచిన కుక్కవలె పనిచేసెను. (యూటరు)

అవి చూచి హాలిఫాక్సుప్రభువు తన ఆగ్రహమును తెలిపెను. అందులోని విషయములను గూర్చి శ్రద్ధగా ఆలోచించెదనని చెప్పెను.

పోలెండులోని ప్రజలసొత్తు యావత్తు జర్మనులచే దోచుకోబడి అపహరింపబడుచున్నది. అనేక కుటుంబములన్నియు యిండ్లువాకిండ్లు లేకుండా తరిమివేయబడుచున్నవి. అనేక మనుష్యులను జర్మను అధికారులు ఇష్టవచ్చినట్లుగా సంహరిస్తున్నారు. అనేక జర్మనులుచేయుచున్న ఘోరకృత్యములకు సాటియైన విషాదం ప్రపంచ చరిత్రలో ఎచ్చటను కన్పించదు, అని సికోర్స్కీగారు హాలిఫాక్సు ప్రభువుతో చెప్పెను.

రష్యా-ఫిన్లండు యుద్ధము

(1-వ పేజీ తరువాయి)

నందు అడవులు పరస్పరములు అత్యధికముగనున్నవి. శత్రుసేనలు ఫిన్లాండుపై దాడిజేయుటకు సందర్భమున పైదర్శకముగ ఇట్టి అవరోధములు ఏదురొక్కన వలసియుండును. పైపెచ్చు శీతకాలము ప్రారంభమునుచే నదులు పరస్పరము గడ్డ కట్టును. ఈ కారణమువల్ల యుద్ధకార్యమునకు ప్రతిబంధక మేర్పడగలదు.

యుద్ధక్రమము

హెలిసింకిదుస్థితి

హెలిసింకి, డిశంబరు 2:— నేటిదినముకూడ రష్యావిమానములు హెలిసింకిపైదాడిజేసి బాంబులనువేసినవి. హెలిసింకి ప్రజలదుస్థితి వర్ణించుటకు వీలులేనివిధమునున్నది. ఇండ్లు కూలిపోవుచుండుటచే వేలకొలది ప్రజలు ఇండ్లను వీధులనువదలి పార్కులయందు చేరిరి. ఈ విధమున సంఘగ పార్కులలో చేరియున్నవారిపై క్రూరమగు విధమున రష్యావైమానికులు బాంబులను వేసి తుపాకులను ప్రేల్చిరి. హెలిసింకి ప్రజలలో నూటింట రెండువందలు మంది నగరమును వదలిపోయిరి. ప్రజలు భీభత్సమునకు గురికాక గొప్పస్థయిర్యమును ప్రకటించుచున్నారు. హెలిసింకినుండలి జర్మని ఎస్తోనియా రష్యా ప్రజలను సురక్షిత ప్రదేశమునకు తీసికొనిపోవడానా అను జర్మని నావ హెలిసింకి రేవునకు పంపబడినది. పెద్దవర్తక సంస్థలు నగరము వదలి పోయినవి. ప్రభుత్వ కార్యాలయములు కొన్ని హెలిసింకినుండిమార్చబడునని తెలియుచున్నది.

రష్యా సేనల దాడి

లండను, డిసెంబరు 2:— రష్యా సేనల దాడి గురించి తెనిన్‌గ్రాదు సైనికాధికారులు ఈ క్రింది ప్రకటన గావించుచున్నారు:— ముర్మాన్స్కికి పైపునకు రష్యా సేనలు దాడి పడుచున్నవి. పరిహద్దులకు 16 మైళ్ల దూరమున మన్న ముర్మాన్స్క ప్రాంత్యమును వరకు రష్యా సేనలు వచ్చినవి. ఉత్తరభోలి, పాలోపెరోసో జిల్లాలలో రష్యా సేనలు పరిహద్దులకు 28 మైళ్ల దూరము వరకు నడచినవి. కరవియను ద్వీపకల్పమున రష్యా సేనలు యోకిన ఉగట్టు చేజేసినవి. ఈ ప్రాంత్యమున 7 గ్రామములు ఫిన్లాండ నగరము రష్యా స్వాధీనమయినవి. లడోగ సరస్సు ప్రాంత్యమున రేటి, పెరిజోకి మున్నగు నగరములు రష్యా సేనల స్వాధీనమయినవి. వైమానిక సంఘర్షణము లందు 10 ఫిన్లాండు విమానములు ధ్వంసముచేయబడినవి. రెండు రష్యావిమానములు మాత్రము కేంద్రములకు తిరిగిరాలేదు.

ఫిన్లాండుఅధికారుల ప్రకటన

హెలిసింకి, డిసెంబరు 2:— నిన్నటిదినము జరిగిన యుద్ధమున 38 రష్యావారి టాంకులు ధ్వంసముచేయబడెననియు, శిరిజోకి నగరము రష్యా సేనల స్వాధీనమైనదను వార్త నిరాధారమైనదనియు ఫిన్లాండు అధికారులు ప్రకటించుచున్నారు. కరేలియను ద్వీపకల్పమున జరిగిన యుద్ధములో రష్యా సేనలకు అపారమగు నష్టము కలిగినదనియు 150 మంది రష్యా సైనికులు ఖైదు చేయబడిరనియు ఒక ప్రకటన గావింపబడినది. ఫిన్లాండు నైరుతిభాగమున కుజార్వి జిల్లాలో ఉభయ సేనలకు గొప్ప సంగ్రామము జరిగిననియు ఫిన్లాండు సేనలు తమ స్థానములందే యున్నవనియు ప్రకటింపబడినది. ఫిన్లాండు సేనల క్రమశిక్షణమును ఉత్సాహమును విదేశీయులు అధికముగ ప్రశంసించుచున్నారు.

పెట్సమొ రేవు ఫిన్లాండువశపడుట

హెలిసింకి, డిసెంబరు 2:— నిన్నటిదినము రష్యా సేనలు స్వాధీనపరచుకొనిన పెట్సమొ రేవు నగరమును నేటిదినము ఫిన్లాండు సైనికులు మరల స్వాధీనపరచుకొనిరని ఒక అధికార ప్రకటన గావింపబడినది.

ఫిన్లాండునగరములు తగులబడుచుండుట

ఆంస్టర్డమ్, డిసెంబరు 2:— రష్యా వైమానికుల బాంబుల ప్రయోగమువల్ల ఫిన్లాండు నగరములు గ్రామములు తగులబడిపోవుచున్నవని ఫిన్లాండునుండి ఆంస్టర్డమ్‌కు వచ్చుచున్నవారు తెలుపుచున్నారు.

స్వీడను సైనికసన్నాహములు

స్టాకుహల్మ్, డిసెంబరు 2:— వెంటనే డ్యూటీలో చేరవలయునని పరిమితి కొన్ని రిజర్వుతరగతుల సైనికులకు స్వీడను ప్రభుత్వమువారు ఉత్తరువుల నొసగిరి.

ఫిన్లాండులో కమ్యూనిస్టుప్రభుత్వ మేర్పడుటకై ప్రోత్సహించుచు వ్యాసములను ప్రకటించినందులకు స్టాకుహల్మునగరమునందు ప్రకటింపబడు రెండు కమ్యూనిస్టుపత్రికల ప్రకటనను స్వీడను ప్రభుత్వమువారు నిషేధించి ఈ పత్రికలను స్వాధీనపరచుకొనిరి.

అమెరికాఋణము చెల్లింపబడును

వాషింగటన్, డిసెంబరు 2:— ఈసంత్సరముకూడ మామూలు ప్రకారము ఫిన్లాండు ప్రభుత్వమువారు అమెరికాకు చెల్లింపవలసిన వాయిదా ఋణ మొత్తమును చెల్లించెదరని వాషింగటనునగరమునందలి ఫిన్లాండురాయబారి ప్రకటించినట్లు తెలియుచున్నది.

జర్మని హితమును

స్టాలిను తిరస్కరించుట

ఆంస్టర్డమ్, డిసెంబరు 2:— ఫిన్లాండుపై రష్యా దాడిజేయుటకు భూ ర్యము, జ్ఞా ర్యము జరుపకూడదని హిటలు మొసగుచు హిట్లరు స్టాలినకు ఒక సందేశము పంపిరని బర్లినునుండి ఇచ్చటికి వచ్చిన వార్తలవల్ల తెలియుచున్నది. ఈ సందేశమునకు స్టాలిను ఎట్టి ప్రత్యుత్తరము పంపలేదు. ఈవిధమున జర్మనిని రష్యా తిరస్కరించుట వాటి అధికారులను నిర్ఘాంతపరచినది. రష్యాగూ ప్రహారయుద్ధముపొందుటకై జర్మనీ చెల్లించుచున్న కప్పము ఎంత వారణముగ నున్నదో నాజీ ప్రముఖులు ఇప్పుడిప్పుడే గ్రహించుచున్నారు. హిట్లరుఅనుచరులలో ముఖ్యమైనవారికి ఈవిషయమున ఘర్షణ అధికముగా జరుగుచున్నదనియు అన్ని సమయములందును హిట్లరుకు అనుకూలముగ నున్న వాన్ బ్రాబిట్జు గారే హిట్లరు ఎదుట రష్యాఒప్పందికి జరిపిన హెర్ వాన్ రిబ్బను ట్రాపుగారిని దూషించిరనియు తెలియుచున్నది. రష్యా సేనలు క్రమక్రమముగ పశ్చిమ జర్మోపాఖండమున వ్యాపించుచుండుట జర్మనికి ఉపద్రవకరమగు విషయమని జర్మని సైనికాధికారులు అభిప్రాయము తెలుపుచున్నారు. హిట్లరుకూడ ఆందోళనా పరవశుడై యున్నాడనియు రష్యా ఒడంబడిక సైనికవాటి కాళలకేగాక ప్రజా సామాన్యమునకుకూడ తీరని అసంతృప్తి కలుగజేసినందులకు హిట్లరు విచారించుచున్నాడనియు తెలియుచున్నది.

'నికిల్' గనులను ఫిన్‌లెండు వారు నాశముచేయుట

రీగా, డిసెంబరు 3:— సాల్‌నిస్కీయందలి నికిల్‌గనులను (ఒక విధమైన లోహము) ఫిన్‌లెండువారు నాశముచేసిరని తెలియవచ్చినది. ఈ గనులలో బ్రిటిష్‌వారి ధనము చాల పెట్టుబడి యున్నది. ఈ గనులను రష్యావారు త్రవ్వించి లాభములు పొందుటకు ఫిన్లెండువారి రిట్లు చేసిరి. (రూటరు)

జాతిసమితిలో రష్యా, ఫిన్లండు సభ్యత్వము

జనీవా, డిసెంబరు 3:— 1939 సం॥ సభ్యత్వపు రుసుములో బాకీయున్న 789000 బంగారు ఫ్రాంకులను సోవియటు రష్యావారు జాతిసమితి కోశములో చెల్లించిరి. ఆనాడే ఫిన్లండువారు కూడ చెల్లించిరి. (రూటరు)

రష్యాలో అమెరికా రాయబారి

పిలిపించవలసిన దని హూలావరుగారు కోరుట

పలోల్, డిసెంబరు 3:— సోవియట్ రష్యానుండి అమెరికా రాయబారిని పిలిపించవలసినదని కోరుచు నిరికరవ అమెరికా సంయుక్తరాష్ట్రముల అధ్యక్షుడుగా నుండిన హూవర్‌గారు ప్రకటనము గావించుచున్నారు. (రూటరు)

క్రొత్త ఫిన్లెండుదేశ ప్రభుత్వము

ఫిన్లెండు ప్రజలందరియొక్క ఆమోదము పొందినది

హెలిసింకి, డిసెంబరు 3:— క్రొత్తగా నేర్పరుపబడిన ఫిన్లండుప్రభుత్వమునకు తోడ్పడెదనని తెలుపుచు సోషల్ డెమొక్రాటిక్ పార్టీవారును, ట్రేడ్ యూనియను ప్రతిపాదనవారును ప్రకటన గావించియున్నారు. క్రొత్త మంత్రివర్గము పార్లమెంటు ఆమోదమును పొందియున్నదనియు, ఫిన్లండు ప్రజల అభిప్రాయము బాగుగా ప్రకటింపబడిగల దనియు ప్రకటన తెలుపుచున్నది. ఫిన్లండునందలి పౌరులకు ప్రజలు హృదయపూర్వకముగా శాంతిని కోరుచున్నారని ప్రకటన తెలుపుచున్నది. ఐనను రష్యావారు, ఫిన్లండు కొర్కెలను అభిప్రాయమును తృణీకరించుచో దేశస్వాతంత్ర్యమునకై తాము పోరాడక తప్పదు. తాము దేశస్వాతంత్ర్యమునకై పాటుపడుచుండుటవల్ల ఫిన్లండు రష్యాదేశములమధ్య అనుకూలసంబంధముల చేర్పరుచు వాంఛగాదేముగా లేనని యోర్వరును తలపరారు. ఇరుదేశముల వారికిని అనుకూలమగు సంధికై తాము హృదయపూర్వకముగా తోడ్పడెదనని ప్రకటన తెలుపుచున్నది. (రూటరు)

రష్యా దండయాత్రకు ప్రతిబంధకములు

'టాంకులు ముందుకుబోవుట' కష్టమగుచున్నది

హెలిసింకి, డిసెంబరు 3:— ఫిన్లెండు దండయాత్రకై ముందుకుబోవుచున్న టాంకులకు చూలకష్టములు సంభవించుచున్నవి. కపటోపాయముచే వీనిని పట్టుకొనుటకు చేయబడిన యేర్పాటులవలన కనటాంకులు ధ్వంసమగుచున్నవి. దీనికితోడు ఈ బోములలో చిక్కిన 'టాంకులను' తగులబెట్టుటకు ఫిన్లెండు సైనికులు పెట్రోలు పుమ్కలముగా కలిగియున్నారు. గడ్డకట్టియున్న చెరువులను దాటుకుండ ఫిన్లెండు ప్రజలే రోడ్లను నిర్మించి కనిపెట్టి యున్నారు. రోడ్లు మంచుతో నిండియుండుటచేత హెలిసింకినుండి ప్రజలను పంపివేయుట కష్టమగుచున్నది. (రూటరు)

జర్మనీకి యూరోపులో ఆధిపత్యం కావాలి

ఆంగ్లేయులకంఠంలో ప్రాణం ఉండగా జర్మనుల ఘోరహింసలు సాగనేరవు

ఈడెనుగారి యుపన్యాసం

లండను, డిశంబరు 2:— ఆంథోనీ యీడెనుగారు నార్విచ్ పట్టణందు పన్యాసించుచు యిట్లు చెప్పిరి.

జర్మను ప్రభుత్వాధికారము నిర్దాక్షిణ్యమైనది. ఈ యుద్ధం ఒకరి రాజ్యాన్ని ఇంకొకరు తీసికొనుటకై సాగింపబడినది కాదు. జర్మనులయొక్క ద్వేషము ఈర్ష్యచెల్లువలై ప్రవహించుచున్నది. ఇందులో వింతలేదు. జర్మను తత్వానికి యీ బ్రిటిషుతత్వం ప్రత్యక్షవిరుద్ధమైనది పోలీసులుంతోను, రబ్బరుకొరడాలతోను చిత్రవధలతోను సాగింపబడే యీ ప్రభుత్వాధికారము ఆంగ్లేయులకంఠంలో ప్రాణాలు ఉన్నంతవరకు సాగింపనివ్వరు. 1914 సం॥లో వలెనే యిప్పుడుకూడా యూరోపుఖండములో తమ ఆధిపత్యం ఎన్నెన్నెడిగం ఏర్పడవలెనే కాంక్షతో జర్మనీ యీయుద్ధాన్ని సాగించింది. జర్మనీలోని ప్రజ్ఞాసంపన్నులకు గల విరాళేమేతిరిగి యీవిధంగా పరిణమించింది. కాని హిట్లరు ప్రజ్ఞను కొనియాడకూడదు. ప్రజ్ఞను కొనియాడి యును యిట్టిపనికిపూనుట మరింతతప్పనియును. ఈ యుద్ధంలో మిత్రమండలి వహించిన కార్యభారమును చేయుచున్న బ్రహ్మాండ ప్రయత్నమునుగూర్చి చులకనగా మాట్లాడుట చాలాబుద్ధి మాలినపనియైయున్నది. (రూటరు)

జలాంతర్గామి ప్రతిఘటన నావలు

బ్రిటిషువారికి అమెరికానుండి సప్లయి

న్యూయార్కు, డిసెంబరు 2:— జలాంతర్గాములను ప్రతిఘటించి విధ్వంసము చేయగల నావలు "వేలకు" నావవంటివి. 30 కావలెనని అమెరికాలోని కెనడాలోని బ్రిటిషు సప్లయి బోర్డువారు కెనాడాలోని నౌకాగార్మాణ వ్యాపార సంఘములవారికి తెలియచేసిరి. అని సదరు బ్రిటిషుసప్లయి బోర్డుయొక్క అధ్యక్షుడగు తియను కర్నలు గ్రీన్లీ గారు చెప్పిరి. ఈ 30 నావలలో 10 నావలు కెనడా ప్రభుత్వంవారికి కావలెను. మిగిలిన 20 నావలను బ్రిటిషువారికి కావలెను. (రూటరు)

మెక్సికోలోని విదేశీయ కిరసనాయిలు కంపెనీలు

సదరు కంపెనీలగనులను మెక్సికోప్రభుత్వం వశపరచుకొనుట సక్రమమే

మెక్సికో, డిశంబరు 2:— అమెరికాలోగల మెక్సికో రాజ్యంలోని కిరసనాయిలు గనులు విదేశీయ వ్యాపారపు కంపెనీలకు కొన్ని అగ్రిమెంట్లు ప్రకారంగా వశమైయున్నవి. కాని మెక్సికో ప్రభుత్వంవారు ఆగనులను ఆ విదేశీయ కంపెనీలవద్దనుండి తీసికొని వశపరచుకొనిరి. ఈ విధంగా లాగుకొనుట అక్రమమా సక్రమమా అనువిషయమై మెక్సికోలోని సుప్రీముకోర్టులో ఆ కంపెనీలవారు తగాదాచేసిరి. సుప్రీముకోర్టువారు 18 రోజులు పట్టి ఈ వివాదాన్ని విచారించిరి. 1938 మార్చి నెలనుండియు సదరు విదేశీకంపెనీల తాలూకు కిరసనాయిలు గనులను మెక్సికో ప్రభుత్వంవారు వశపరచుకొనుట సమాజ్రీయమే యనియు రాజ్యాంగ నియమబద్ధమే తీర్పు చెప్పిరి. గనుక ఆవిదేశీకంపెనీలకు నష్టపరిహారం యివ్వనక్కరలేదనిరి. (రూటరు)

లక్నో సమ్మెదారుల అరెస్టు

లక్నో, డిశంబరు 2:— ఆల్. జి ప్రత్తి మిల్లులందు సమ్మెకట్టిన పనివారు 20 మంది, యితరులను నిరోధించిన నేరమునకై అరెస్టు చేయబడి, జామీనుపై విడుదల చేయబడిరి. (అ. ప్రె.)

విమానదాడిలో మరణములు

హెలిసింకి, డిసెంబరు 3:— నిన్న సోవియటు విమానములు హెలిసింకి మీదులలో విమానములనుండి మరఫిరంగులను కాల్చుటచేత 20 మంది మరణించిరనియు, 36 మంది గాయపడిరనియు తెలియుచున్నది. (రూటరు)

రష్యాయుద్ధనావ మునుగుట

హెలిసింకి, డిసెంబరు 3:— శుక్రవారమునాడు రష్యాలోపై మరఫిరంగులు కాల్చుచున్న రష్యాయుద్ధనావ (డిస్ట్రాయరు) నల్రువుల ఫిరంగులచే జేడిపోయి మునిగిపోవుచుండగా తాను చూచెనని 'ఉట్టు' అను జర్మను స్టీమరు కెప్టను చెప్పెను. (రూటరు)

సర్దార్ జీ, రాజాజీలు వార్ధాకు చేరుట

గాంధీజీని సందర్శింతురు

వార్ధా, డిసెంబరు 3:— శ్రీ సి. రాజగోపాలాచారి, సర్దార్ వల్లభాయిపటేలుగారు నేటి ఉదయము బొంబాయి మెయిలులో వార్ధాకు వచ్చిరి. మహాత్మగాంధిగారిని ఈ రోజున వారు సందర్శింతురు. (అ. ప్రె.)

బాబు పురుషోత్తమదాసు టాండన్

భరత్‌పూరు సంస్థానములోనికి ప్రవేశము నిరాకరింపబడెను

లక్నో, డిసెంబరు 2:— భరత్‌పూరు సంస్థానములో కాంగ్రెసు నిషేధింపబడెనుకారణముపై సరువారమువాడు సం॥ రా॥ ఎసెంబ్లీ స్పీకరు బాబు పురుషోత్తమదాసు టాండన్‌గారికి తత్ సంస్థానములోనికి ప్రవేశము నిరాకరింపబడెను. అని నుత్రానుండి నేషనల్ హెరాల్డు పత్రికకు వచ్చినవార్త తెలుపుచున్నది. శ్రీమతి జే. బి. కృపాలినీ మున్నగు నలుగురు కాంగ్రెసువాదులతో బాబు పురుషోత్తమదాసుగారు భరత్‌పూరునందలి యాత్రాస్థలమగు కరవనకు వెళ్లుచుండెననియు, వారిబస్సు భరత్‌పూరు సరిహద్దులకు చెల్లగానే కారుపై జాతీయపతాకముండుటచేత కారును చెల్లనివ్వలేదని ధ్యూటీపైనున్న ఉద్యోగియడు చెప్పెను. సంస్థానములో కాంగ్రెసు నిషేధింపబడెనని గూడా ఆతడు చెప్పెను. అంతట యాత్రాస్థలమగు కరవనకు వెళ్లకుండానే పురుషోత్తమదాసుగారు మరలి వచ్చెను. (అ. ప్రె)

కాంగ్రెసువారి యుద్ధతీర్మానము

ప్రచారము చేయుటకు కటకు కాంగ్రెసు నిర్ణయించెను

కటకము, డిశంబరు 2:— యుద్ధమువిషయమై కాంగ్రెసువారు గావించి యుండిన తీర్మానమును ప్రజలకు వివరించి చెప్పుటకును, కాంగ్రెసు మంత్రివర్గము రాజీనామానిచ్చుటకు కారణములు తెలియజేయుటకును ప్రతివార్డులో సభలు జరుపుటకు కటకజిల్లా కాంగ్రెసుకమిటీవారు నిశ్చయించిరి. ఈ పని శ్రీ నవకృష్ణచౌదరీగారికి ఒప్పజెప్పబడెను.

హరిజనపత్రికలో ప్రజాప్రతినిధిపరిషత్తు విషయమై మహాత్ముడు వ్రాసియుండిన వ్యాసమును ప్రత్యేకభాగములో ప్రచురించుటకుగూడ కమిటీవారు నిశ్చయించిరి. (యు. ప్రె.)

కాంగ్రెసుకమిటీ అధ్యక్షునికి జామీను

ఉపన్యాసములు చేయనని ఒడంబడికనిచ్చెను

గోరఖ్‌పూరు, డిసంబరు 2:— అలహాబాదు సిటీకాంగ్రెసుకమిటీ అధ్యక్షుడును, జమైతుల్ ఉలేమా అధ్యక్షుడునగు మౌలానాషేక్ ఫజ్రీగారు 123 ఎ సెక్షను క్రింద అరెస్టుచేయబడియుండెను. ఈయన 200 రూపాయలకు స్వంతజామీను, 200 రూపాయలకు మరియిద్దరి జామీనుపై విడుదలచేయబడెను. కేసు జరుగుచున్న కాలములో ఉపన్యాసములో పాల్గొనకుండుటకును, రాజకీయ సంబంధములగు ప్రదర్శనలు చేయకుండుటకును ఈయన అంగీకరించెను. (అ. ప్రె.)

గవర్నరులు తప్పుదిద్దికొనుట

75 సెక్షను పునరుద్ధరింపబడెను

నాగపూరు, డిసెంబరు 2:— మధ్యరాష్ట్రముల గవర్నరుగారు రాజ్యాంగ విధానము భగ్నమయినట్లు ఇండియాచట్టము 93 సెక్షనుప్రకారం గావించిన ప్రకటనలో 75 వ సెక్షనుగూడ రద్దుచేసినట్లు ప్రకటించియుండిరి ఈ సెక్షను శాసనసభలలో గావింపబడిన శాసనములకు అనుమతినొసగే అధికారము గవర్నరులకొసంగుచున్నవి. ఇవి రద్దయినచో యిపుడు సభలలో ఆమోదింపబడి గవర్నరు అనుమతి మాత్రం మిగిలిపోయిన శాసనములకు గవర్నరు అనుమతినిచ్చుటకు వీలుండదు. తిరిగి శాసనసభలు ఏర్పడి వేరొక 93 సెక్షను ప్రకటన గావింపబడువరకు యీ చట్టములను నిలిపియుంచుట అనవసరం కావున 75 సెక్షనులో యిందుకు సంబంధించిన భాగమును పునరుద్ధరించుచు గవర్నరు గావించిన వేరొక ప్రకటన గజిటులో ప్రకటింపబడినది.

కటకం, డిసెంబరు 3:— శాసనసభలో ఆమోదింపబడిన చట్టములను వమోదు చేయుటకు అధికారము వదిలించుటకు అనుకూలంగా ఒరిస్సా గవర్నరుగారు తామిదివరకు గావించిన ప్రకటన మేమన్న పరిచి ఇండియా చట్టము 75 వ సెక్షన్నుపునరుద్ధరించిరి. (యు. ప్రె.)

జిల్లాబోర్డు సభ్యుని హత్యాప్రయత్నం

మరికొన్ని వివరములు- నల్గుర అరెస్టు

అమలాపురం డిసెంబరు 2:— నిన్నటికోజున రాజమండ్రీలుకు రమారమి మైలు దూరములో ఉన్న పసకోడు గ్రామపంచాయితీ బోర్డు ఎన్నికలు జరుగు సందర్భమున ఓటర్లందరు సమావేశమై యుండిరి. రమారమి ఉ. 9ఘంటలసమయానికి ఒక కారుమీద 8 గురు మనుష్యులెక్కి ఒకటి రెండుసార్లు అటుయిటు తిరిగి మరియొకసారి వచ్చి ఎన్నికలు జరుగనున్న చోట కారును ఆపి, ఆ కారులోయున్న వారిలో ఒకరు తుపాకితో, అరుగుపై కూర్చుని యున్న శ్రీ అట్లూరి సూర్య నారాయణరాజు (పెద్ద భూస్వామియు, డి బోర్డుమెంబరు) గార్ని గురిపెట్టి కాల్చెను రెండుతూటాలు కాల్చుటకు శ్రీ సూర్యనారాయణరాజుగారు కూర్చుండు టనుండు గోడకు తగిలెను. మరియొకతూటా, కాల్చబోయేసరికి వద్దనున్న పోలీసు హెడ్డు వచ్చి కాల్చువాని చేయిపట్టుకొనగా, కారులోయున్న మరియొకరు ఆ చేయిమీద కొట్టి ఒకతాపుతన్నెను. ఇంజను ఆపకపోవుచే వెంటనే కారువెళ్లిపోయి, మధ్యాహ్నము 3 గంటకు నేటిపల్లివద్ద పట్టికారు ఉండెను. హంతకులు పారిపోయిరి. కాని పోలీసువారు కారులో యున్నవారి నందరిని సుర్తించిరి. అందులో నలుగురు మాత్రం (1) అల్లూరి కృష్ణంరాజు, (2) రుద్రరాజు పద్మరాజు అనే తాళంరాజు, (3) కంపాలి బ్రహ్మం, (4) మరియొక సాహెబు నొకరుటచే వారినిపోలీసువారు అరెస్టుచేసినారు.

శ్రీ సూర్యనారాయణరాజుగారికి తగిలిన దెబ్బవల్ల ఒకకన్ను పోయినది. ముక్కునుండియు నోటినుండియు రక్తము రాత్రివరకు స్రవించుచుండెను. కాకినాడ జిల్లా సర్జన్‌గారికొరకు ప్రత్యేకము కారు పంపగా వారు రాత్రికిజిల్లి తగిన ఉపచారములుచేసి రక్తస్రావమును తగ్గించిరి. మరియు వారి పుత్రరుపుపై శ్రీరాజుగారికి కాకినాడఆసుపత్రికి యీరోజున తీసుకొనిపోవుచున్నారు. ప్రాణభయములేదని సర్జనుగారు చెప్పిరి. (స్వ. వి.)

కేంద్రశాసనసభ

కాంగ్రెసుసభ్యులు హాజరగుదురా?

ఢిల్లీ, డిసంబరు 2:— కేంద్రశాసనసభ బడ్జెటు సమావేశం లేదులు యింకను నిశ్చయం కాలేదు. కాంగ్రెసు పార్టీ సభ్యులు హాజరగుదురో లేదో తెలిసిమీదట సభ ప్రారంభం నేది నిర్ణయింపబడు నని తెలియుచున్నది.

అసెంబ్లీ స్త్రీల హక్కుల ఉపసంఘమునకు హాజరు కారాదని శ్రీమతి రాధాబాయి సుబ్బరాయనుగారికి పార్టీవారుకుడు తాకీదు పంపుటచే, కాంగ్రెసువారు సభకు హాజరుకాకపోవునని అనుకోవచ్చును గాని, నిశ్చయముగా యింకా తెలియదు. ఇప్పటి కనుకోడం సభ ఫిబ్రవరి మొదటివారములో ప్రారంభ మగునని.

సర్ సర్కారుగారి రాజీనామా

స్త్రీల హక్కుల ఉపసంఘమునకు అధ్యక్షులుగానున్న సర్ నృపేంద్రనాథ సర్కారుగారు ఆరోగ్యం సరిగాలేనందున రాజీనామా నిచ్చిరని తెలియుచున్నది. ఉపసంఘం తిరిగి ఎడుపు ఎక్కడ సమావేశ మగునో తెలియదు. (అ ప్రె.)

సర్ స్టాఫోర్డు క్రిప్సు

కాంగ్రెస్ వర్కింగుకమిటీకి హాజరగును

అలహాబాదు, డిసెంబరు 2:— పార్లమెంటు సభ్యుడగు సర్ స్టాఫోర్డు క్రిప్సుగారు ఈ దేశమునకు 8 వ తారీఖున వచ్చును. భారతదేశములో ఆయన 18 రోజులుండుననియు తరువాత చీనా వెళ్లుననియు తెలియుచున్నది. నాగ్పూరులో జరుగనున్న కాంగ్రెస్ వర్కింగు కమిటీ సభకు ఆయన హాజరుకావచ్చును.

వచ్చేవారము క్రిప్సుగారు వార్ధావచ్చి గాంధి మహాత్ముని కలిసికొనునని అసోసియేటెడ్ ప్రెస్ వార్త తెలుపుచున్నది (యు. ప్రె.)

బీహారు అడ్వకేటు జనరలు రాజీనామా

గవర్నరు వ్యవధి కోరుట

పాట్నా, డిశంబరు 2:— గవర్నరుగారి కార్యదర్శి యిట్లు ప్రకటించెను:— బలదేవుసహాయిగారు, బీహారు అడ్వకేటు జనరలుగారికి గవర్నరుగారు చేసు దర్శన మొసంగినపుడు సహాయిగారు తమ పదవికి రాజీనామా దాఖలుచేసిరి. రాజీనామా లేఖయందు తెలిపిన విషయంపూర్తి తాను బాగా ఆలోచించి నిర్ణయించువరకు ఉద్యోగమునం దుండునని గవర్నరుగారు కోరిరి. (అ. ప్రె.)

బొంబాయిలో ధరలు పెరుగుట

బొంబాయి, డిశంబరు 2:— వస్తువుల టోకువ్యాపారము ధరలు పెరిగినందున చిల్లరవ్యాపారమునందుగూడా తీసుబడికష్టులు పప్పులు నియ్యం మున్నగువాటిధర నూటికి 10 నుండి 20 వరకు పెరిగిపోయినది. (అ. ప్రె.)

బ్రిటిష్ సముద్రరవాణాలు

సమృద్ధిగా - సాగుచునేయున్నవి

లండను, డిసెంబరు 2:— యుద్ధారంభమైనది మొదలుకొని గత మాసాలలోను బ్రిటిష్ నౌకాదళము యొక్క అంగరక్షణవల్ల 210 లక్షల టన్నుల పరిమాణగల బ్రిటిష్‌నౌకా రవాణారీ సముద్రంమీద సాగుచుండినది. కాని ఇందులో నూటికి 4 వంతు మాత్రమే నౌకావిఘాతాలవల్ల నష్టమైనది.

యుద్ధారంభమప్పుడు బ్రిటిష్ నౌకాదళము యొక్క వెరసి టన్నులపరిమితి 15 లక్షలవరకు గలదు. దీనికి యుద్ధనావలయొక్క వెరసి టన్నులనుకూడా చేర్చవలెను, కాని యీ టన్నుల పరిమితి నిర్ణయింపబడలేదు.

జర్మనులు ఇంతవరకును 53 వేలటన్నుల పరిమితివరకు యుద్ధనావలను ముంచెను ఈ ముంచబడిన యుద్ధనావలలో పెద్దనావలు 100 సంవత్సరములు నాటివైయున్నవి.

నౌకా నిర్మాణశాలలందు నావల మరమ్మతులు కొంచెం హెచ్చెను. కాని, నౌకానిర్మాణము ప్రపంచములో కని విని యెరుంగనంత బ్రహ్మాండంగా సాగింపబడుచున్నది.

జర్మనుల తాలూకు జలాంతర్గాములును, దండెత్తిపోయెడి సైనికనావలును గాక మిగిలిన జర్మను నావలన్నియును వెరసి 45 లక్షల టన్నుల పరిమితిగలవి ఎక్కడికిన్నీ తరగకుండా అరికట్టివేయబడినవి. ఇంతపనిని సాధించుటకై బ్రిటిష్‌వారికి పైజెప్పినకొలది నౌకానష్టము కలుగవలసి వచ్చినది. (రూటరు)

బ్రిటిష్‌వారి రింతవరకున్న 4,68,000 టన్నుల సరకు జర్మనీకి పోవుచుండగా పట్టుకొని తీసికొని గట్టిరి. ఈ సరకులలో 1 లక్ష టన్నుల సరకు పెట్రోలు సంబంధమైన సరకుగానున్నది. (రూటరు)

సరిహద్దు కాపుదల

రోడ్లపై నీరు ప్రవహింపకుండ 144 సెక్షను

పెషావరు, డిసంబరు 2:— ప్రభుత్వ ప్రకటన యిట్లు గలదు :— సరిహద్దు గాష్ట్రీయుండు బన్నుజిల్లా ఉత్తర సరిహద్దువద్ద ప్రమాద పరిస్థితు లేర్పడినందున, బన్నూ కోహాటురోడు పైసాయున మోటారులు, పైన్యము ఫిరంగులు పోవుటకు అనుకూలముగా ఉంచుట చాల అవసరం కావున, ఆ రోడుపై ఇరిగేషను కాల్వల నీరుగూడ ప్రవహింపరాదని 144 సెక్షను ప్రకారం గల నిషేధాజ్ఞ యింకను మూడు నెలలవరకు అమలులో నుండును. (అ. ప్రె.)

(1 పేజిలో నాలుగో కాలం తరువాయి)

ఆవిధముగ నికమీద బాంబులువేయు నద్దేశము గూడలేదనియుఅందుచే రాజు వెల్టుగారి విన్నపం నిరర్థకమైనదనియు మాలటావుగారు గావించిన ప్రకటనను సురించి యర్లీగారు విమర్శించుచు "మాలటావుగా రొసగినది పరియగు సమాధానము గాదు. రాజు వెల్టుగారి విన్నపం నిరాధారమైనదీ లేనిదీ, ఆ బాంబులచే చనిపోయిన ప్రజల యొక్కయు పిల్లలను వారి బంధువులను అడిగితే తెలుస్తుంది" అని నుడివిరి. (రూటరు)

ఇటలీపత్రిక నిమర్శ

రోము, డిసంబరు 2:— ముక్కురమగు నీదుర్మార్గమును మే మేమాత్రము ఆమోదింపజాలము" అని కిస్టోఫరిజి కొర్లినో పత్రిక, ఫిన్లాండుపై రష్యా దండయాత్రను ఖండించెను. (రూటరు)

జపాను పత్రికలుగూడ

టోకియో. డిసంబరు 2:— ఫిన్లాండుపై రష్యా గావించుచున్న ఘోరమగు నీ ధారుణచర్య ఏమాత్రమును క్షంతవ్యము గాదు. దీనివలన ప్రపంచమునందలి అంతర్జాతీయ సంబంధములు పూర్తిగ తారుమారు చేయబడుచున్నవి. రష్యాచర్యవలన ప్రపంచము తిరిగి అదికాలపు అరాజకపు బందిపోటి దోపిడుల పద్ధతులకు తిరిగి కొనిపోబడుచున్నది, అని 'చుగై జోగిమో' పత్రిక వ్రాయుచున్నది.

రష్యాచర్య అతిముక్కరమైనది. ఇట్టి చర్య కేవిధమగు సాకుగూడ నుండజాలదు. ఇంతకంటె దౌర్జన్యదురన్యాయ, ముండజాలదు అని "అసాహిన్ బక్" పత్రిక వ్రాయుచున్నది. (రూటరు)

ప్రపంచమంతయు హాహాకార మొనర్చుచున్నది

ఆంస్టర్‌డమ్, డిసంబరు 2:— పోలండు ఆక్రమణవలెనే రష్యాచర్య గూడ ప్రపంచమందంతయు రోమాంచకరమగు హాహాకారము లొనర్చుచున్నది. అని "హాండెల్స్‌బ్లాట్" పత్రిక వ్రాయుచున్నది. (రూటరు)

ప్రపంచమునకంతకు ఆందోళనకరం

పారిస్, డిశంబరు 2:— సోవియటులు ఫిన్లాండులో విప్లవమువ్యాపింపచేయుచో, అది ఆందోళన చెందవలసియుండును. అట్టి విప్లవము ఏవిధమగు ప్రభుత్వపరిహద్దులలోను కట్టుబడియుండజాలదు. సంప్రదాయ సిద్ధమగు సామ్రాజ్యతత్వము విప్లవాదర్శములు సమ్మిళితమగుచో, అత్యంత తీవ్రముగ ఉపద్రవకరమును నూతనశక్తి యుద్భవింపకలదు. అని "ఎస్ ఆర్డరు"లో "పెర్టినాక్స్" గారు వ్రాయుచున్నారు. (రూటరు)

కాంగ్రెసువారు సత్యాగ్రహాన్ని ప్రారంభించడానికి గల నిరోధాలు

గాంధిమహాత్మునకూ మిత్రునకూ జరిగిన సంభాషణ

(నవంబరు 25 తేదీ హరిజనపత్రికలో మహాదేవదేశాయిగారి వ్యాసము)

మిత్రుని ప్రశ్న:—"మీ నాయకత్వమునందు మాకు గట్టి నమ్మకం వుంది. మీ సుఖతః విన వానికే నే నిక్కడికి వచ్చాను.

మహాత్ముని ఉత్తరం:—నా నాయకత్వంలో చురుకుతనం పుష్కలం యొక్కడా వుండదు. నేను యీ రాష్ట్రాన్నొక్క దాన్ని మాత్రమే చూపించగలను గాని మరినేనిని చూపించలేను. (అని మహాత్ముడు వక రాష్ట్రానికి సరామతు చెప్తూ నవ్వుతూ చెప్పాడు.)

సాంఘిక సామరస్యము

మి:—"ముస్లింలీగువారు సత్యాగ్రహానికి నిరోధాలు కలిగిస్తే కాంగ్రెసువారు సత్యాగ్రహమును ప్రారంభించగూడదు" అని మీరు ప్రకటించారు. అంటే మతసంబంధమైన కొట్లాటలు కలుగుతాయన్నమాటా? అవి యెందుకు జరుగుతాయి?

మ—ఈమధ్య కొట్లాటలలో ఎందుకు జరిగాయి?

మి—అది దీపావళికి సంబంధించినది కాని రాజకీయాలకు సంబంధించినది కాదు.

మ—సామరస్యం లేకపోవడమే వీటికన్నిటికీ ముఖ్యకారణము.

మి—మన కోరికలకు దొరతనంవారంగీకరిస్తారనే భయంవల్ల ముస్లిములు అడ్డుతగులుతారా?

మ—మనం సత్యాగ్రహంచేస్తే సహకారం వల్ల తమకు కలుగవలసిన లాభాలు కలగడానికి అభ్యంతరం కలుగుతుందనుకొని ముస్లిములు అడ్డుతగులుతారు. ముస్లిములతో దెబ్బలాడాలని మీ అభిప్రాయమా?

మి—లేదు. హిందూ ముస్లిం కొట్లాటలు జరుగుతాయనే సూచనలు జిన్నాగారికి మీకు జరిగిన సంభాషణలో మీకేవైనా కనపడ్డాయా?

మ—లేదు లేదు. వివేకంతో కొంచెం ఆలోచిస్తే కొట్లాటలు జరుగుతాయనే సంగతిని అందరూ కూడా సులభంగానే గ్రహించగలుగుతారు. కొట్లాటలు జరుగుతాయని కాంగ్రెసువారు చాలామంది నమ్ముకున్నారు. కాని కలిగితే దానికి తగిన పనిచేస్తామన్నారు. మనదేశంలోవున్న అన్ని అల్ప సంఖ్యాక సంఘాలలోను జనసంఖ్యలో మిక్కిలిగొప్పదిగా వున్న ఒకసంఘం సత్యాగ్రహానికి అంగీకరించనప్పుడు కాంగ్రెసువారు తొందరపడి దానిని ప్రారంభించకూడదని నేను చెప్పాను.

అవిధేయత

మి—మరికొన్ని ఆటంకాలున్నాయన్నారే అవి యేమిటి?

మ—మనదేశంలో సాంఘికమత సామరస్యం లేకపోవడం మొట్టమొదటి ఆటంకము కాంగ్రెసువారిలో విధేయత లేకపోవడం రెండవ ఆటంకం.

మి—కాంగ్రెసువారిలో విధేయత వుంది. మీరిప్పుడు సత్యాగ్రహమును ప్రారంభించకూడదన్నారు. అందువల్లనే కాంగ్రెసు వారెవరు సత్యాగ్రహమును ప్రారంభించలేదు. మా వామపక్షంవారిలో కూడా యెవరో కొద్దిమంది రుడుగుగా మాట్లాడినా తక్కినవారందరూ మీ నిర్ణయమునకు బద్ధులైవారు. ఇది నాకు చాలా వింతగానే కనబడింది.

(మహాత్ముడు అవిధేయతకు కొన్ని నిదర్శనాలను తెలుపగానే మిత్రుడు అవిధేయత వుందని అంగీకరించక తప్పించుకోలు కాని యీలాగునేచేవుండడం అతనికిష్టంలేదు) అయితే మీరింకా యీలాగే చేచివుంటారా? మమ్మల్నందరినీ కూడ యీలాగా సుద్దులు మిటకరిస్తూ మోసపోచేస్తారా?

మ—వద్దు వద్దు. ఒకనికి ఇద్దరు యజమానులుండగూడదు. కనుక నన్ను వదలి పెట్టెయ్యాలి; లేదా నేనుకూడా మీతో లేకోభవించేటట్లు చెయ్యడానికి ప్రయత్నించండి.

మ—మీరు కాంగ్రెసును వదిలేసి ప్రత్యేకంగా సత్యాగ్రహమును ప్రారంభించడానికి మీకేమీ అభ్యంతరం లేదన్నమాటేనా?

మ—మీరు కాంగ్రెసునువదలితేనేగద తరువాత నా అభ్యంతరం యేమనిచేస్తుంది?

మి—మీరు అహింసాసిద్ధాంతానికి విరుద్ధముగా యేపనిచెయ్యరు. దేశములో సాంఘిక సామరస్యమును కలిగించనక తప్పదు. అది కలిగిన తరువాత సత్యాగ్రహం జరపడానికిమీరభ్యంతరం చెప్పరుగదా?

మ—మీరు తలంపులలోనూ మాటలలోనూ పనులలోనుకూడా అహింసానిరతులుగానే వుండే యడల నేనుకూడా మీతో నేచేరుతాను. అప్పుడు నేను అధికమైన సంతోషమువల్ల పరవశతుడనయి ఎగురుతూ గెంతుతూవుంటాను ఈసంగతినే నవఖాళీను వృద్ధిపింగారితో కూడా చెప్పాను. మీరుపూర్తిగా అహింసానిరతులైతే మీఆజ్ఞల ప్రకారమే నేను నడుచుకొంటాను. ఎంగరకంటే ఆఘటను నాకంటే మీరేనాప్పవారవుతారు.

స్వరక్షణకు ప్రయత్నం

మి—దొరతనమువారు ప్రతికూలంగా కొన్ని పనులను చేస్తారని మీరు వ్రాశారే అవి యేమంటివి?

మ. ప్రజల వ్యక్తి స్వాతంత్ర్యాలలనూ పౌరహక్కులనూ భంగపరచడం లాంటివి.

మి. మీరు మాట్లాడినవారు అరెస్టు చేస్తున్నారు. మీరు దొరతనంవారిని విమర్శించడం కూడా దోషమని మీరు అనుకుంటారా.

మ. మీరు తూలనాడుతూ వుండడం కూడా అది దోషమని మీరు అనుకుంటారా.

మి. ఇండియామంత్రి జట్లాండు ప్రభువు వుపన్యాసమును మేము ఖండించవచ్చునా? వారు అంతర్జాతీయ దోపిడిగాళ్లు సామ్రాజ్యవాదులనూ ఫాసిస్టులకూ యేమీ భేదంలేదు. అని మేమనవచ్చునా?

మ. శేషగా

మి. మేమూలాగు అంటే మాకేమీ చిక్కులు రావా?

మ. (పకపకనవ్వుతూ నావల్ల మీకేమీ చిక్కులు రావని నేను నిశ్చయంగా చెప్పగలను.

పన్నుల నిరాకరణం

మి. ఇప్పుడున్న ప్రభుత్వ సంఘాలు ప్రజలకు బాధ్యమైనవికావుగదా? ప్రజలు దొరతనానికి పన్నులను యెందుకు చెల్లించాలి? కొన్ని రైతుసంఘాలవారి ప్రశ్న నడుగుతున్నారు. మేముపన్నులను చెల్లించకుండా వుంటవచ్చునా?

మ. అదే సత్యాగ్రహం అవుతుంది. కాని లక్షలకొలది ప్రజలు యేకకాలంలో పన్నులనిరాకరణములు జరపడం సాధ్యమవుతుందా?

మి—ప్రజలందరూ కలిసి దీనిని ప్రారంభించడం నా అభిప్రాయంకాదు.

మ—అయితే దానివల్ల యేమీలాభంకలగదు.

మి—గ్రామానికి వకరిద్దరు తమ అసమ్మతిని తెలపడానికి పన్నులనుచెల్లించడం మానేస్తే ఇది వక పరీక్షాంశం అవుతుందికాదా?

మ—చేస్తే చెయ్యండికాని యిది కేవలం పిచ్చితనమే. ఈలాగు మీరు సలహాచెబితే వక్కరూ కూడా వినరు. ప్రాణాలకుకూడా లెక్కించినవారు మాత్రమే పన్నులను చెల్లించకుండావుండడానికి వప్పుకుంటారు. కాని అది యిప్పుడు జరిగేదికాదు. నేను చనిపోయేలోగా యెప్పటికైనా జరిగితే జరగొచ్చు.

నిర్మాణకార్యక్రమం-విధేయత

మి—కాంగ్రెసులో వున్న వివిధసంఘాలు కాంగ్రెసునుంచి విడిపోగోరుతున్నాయా? లేక కాంగ్రెసునే అంటిపెట్టుకొనగోరుతున్నాయా? "కాంగ్రెసును క్షీణింపజేసేవి త్తనాలు ఈ సంఘాలలోనే వున్నాయి" అనిమీరు వ్రాశారు. జూలై 9వ తేదీని వామపక్షాలవారు సభలనుచేసి భారతకాంగ్రెసు సంఘంవారి తీర్మానాలను నిరసించడంవల్లనే మీరాలాగు వ్రాసివుంటారు కాని యీ సంఘాలవారు కాంగ్రెసునుంచి విడిపోవాలని కోరడంలేదనే నే ననుకుంటున్నాను." నేను కాంగ్రెసువారి అభిప్రాయాలతో యేకీభవింపజాలనప్పుడు కాంగ్రెసు సభ్యతకు రాజీనామాలనిస్తాను" అనే నేను నా స్నేహితులతో చెప్పివున్నాను. కాంగ్రెసువారు నిషేధించనట్టి పనులను కాంగ్రెసువారెందుకు చెయ్యకూడదు.

మ—కాంగ్రెసువారు వకపని చెయ్యవలెనని స్పష్టంగా చెప్పనప్పుడు ఆ పనిని వారు నిషేధించినట్లే అవుతుంది.

మి ఆ పని చేయాలని నేను ముఖ్యంగా కోరుతూవుంటే నేనేం చెయ్యాలి?

మ—కాంగ్రెసు సభ్యతకు రాజీనామా నియ్యాలి.

నిర్ధారణ అయిన వుత్తరువులు

మి—నిర్మాణ కార్యక్రమమును పాటించండని మీరు చెప్పారు. మాలోకొందరు అధికోత్సాహవంతులుగా వున్నారు. వారికిదిచాలదు. వారు సత్యాగ్రహం చెయ్యరుకాని సత్యాగ్రహం చెయ్యవలసిన స్థితిని కలిగించడానికి తగినపనులను స్తారు.

మ—ఆదేనయ్యా అదే! నిర్మాణ కార్యక్రమంటే మతేమనుకున్నారు? కాని ఆ పనిని నిర్లక్ష్యం చేసే అధికారం సర్వసేనానికొక్కనికే వుంది. ప్రతి సైనికుడూ ప్రతిరోజూ అయిదుమయిళ్లు నడవాలి. మీరంతా వెళ్లి ఆ చెరువులోవున్న పీళ్లనన్నిటిని తోడెయ్యాలి. అని సేనాధిపతి ఆజ్ఞాపిస్తే సైనికులందరు చేసితీరుతారాలేదా? చెయ్యకపోతే అవిధేయత.

మి—చివర కేమవుతుందో మీరు తెలియజేయండి.

మ—అంటే నేనీలాగు నిర్ధారణగా ఆజ్ఞల నియ్యడంలేదనేగదా మీరనేది? దేశంలో కాంగ్రెసువారందరూ ప్రతిరోజూ 6 గంటల సేపు నూలువడుకుతూ వుండాలి ఈలాగు 3 నెలలపాటు అందరూ తప్పకుండా చేస్తూవుంటే సత్యాగ్రహం ప్రారంభం చెయ్యబడును." అని నేను స్పష్టంగా చెప్పనలేదని మీరు తోచేయకుండ నేను తప్పకుండా అలాగే చేస్తాను.

మి—మీరు దొరతనంవారితో రాయబారాలను జరపకూడదని మేమనడంలేదు. సత్యాగ్రహంచెయ్యడానికి కాంగ్రెసువారందరూ సంసిద్ధులు కావాలని మా అభిప్రాయం.

మహాత్మునికి సర్వాధికారం

మ—ఇవేనా కనీసపు షరతులు. వీటిని నెరవేర్చినవారు మాత్రమే శాంతిసేనలో చేరడానికి అర్హులవుతారు. అని నిర్ధారణగా చెప్పడానికి నేను కూడా సిద్ధంగానే వున్నాను.

మి. నా కిప్పుడు చాలా సంతోషంగావుంది. ఒక్క సత్యాగ్రహం విషయంలోనైనా భారతకాంగ్రెసు కార్యసంఘంవారు మీకు సర్వాధికారం యిచ్చారని మీరు చెప్పడంవల్ల మా కందరికి చాలా సంతృప్తి కలిగింది. మాకుమళ్లీ ఆత్మవిశ్వాసమూ ధైర్యమూ కలిగాయి అయితే సత్యాగ్రహం చెయ్యడానికి ప్రజల నందరిని సంసిద్ధులను చేసే నిమిత్తం ప్రత్యేకంగా ఒక సంఘమును నియమించ నక్కరలేదా?

మ. త్వరలోనే అలహాబాదులో కార్యసంఘం సభ జరుగుతుంది. అప్పుడేదో వకటి జరుగుతుంది.

బుద్ధదేవుని ఎముకల విగ్రహం:—జాపానులో మూడు బుద్ధవిగ్రహములు 300,000 మనుష్యుల ఎముకలతో తయారుచేయబడినవి. యుద్ధంలో చనిపోయిన వారి ఎముకలు ప్రోగుచేసి యివి తయారుచేసిరి. ఒసాకా నగరమునందు 5 సంవత్సరముల క్రిందట తుఫానుకు పడిపోయిన 5 అంతస్తుల దేవాలయమునందు యివి అమర్చబడెను.

వామపక్షంవారిపై, చర్యలు

మి. కాంగ్రెసువారిలో అయిక్యమత్యం ముఖ్యంగా వుండాలి కదా? ఆలాటప్పుడు కార్యసంఘంవారు వామపక్షనాయకులను యెందుకలాగు పీడిస్తున్నారు.

మ. ఇది పీడించడం కానేకాదు. అవిధేయతకు తగినశిక్ష. ఇట్టిపైని నేను మనఃపూర్వకంగా విధేయులుగా వుంటామనివారు చెబితే యీ శిక్షలను రద్దు చేయడానికేమీ అభ్యంతరం లేదు.

మి—వారలాగేచేస్తారని మీరెందుకు నమ్మగూడదు?

మ—కాంగ్రెసువారిలో కాంగ్రెసు సిద్ధాంతాలను అంగీకరించనివారు కొందరున్నారు. చివర కేమవుతుంది. వక్కొక్కరిని కాంగ్రెసులోనుంచి తొలగిస్తూవుంటే చివరకు నేనొక్కడినే మిగులుతాను. అప్పుడు నేను పోతిపోయాను అని నేను బహిరంగంగా ప్రకటిస్తాను. ఈ నలోస్తులమాట ఆలావుండనియ్యండి. కార్యసంఘంవారు మీకు విధించిన ఆంక్షను వారు తొలగించాలని మీరు కోరేయడల కార్యసంఘంవారికిగాని అధ్యక్షునకుగాని మీరు ముందుగా వ్రాయనక్కరలేదా? మీరు క్షమాపణచెబితే వారు వెంటనే ఆంక్షను తొలగిస్తారు.

మి—ఈలాగు క్షమాపణచెప్పడం చాలా కఠినమైనపద్ధతి. ఇందుకు చాలామంది అంగీకరించరు. మీరు కూడా కార్యసంఘంవారితో చేరడంబట్టి వామపక్షంవారు తటపటాయిస్తున్నారుగాని లేకపోతే వారింకా చాలా అధికంగానే తిరుగుబాటు చేసివుండుదురు. వారికందరికి వ్యక్తిపరంగా మీపట్ల చాలా గౌరవంవుంది. మీ ఆజ్ఞలను వారందరూ పెరపేరుస్తారు. మీ అంతట మీరే యీ ఆంక్షల నన్నిటినీ తొలగించాలని వారు కోరుతున్నారు.

మ—ఆలాగయితే యీ సంగతుల నన్నిటిని స్పష్టంగా తెలుపుతు మీరు రాజేంద్రప్రసాదుగారికి వకవుత్తరం వ్రాయండి.

మి—దీనిని సరించి నే నాలోచిస్తాను. కాని కార్యసంఘంవారు ప్రతిష్టకోసంపట్టుదల పూనకూడదు.

మ—ఇది విధేయతకు సంబంధించిది. కాని ప్రతిష్టకు సంబంధించినది కాదు.

మి—కాంగ్రెసులో వున్నంత విధేయత మతశైవ్యంలోనూ మాదా వుండేదు. కాంగ్రెసువారు లక్షలకొలదిగా వున్నారు. వారిలో ఆంక్షచేయబడిన కారిసంఖ్య లక్షకు వకటివంతున కూడా లేదు." అని యీ మిత్రుడు చెప్పాడు. ఇతడే యింతకుపూర్వం ఆంక్షవల్ల కష్టపడుతూ వున్నవారు చాలమంది వున్నారని మహాత్మునితో చెప్పాడు.

మ—నేను దక్షిణాఫ్రికాలోను ఇండియాలోను కూడా చాలా సంస్థలను యేర్పాటు చేశాను. వాటిలో వక్కొక్కటి కూడా వక్కసారి అయినా అవిధేయతగా ప్రవర్తించి వుండలేదు. అందువల్లనే ఆ సంస్థలన్నీ మిక్కిలి బాగా పని చేయగలుగుతున్నాయి. విధేయత మనఃపూర్వకమైనదిగా వుండలేదు. కాంగ్రెసువారిలో పెద్దసంఖ్యతో కూడిన అవిధేయత పెరుగుతూవుంది. కాని మనఃపూర్వకమయిన విధేయత వృద్ధినొందడం లేదు. ఇంతేంకర్యా! దేశంలో కాంగ్రెసువారిలో ఎంతమంది ఎల్లప్పుడూ భద్రతకదుతున్నారో చూడండి. కాంగ్రెసువారి అవిధేయతకు యీ నిదర్శనం వక్కటేచాలు.

మి. నా రాష్ట్రంలో భద్రత కట్టినవారిసంఖ్య మిక్కిలి తక్కువగానే వుంది.

మ. ప్రతిభద్రత పెంటకలోను తయారు చేయబడిన భద్రతుట్టులు కొనేవారు లేక పెట్టుపడిపున్నాయి. వాటినన్నిటిని మీ రాష్ట్రంలో విక్రయించండి.

(ఈ వ్యాసమును వెనాను గ్రామంలో 17-11-39 న జేసిన మహాదేవదేశాయిగారు వ్రాశారు. (హరిజను)

విద్యావనం

వాగీశ్వరనగరం, డిశంబరు 1:—

విద్యావనమునకు క్రొత్తగాపిల్లలను పంపవలచినవారు, సంపినవారిలో కొందరు విద్యావనం త్వరలోనే ప్రభుత్వము చేపట్టనివేయబడుననియు, విద్యావన కార్యకర్తలు ఉపాధ్యాయులు ఉద్యమములో జేరి జైళ్లకువెళ్లెదరని అందువల్ల ప్రస్తుతము పిల్లలను పంపుట బాగుండదనితెలుస్తున్నట్లు మాకు చాల మంది ద్వారా తెలియుచున్నది ఇట్టి వార్తలకు ఏవిధమైన ఆధారములేదు.

విద్యావనము యెట్టి రాజకీయసంస్థయుకాదు. విద్యావన కార్యకర్తలతోను, ఉపాధ్యాయులతోను వ్యక్తి గత రాజకీయాభిప్రాయములున్నవారు కొందరున్నను ఇకేవలం విద్యాభివృద్ధి కొరకు ఆదర్శ ప్రాయమయిన ఆంతర రాష్ట్రీయ విద్యాసంస్థ నొకదానిని యెట్టి రాజకీయములతోను సంబంధము లేకయే పెంపొందింపజేయు నుద్దేశ్యముతో స్థాపింపబడినసంస్థగాన రాజకీయ వాతావరణము వలన వచ్చు ఉద్యమాలకుగాని, అట్టి ఉద్యమవ్యాప్తికిగాని విద్యావనం ఎవ్విధముగాను లోక్యంకలుగజేసుకొనదు. అని విద్యావన కార్యనిర్వాహకవర్గంవారు తెలుపుచున్నారు.

సంబ్యాలలో ఆరోగ్యశిశువారము

సంబ్యాల, డిసెంబరు 1:—

ఈనెల రెండవ వారమున యిచ్చట ఆరోగ్యశిశువారమును జరుపుటకుగాను స్థానిక పురపాలక సంఘమువారు నిన్నటి సాయంత్రము వైస్ ఛేర్మన్ గారగు శ్రీయుత రాజా పెద్ద సుబ్రాయుడు శ్రేష్టిగారి అధ్యక్షతను యొక ప్రత్యేక సమావేశముజరిపి, ఖర్చులకుగాను రు 100/- మంజూరు జేయుచు తీర్మానించిరి. (స్వ. వి.)

ఇన్సూరెన్సు మోసము

గర్మవరం, నవంబరు 30:—

ఇనటికి 14 మైళ్ల దూరములోనున్న సట్టూరు బ్రాంచ్ పోస్టాఫీసులో 500రూ॥ల ఇన్సూర్డులో వట్టి కాగితము లుంచబడిన కేసు విషయమును విచారించు సందర్భమున బళ్లారి పోస్టల్ సూపరింటెండెంటు శ్రీ రుగ్మాంగదరావుగారు సంతకాలు సరిగాలు పోస్టులు ఇన్ స్పెక్టరు నారాయణస్వామి మొదలినవారుగారును వచ్చి కేసు పోలీసువారికి నొప్పజెప్పిరి. (స్వ. వి.)

ధరలు పెరుగుట

తాడేపల్లిగూడెం, డిసంబరు 1:—

కొబ్బరి, కర్పూరము, నూనెలు, అగ్గిపెట్టెలు, మేకులు మొదలైన పరుకుల ధరలు తాడేపల్లిగూడెము, పెంటపాడు పరిసరగ్రామములందుకూడ విపరీతముగ హెచ్చినవి విచారణ చేయగా పత్రికలందు వాణిజ్యవార్తలు యుద్ధమునుంచబడినట్లు వార్త చూచిన తరువాత వర్తకులే హెచ్చించుచున్నారని తెలియుచున్నది. (స్వ. వి.)

న్యాయస్థాన తీర్పులు:

రయితువిమోచన చట్టము:

కామరాజు కృష్ణమూర్తి (అడ్వకేటు)

రయితు ఋణవిమోచనచట్టము:— తీర్పులు.

(1) సెక్షను 15—బకాయి శిస్తు.

ఒకరయితు 1346, 1347 ఫసలీలకు శిస్తు బకాయిపడెను. 8-12-38 తారీఖున 1346 ఫసలీ బకాయిశిస్తునకు జప్తు కట్టుకొనవలసినదిగా, కొంతశిస్తు చెల్లించెను. భూస్వామి, బకాయి శిస్తునకు ఆస్థి వేలమునకుతీసికొనివచ్చెను. రయితు వాదన యేమనగా, తాను శిస్తుచెల్లించినప్పుడు 1346 ఫసలీ బకాయి శిస్తు క్రింద జమకట్టుకొనమని చెప్పినప్పటికి 1347 ఫసలీ క్రింద జమకట్టుకొనవలెననియు, ఈ వాదనకు ఆధారముగా సెక్షను 15, రయితుఋణవిమోచన చట్టము గలదనియు వాదించెను. హైకోర్టులో రివిజను పిటిషనువరకు రాగా, రయితు వాదన సరిఅయినదనియు, కాని పై సెక్షను 15 ప్రకారము బకాయిశిస్తు 30-9-1938 లోగా కట్టవందున, ఈచట్టముయొక్క లాభమును పొందజాలదనియు తీర్పు చెప్పిరి.

(సి. ఆర్. పి. 871 ఆఫ్ 1939-16-9-39. న్యాయమూర్తి సూర్యారావుగారి తీర్పు.

(2) సెక్షనులు 8,9,అండ్ 19- రాజీడిక్రీలు-చెల్లులు:—

1926 వ సంవత్సరములో రూ 1,000 కు తనఖాపెట్టబడెను. దావా రూ 2,000 వడ్డితో సహా చేయబడెను. చెల్లులుపోగా 14-8-1937 తారీఖున రాజీనామా డిక్రీచేయబడెను. డిక్రీలో వుదహరించినమొత్తము రూ 1,775. 17-8-1937 డిక్రీక్రింద రూ 1400 చెల్లు యివ్వబడెను. డిక్రీదారుడు ఈ మొత్తమును మొదట కర్చులక్రింద, తరువాత వడ్డీక్రింద, శేషించినచెల్లు అసలుక్రింద జమకట్టి, మిగతా డిక్రీబాకీకి, అమలు పిటిషను దాఖలు చేసెను. డిక్రీ, రయితుఋణవిమోచన చట్టప్రకారము సెక్షనులు 8, 19- క్రింద సవరణ చేయవలసినదిగా, రయితు అను బాకీదారుడు పిటిషను దాఖలు చేసెను. యితని వాదన ఏమనగా:— ఋణము 1926 సం॥ నాటిది. కాబట్టి సెక్షను 8 వర్తించును. అప్పటినుంచి 1—10-37 వరకు వడ్డీ తీరినట్లే ఎంచుకొనబడును. 17-8-1937 తారీఖున రు. 1400/-చెల్లు యివ్వబడెను. అసలు రు. 1,000/- అసలుకంటె చెల్లు ఎక్కువ అయినది. కాబట్టి డిక్రీబాకీ తీరినట్లే ఎంచుకొనవలెను. యిదియును గాక, చెల్లు యిచ్చినది 17-8-1937. దీనికి క్రింద ఎంత చెల్లువేసినది డిక్రీ అమలు పిటిషనులోనే తెలుపబడినది. చెల్లు యిచ్చినప్పుడు, దీనికిక్రింద ఎంత జమ యిచ్చినది తెలుపవలెను. అమలు పెటిషనులో తనయిష్టము వచ్చినరీతిన జమకట్టుటకు వీలులేదు. క్రింది కోర్టులో ఈ వాదన అంగీకరించలేదు. హైకోర్టులో రివిజనుపిటిషను దాఖలుచేయగా న్యాయమూర్తి హార్వీలుగారివద్ద విచారణకు వచ్చెను

పీరి అభిప్రాయము ఏమనగా, డిక్రీ రాజీనామాడిక్రి. దీనిని సరిచేయుటకు వీలు లేదు. యిదియే అసలుగా ఎంచుకొనవలెను. సెక్షను 8 వర్తించదు. రాజీ డిక్రీ 1937 సంవత్సరము నాటిది గనుక, సెక్షను 9 మాత్రమే వర్తించును. చెల్లు 17-8-1937 తారీఖున యివ్వబడినది ఋణదాత తన యిష్టము వచ్చినట్లు జమ కట్టవచ్చును. ఏ విధముగా అప్పుడు, అనగా 17-8-37 తారీఖున జమ యిచ్చినది దరిమిలా చేసిన, అమలు పిటిషనులో తెలుపబడినది. ఏ ప్రకారము జమకట్టినది, జమ యిచ్చిననాడే కట్టినట్లు ఎంచుకొనవలెను, కాని అమలు పిటిషను ప్రకారము, ఆనాడే, ఏ విధముగా జమ యిచ్చినది, తెల్పినట్లు అనుకొనుటకు వీలులేదు. అదియునుగాక, యిచ్చిన చెల్లుమొదట, కర్చులక్రింద, తరువాత వడ్డీక్రింద, శేషించినది అసలుక్రింద చెల్లు యివ్వవలెను. యిది సరిఅయిన విధానమని అభిప్రాయపడిరి. (న్యాయమూర్తి హార్వీలుగారి తీర్పు, సి. ఆర్. పి. 1216 ఆఫ్ 1939. 20.10.39.)

(3) సెక్షను 8:—

ఒక తనఖా పత్రమును, దాని మీద, ఋణము తీర్చుటకు మరి ఒకరి పేరట యింకొక తనఖా, ఈ విధముగా మూడు తనఖాలు పెట్టబడెను. తనఖా పెట్టు ఆసామి మాత్రమే ఒకగ. మయినను తరవున తల్లి ఒక తనఖా పెట్టెను. ఈ తనఖా తీర్చుటకు, మరియను గార్జియనుగా, పెదతండ్రి మరి ఒకరి పేరట, తనఖా పెట్టెను. ఈ తనఖా బాకీ తీర్చుటకు, మయినను, మేజరు అయినతరువాత మరిఒక తనఖా పెట్టెను. ఇందులో ఋణస్థుడు ఒకఆసామి. ఋణదాతలువేరు. ఇన్ని తనఖాలు, ఒకఆస్తిమీదనే ఈ సందర్భములో, మొదటి తనఖాలో ఎంతమొత్తము అసలుక్రింద ఋణముతీసికొనబడెనో, అదియే, అసలుగా తీసికొనవలెననియు, సెక్షను 8 వర్తించుననియు, ఒకే ఋణదాత కాకపోయినను, ఋణము ఒకటేననియు, ఋణగ్రస్తుడును ఒకటేననియు, న్యాయమూర్తి ప్లాడగ్లుగారు అభిప్రాయపడిరి.

(సి. ఆర్. పి. 963 ఆఫ్ 1939 24-10-39)

4. సెక్షనులు 19,20,అండు28:—

1-10-37 తేదీకి పూర్వమే, రయితు ఋణస్థునిఆస్తి, డిక్రీ అమలులో, వేలము చేయబడెను. యిక్కడ, దరిమిలా ఖాయపరచబడెను. రయితు ఋణవిమోచనచట్ట ప్రకారము డిక్రీ సవరణ జేయవలసినదిగా పిటిషను దాఖలుచేయబడెను. ఆస్తిస్వాధీనము చేయకూడదని, సెక్షను 20క్రింద మరిఒకపిటిషను సెక్షను 20 క్రింద పెట్టిన పిటిషను మునసబుకోర్టులో కొట్టివేయబడెను ఈ ఆర్డరు మీద, హైకోర్టులో రివిజను దాఖలు చేయగా న్యాయమూర్తి హార్వీలుగారివద్ద విచారణకువచ్చి, ఆస్తి స్వాధీనమువరకు, అమలు పూర్తిఅయినటులు కాదనియు, కాబట్టి సెక్షను 20 క్రింద, డిక్రీ అమలు, ఆపుచేయవలయునని, సెక్షను 20, సెక్షను 19, 23 లకు వర్తించుననియు తీర్పు చెప్పిరి.

సి. ఆర్. పి. 88 ఆఫ్ 1939 24-10-39

ఈ తీర్పులో 1—10—37 నకు పూర్వము అయిన నేలములకు, ఈ చట్టము వర్తించునా, నేలము 1-10-37 తారీఖునకు పూర్వము అయినను, సెక్షను 23 క్రింద నేలము రద్దుపరచి, డిక్రీ సవరణ చేయుటకు వీలుందునా అను విషయము చర్చ చేయలేదు.

(4) సెక్షను 23:—

1-10-37 తారీఖునకు పూర్వము, అయిన నేలములకు, ఈ చట్టప్రకారము నేలము రద్దు చేయుటకు వీలులేదనియు, ఈ చట్టము వర్తించదనియు ప్రధాన న్యాయమూర్తి, న్యాయమూర్తి కృష్ణస్వామిఅయ్యంగారు, తీర్పు చెప్పిరి.

సి. ఆర్. ఎ. 21 ఆఫ్ 1939 21-9-39.

భారత ప్రజల 'ఆర్థిక తాటస్థ్యము'

- ఎన్. జి. రంగాగారి ప్రకటన

మదరాసు, డిశంబరు 2:—

అ. భా. కిసాన్ సభ ఉపాధ్యక్షుడగు ఎన్. జి. రంగాగారు పత్రికలకు ఈక్రింది ప్రకటనము గావించుచున్నారు:—

ఆర్థికవిషయములలో తటస్థభావము నిష్పక్షగా నమలగునట్లు చూచుటయు, సామ్రాజ్యరక్షణకై జరుగుచున్న యుద్ధమునకై భారతప్రజలను నష్టపెట్టకుండ చూచుటయు కాంగ్రెసుయొక్కయు, భారతప్రజల యొక్కయు కర్తవ్యమైయున్నది. ప్రస్తుతసమయమున మన దేశమునుండి సదరు ఎగుమతి కాకుండ నైకోనబడిన అనేక చర్యలవలన వ్యవసాయముపలన ఉత్పత్తియగు వస్తువుల ధరలు చాల పడిపోయినవి. మన పారతంత్ర్యపురాష్ట్రముల నిషేధమువలన కలిగిన నష్టముకంటె మనవి దేశ వ్యాపారము సరికట్టుటవలన కలుగునష్టము అధికమగును. వ్యవసాయమువలన ఉత్పత్తియగు వస్తువుల ధరను కంట్రోలు చేయ కుండబట్టు కేంద్ర ప్రభుత్వము వారు నిశ్చయించుట మాత్రమే గాక ఎగుమతులు నరికట్టి వాని ధరలు పెరుగ కుంటచేసిరి.

బంగారు ఎగుమతి నిషేధించ వలసినదని 1930-37 సం॥ల మధ్య మనవారు నెత్తిన నోరు పెట్టుకొని యెంత మొత్తుకొన్నను ప్రభుత్వము వారు అంగీకరింపక యిప్పుడు తమకు కావలసినప్పుడు వర్తకులు బంగారము ఎగుమతి చేయరాదని ఉత్తరువు చేసిరి.

ఈ విధముగానే తగినంత బంగారు, వెండి రిజర్వులో నుంచకుండ ప్రభుత్వమువారు నోట్లు హెచ్చించు చున్నారు. ఇండియా ప్రభుత్వ హామీ పత్రములైనను రిజర్వు బ్యాంకులో నుంచి వారు హెచ్చు నోట్లు ముద్రింప వలసియుండెను. కాని బ్రిటిషు ప్రభుత్వమువారి హామీ చూచుకొని యిట్లు చేయుచున్నారు. ఇందువలన ఇండియా ప్రభుత్వమువారు అభివృద్ధి కార్యక్రమమును దేనిని చేయవీలుకలుగదు. ఎంతకాలమని మనవాణిజ్యము తగ్గింపబడుటకును, మనద్రవ్యము యితరదేశములకు ప్రవహించుటకును విట్లుబట్టుకు మనము సహింపగలము? ఆంగ్లప్రభుత్వమువారు సరసమైన ధరలకు మనవస్తువులను కొనవలెనని బలవంతము చేయుటవలన ఎగుమతులను నిషేధింపవారు. మనసరుకును మిత్రమండలికిని, తటస్థరాజ్యములకును సప్లయిచేయుటకు ఇంగ్లాండు అంగీకరింపవలెను. ధరలను నిర్ణయించుటకు ప్రతిరాష్ట్రములోను రయితులు, వర్తకులు కల ఒకసంఘముండవలెను. దానికి ప్రభుత్వప్రతినిధి అధ్యక్షుడుగా నుండవలెను.

సరియగు తగిన బంగారు వెండి లేక హామీ పత్రములు రిజర్వుబ్యాంకులో నుంచకుండ ఎక్కువ నోట్లు చేయరాదు. ఈఅవకాశము నైకోనినమన ప్రభుత్వమువారు పరిశ్రమలను వృద్ధిచేయవలెను. ఇంజనుల నిర్మాణము, మోటారుకార్లనిర్మాణము మొదలగు ముఖ్యపరిశ్రమలు ప్రభుత్వము వారి యాజమాన్యమున జరుగునట్లు చూచుట కాంగ్రెసువిధి. మన పారిశ్రామికులు విపరీతముగాలాభములు పుచ్చుకొని ఉత్పత్తిదార్లను, వస్తువులను ఉపయోగించువారలను నష్టపెట్టకుండ చూచుట కూడ కాంగ్రెసువారి విధి. ఇట్టి ఆర్థిక తాటస్థ్యములేనిచో మన జనసామాన్యము స్రుంగిపోయెదరు. దీనివలన బ్రిటిషువారికి యెక్కువ కష్టము సంభవించినను మన ప్రజలను రక్షించుటకు బలవత్తరమైనది. (యు. ప్రె.)

ధరల కంట్రోలు బోర్డు

పంజాబు ప్రభుత్వము వారేర్పరచుట

లాహోరు, డిసెంబరు 1:—

వాణిజ్యమునిమయమైనకని పెట్టియుండి ధరల కంట్రోలు విషయమై వర్తకులకు సలహానిచ్చుటకుగాను పంజాబు గవర్నరు ఒక కంట్రోలు బోర్డు నేర్పరచి యున్నారు. (అ. ప్రె.)

నాగరికత

—(*)—

అప్పుడు—ఇప్పుడు

శ్రీమతి కొమర్రాజు మైత్రేయి

[illegible] నాగరికత, [illegible] ఆదిమవాసులు నాగరికత యిప్పటి దేశాలవారి [illegible] తెలుసుకొనవలెనంటే ఆదిమవాసులు, [illegible] వారి సాంఘిక సమస్యలను తెలుసుకొనవలెను. అసలు నాగరికత అంటే ఏమిటి? [illegible] నాగరికత అనేదానికి [illegible] నిర్వచించి [illegible] నాగరికత, ఆదిమవాసులు [illegible] తెలియకపోతే [illegible] మధ్యలో [illegible] నవనాగరికత [illegible] పోలికలు [illegible] కొన్ని [illegible] కట్టుబాట్లు, నియమములు, నిర్ణయములు బడినవి. మనకర్థమైనా ఆ నమ్మకము లేమిటో, తెలియకుండా మేము నియమములను తూచా తప్పకుండా గుడ్డిగా అనుసరించుచునే యున్నాము. అందువల్ల మనశాస్త్రవేత్త అయిన సిగ్‌మండ్ ఫ్రాయిడ్ యిప్పటికి మనము ఎంత నవనాగరికులమని గర్వించినా మనమనుకరించే నియమాలకు, ఆధారములన్నీ ఆదిమవాసులలోనే యున్నవని వాదిస్తారు. మరి వారికిదిమాత్రం ఏలా తెలిసిందని ప్రశ్న బయలుదేరుతుంది.

ప్రపంచశాస్త్రములో, అన్నిదేశాలలోను నాగరిక మారుతూవుంటుంది. హిందూదేశంలో నాగరికత, నియమాలు, సాంఘిక కట్టుబాట్లు వేరు. అమెరికనుల నియమాలు నాగరికతా వేరు. అంతవరకు ఎందుకు పట్నవాసులందరూ పల్లెటూరివారికి అనాగరికులని అనుకోరూ? అదేవిధముగా కొండజాతులు, అడవిజాతులు, లంబాడీలు, కోయజాతివారు-వీరందరూ నాగరికతలో మనకన్నా పూర్వులు. అంటే వీరికి ఆదిమవాసులకి సంబంధము దగ్గిర. వారి సాంఘిక నియమములను, నాగరికతను, వాటినన్నిటిని, మానసిక శాస్త్ర విజ్ఞానాన్ని ఆధారముగా తీసుకుని సిగ్‌మండ్ గారు నవనాగరికతను విమర్శించారు.

ఆదిమవాసులు అంటేవారికి నీతినియమములు లేవని నిర్ధారణకు వచ్చిన మన అభిప్రాయము కొన్ని నీతి, నియమాలలో వారికున్న కట్టుబాట్లు ఎక్కువ నాగరికత అనుభవించే యిప్పటి కాలపు ఏ దేశస్థులోనూ లేవనే చెప్పాలి. ఆదిమవాసులంటే ఒక్క హిందూదేశపు పూర్వికులనే కాకుండా ప్రపంచములో నంతను పూర్వికులనే యుద్దేశములో యీ పదము వాడుచున్నాము. విలియం బ్రహ్మ "Psychology of Premitive Races" అను గ్రంథములో ఫాక్‌లోర్ గారు విశదీకరించారు. ఆ గ్రంథాన్ని ఆధారముగా తీసుకొని ఫ్రేజరు గారు "Totemism and Exogamy" అనే గ్రంథములో, యిప్పటి మతము, సాంఘిక సమస్యలు వీటికి ఆధారములన్నీ ఆదిమవాసులలో చూపింపగలిగారు. అసలు "టోటెము" అంటే ఏమిటి? ఇది ఒక జంతువుగా నుండవచ్చును లేక ఒక భయానక వస్తువుగా నుండవచ్చును. ఆదిమవాసులందరూ వారు తమ చిహ్నమైన ఆ జంతువు సంతతికి చేరినవారని వారనమ్మకము. ఆ జంతువును పూజించేవారు. ఆజంతువు వారు వేటాడేవారుకారు. వారిచే అది కుల దేవతగా పరిగణింపబడుతూ యుండెడిది. కొంతమందికి [illegible] చిహ్నముగా యుండెడిది. మరికొందరికి ఈరూపక్షి వారిచిహ్నముగానుండెడిది. ఈ "టోటెము" యొక్క ప్రాముఖ్యమేమిటంటే అని చాలామంది శాస్త్రజ్ఞులు విమర్శనలు గ్రహించి, కొన్నికొన్ని భావములలో అందర్నూ అంగీకరించిరి. ఆ ముఖ్యాంశములే దీనిలోగల్గు ప్రభావమేదైనను.

వున్నట్లు ఇవ్వాళ్టి జాతులు, సంఘములూ ఏలాటివో, ఆదిమవాసులకి "టోటెము" అనుదిరిది. ఈ టోటెము మతమే తరతరాలుగా మారి యిప్పుడు మనలోనున్న విశిష్టమైన మతములుగా మారినవని శాస్త్రజ్ఞులు అభిప్రాయము. అసలు "టోటెము" లేక "టోటెము" అనే పదము అమెరికా దేశపు రెడ్ ఇండియనుల దగ్గరనుంచి 1791 వ సంవత్సరంలో అనే ఆంగ్లేయుడు నేర్చుకొని నాడూ ఈ "టోటెము మతము మొట్టమొదట ఆస్ట్రేలియా ఖండములో కన్పడినా, వేరు వేరు మార్పులతో ప్రపంచమంతటా యున్నవి. ఈ విధముగా ఈ టోటెము జాతులు ఆఫ్రికా, ఇండియా, అమెరికాలలో నున్నవని నిర్ధారణ చేసిరి. ఆర్యులకు పూర్వులైన మనుష్యులందరూ ఏదో ఒకజాతికి చెందినవారు. ఆర్యులు మధ్య ఆసియామందు నివసించి పలువైపులకి చీలిపోయిరను అభిప్రాయమును తీసుకొని, ఈ టోటెము జాతుల చీలికను నిర్ధారణ చేయవచ్చును, పై యంశమును నిరూపించుచూ, ఒకటోటెముకు చెందిన ఆదిమవాసులు ఆఫ్రికా, ఆస్ట్రేలియా, ఇండియా లలో నున్నారు.

ఆదిమవాసుల సాంఘిక సమస్యలు

వారిలో ఒకటోటెముకు చెందిన స్త్రీపురుషులు వివాహము చేసుకొనుటకు వీలులేదు. ఎవరైనా యీ టోటెము ఆజ్ఞల నుల్లంఘించి, వివాహము చేసికొనినచో వారికి మరణమే దండము. ఈ విధముగా ఆఫ్రికాలోని టోటెము శిష్టుల నిబంధనలు గమనించియున్నవి. శాసనోల్లంఘనము చేసినవారిని, మిగతా అదే టోటెముకు సంబంధించినవారందరు కెంబడించి, పట్టుకొని పురుషుని మృత్యుముఖానికి త్రోసివేయకుండ కలరు. స్త్రీని పుత్రము కొన్నికొన్ని సందర్భములలో వదలివేసే వారు తగిన శాస్తి చేసి వదలుదురు. స్త్రీని మాత్రము వదలివేసే పద్ధతి న్యూసౌత్‌వేల్స్‌లో నున్నది. ఏదోవిధముగా జాతినియమముల నుల్లంఘించినవారు తప్పించుకొనినప్పటికీ, వారి జాతికి మూలమైన టోటెము? వారిని శిక్షించుననే నమ్మకము యీ జాతులలో బాగాయున్నది. ఈ టోటెము వంశపారంపర్యా వచ్చునది. ఉదాహరణముగా ఒక కంగారూ టోటెముకు చెందినపురుషుడు, [illegible] టోటెముకు చెందిన స్త్రీ [illegible] కొబట్టి అన్నపానాదులకి పరిష్కారము కలుగడానికి అవకాశము లేదు. "అన్న చెల్లెలు ఎప్పుడూ దగ్గరగా వుండకూడదు; ఒకరినొకరు తాకకూడదు; దూరముగా నుంచుని పలుకనించుకొనవలెను"నను నియమాలు ఫీజీదీవులలో యిప్పటికీ వున్నవి. సుమత్రా దీవులలో అన్న, చెల్లెలు వున్నచోటునుంచి వెళ్లిపోవలెను. చెల్లెలిని వెంట తీసుకుని బయటికి పోకూడదు.

అన్నిటికన్నను ముఖ్యమైనది అల్లుళ్లకి, అత్తలకి మధ్యనున్న నిబంధనలు. సోలమన్ దీవులలో పెళ్లి అయిన మొదలుకుని మగవాడు అత్తగారిని చూడకూడదు, ఆమెతో మాట్లాడకూడదు. ఏదో పొరపాటున చూసినా ఎరగనివారిమాదిరి తప్పించుకోవాలి; లేనిఎడల అత్తగారు కనుచూపు మేరదాటేవరకూ అల్లుడు పరుగెత్తిపోవాలి!! సహజముగా అత్తకి-అల్లునికి (పాశ్చాత్యానుసారముగా) అత్తకి-కోడలికి (హిందూ సంప్రదాయము ననుసరించి) వచ్చేఘర్షణలు, మనశాస్త్రము ననుసరించి యీ క్రిందివిధముగా ఏర్పడినవి! "భార్య తనభర్తను సంపూర్ణముగా ప్రేమిస్తుంది. అతని ప్రేమకు తనకు ఒక్కతికే హక్కు అనుకుంటుంది. మిగతా ఎవరైనా అతనిప్రేమకు పాత్రులయిన, వారినందరిని యీర్ష్యాభావముతో చూచును. అందుకనే, తనభర్తకి, తాను భార్య కాకమునుపు, అతనిప్రేమను అనుభవించిన అత్తగారిని ఏవగించును" అని సిగ్‌మండ్ ఫ్రాయిడ్ గారి మనశ్శాస్త్ర పరిశోధన. ఈ అడవిజాతులలో అత్త-కోడండ్రికి, అత్త-అల్లుళ్లకి, దూరదూరంగా నుండే నియమములు, పైచెప్పిన ఫ్రాయిడ్ గారి విమర్శనపై ఆధారపడియున్నవి. ఇప్పుడు నాగరికతా సంప్రదాయములలో (సమష్టి కుటుంబములలో తప్ప) కోడుకు పెద్దవాడై, భార్యతో వేరుగా కాపురముండుట ఎన్నిచోట్ల చూడటంలేదూ మనం?

వెట్టివస్తువులు:-

పైచెప్పిన టోటెము జాతులన్నిటికి కొన్నికొన్ని నమ్మకము లుండెడివి. మనపూర్వపు రాజులు ధ్వజములపై సింహములు, మొదలైన జంతువులచిహ్నము లుండెడివి. అవి 'టోటెము' లు కావుకదా! ఈ నమ్మకములకు మూలములు "టోటెములు". ఈపదము పాలినీయుల భాషనుండి వచ్చినది. దీనినే రోమనులు 'సాయిర్' అనువారు, హీబ్రూభాషలో "కొడాష్" అనినారు. మనము దానినే శక్తిఅనిన వీలుగానుండును. ఈ శక్తిని వారు యీక్రింది విషయములపై ఉపయోగించెడివారు కాగా (1) తమజాతిని యితరశత్రువులనుంచి తప్పించుటకు (2) తమరాజుని కాపాడుటకు (3) తమమతాధికారులను కాపాడుటకు మొదలైనవాటికి.

ఈ శక్తికి ఒకరిదగ్గిరనుంచి మరొకరికి, ఒక వస్తువు దగ్గిరనుంచి మరొకవస్తువుకు చేగుప్రభావమున్నదని వారినమ్మకము. కావున శక్తి స్వయంభూతమైన గుణము ఒక్క మానవులకే కాక, వస్తువులకికూడా యున్నది. దీని ననుసరించే మనము వాడుకునే "మడిబట్ట మైలసడుల" అనే వుపయోగము వచ్చియుండవచ్చును. ఈశక్తి పవిత్రమైనదనికావచ్చును. ఈశక్తి దేనినూడ ఆధారముగా నున్నది అని మనకు తెలియదు. కాని టోటెము జాతివారి మూఢనమ్మకములలో యిది బోధపడి, ఈమూఢ నమ్మకములపై ఆధారపడిన టోటెము జాతుల నియమములు యీకాలములో యీనవయుగములో మనము ఎన్నిటిని అనుసరించుచుంటిమో నిచారించుట ముఖ్యము.

రాజమర్యాద

ఆజాతి నాయకులకు ఒకవిధమైన, అమోఘమైన, దైవసంభూతమైన శక్తి యున్నదని వారి నమ్మకము. ఆశక్తి పైచెప్పిన విధముననే ఆకర్షణ ననుసరించి, ఒకరిదగ్గిరనుంచి యింకొకరికి అబ్బును. ఆనాయకుడు ముట్టుకొనిన పాత్రలు, వస్త్రములు అన్నియు కూడ శక్తిస్వయంభూతములే! తూర్పు ఆఫ్రికాలోని కొన్ని జాతులకు, మత గురువుల నుడిసెలోనికి పోయిన చనిపోయెదరను నమ్మకము గూఢముగా కలదు.

రాజులకు ఆశక్తిగూలమున రోగనివారణ చేయు గుణ ముండునని నమ్మకమొకటికలదు. ఈనమ్మకము రెండవ చార్లెస్ కాలము వరకు నున్నట్లు చారిత్రకాధారములు కలవు. ఒకటవ చార్లెస్ వందలకు వందల రోగులకి 1633 సం॥ లో నవారణ యిచ్చెనట" (ఫ్రేజర్). నూతన విలియమ్సునకు నమ్మకములేక తన శక్తిమీద యీవిద్య చాలించెనట!!

పైవిధముగా రాజుకి మంచిశక్తి చెడుశక్తి రెండును కలవు.

పై నమ్మకములపై ఆధారపడినదే నేడు మన రాజులకు జరుగు రాజమర్యాదలన్నియు.

నాయకుని యొక్క శక్తినుండి యితర జాతి కాపాడుటకు, వానికి దూరముగా ఒక గుడిసె నిర్మించెడివారు. దానిచుట్టూ తడికెలు. బయటికి వాడుకకును రాకుండా, రాదటానికి అవసరములేకుండా బయట కాపలా నేయువారు. వారు వారినాయకునికి చేయుమర్యాద. యీవిధముగా యిన కట్టుబాట్లు అప్పటివే. నేడో రాజులకు దివ్యత్వము, చుట్టూ ప్రహరీలు, బయట సిపాయి కాపలాలు!! ఇది నాగరికత! అది అనాగరికత. అంతే నాచేరం.

పాలతో పెరిగిన పండుగ కోళ్లు

క్రిస్టమసుపండుగ విందులకై ఇంగ్లాండులో యీ టర్కీ కోళ్లు పాలతో పెంచబడుచున్నవి. పాలతో పెరిగినవో వాటిమాంసము తెల్లబడునట.

అడయారులో కళాక్షేత్ర తరగతులు

మాంటిసోరిగారు ప్రారంభించుట

భారతకళల ప్రత్యేక వైదుష్యప్రశంస

మెన్నపురి, డిసెంబరు 2:—

డా॥ మారియా మాంటిసోరిగారు నిన్న సాయంత్రం శ్రీమతి రుక్మిణీదేవిగారిచే ఏర్పరుచబడిన కళాక్షేత్ర తరగతుల ప్రారంభోత్సవము సలిపిరి.

శ్రీమతి రుక్మిణీదేవిగారు

ప్రపంచమునందు నిజమైన ఆధ్యాత్మిక జీవనముండవలెనన్న, ప్రాచీనకళల పునఃప్రతిష్ఠ జరుగవలెను. భాషల సెటుల నేర్తుమో, అటులనే అంగన్యాస, కరన్యాస, అవయవ భంగిమముల అర్థమును, నృత్యగీతవాద్యముల విశిష్టతను అవగాహన మెవర్చుకొనవలెను. అపుడే కళ యనగనేమో తెలుసుకొనగలము.

డా. అరండేల్ గారు

భారతదేశ కళా విజ్ఞానవిద్యలకు తిరిగి నూతనోత్తేజము గలిగింపవలెను. నేడు కళలన్న అంత శ్రద్ధ గనుపరుపబడుటలేదు. తిరిగి కాంగ్రెసు మంత్రివర్గముల నేర్పరచినపుడుగాని, స్వరాజ్యము సంప్రాప్తించినపుడుగాని లలితకళలకు ఒక మంత్రిని ఏర్పరచవలసియున్నది. స్వరాజ్యము వచ్చుటలోపున మన విశాకళల నిలువబెట్టవలెను. మానవజీవితమున కళ ఉట్టిపడుచుండునటుల చూడవలెను.

డా॥ మాంటిసోరిగారు

ఉపాధ్యాయులు తమమాతృదేశకళల ప్రత్యేక విశిష్టతను తరచితరచి గ్రహించి దానిని పాఠ్యాంగము గావించుకొనవలెను. ఉపాధ్యాయులు కళోపాసకులై వారుచేయు ప్రతిచర్య కళా సమన్వితమై యొప్పారుచుండవలెను. కళ లేనిచో మానవజీవితమే వ్యర్థము. అదిమనుడియు ప్రపంచమంతటిలో భారతదేశ కళలు ప్రత్యేక విశిష్టతను గాంచియున్నవి.

సంగీతానందము

సంగీతమువంటి విద్య మరియొకటి గానరాదు. దానివలన గలుగు ఆత్మానందము అసదృశము, అపారము. సంగీతప్రియుడు గాని మానవుడు యుండనే యుండడు. సంగీతముచే ఎటువంటి హృదయములనైన కరగింపవచ్చును. నేడు ప్రపంచ మంతయు యంత్రమయమై పోవుచున్నది. పిల్లలకు ఈ యంత్రముల నడుపుట మాత్రము తెలిసిన చాలునా, లేక వారియందు ఆనందామృతవర్షనమునకు తగిన ప్రేమ స్వభావమును కళాసౌందర్యమున బోధింపవలెనా అనునది నిర్ణయించుకొనవలెను. మనుష్యుని జీవితము కళామయ మవగలేను. మతము, విజ్ఞానము, కళలను సమన్వితమొనర్చి కళను ఉద్ధరింపవలెను అనిరి.

సంగీతప్రదర్శనానంతరము సభ ముగిసెను.

సింహళ - బర్మావాణిజ్య రాయబారములు

రంగూన్, డిసెంబరు 1:—

సింహళమునకు బియ్యపు ఎగుమతుల విషయమై సెక్రటేరియట్టులో సిలోను వాణిజ్య రాయబారమువారు బర్మావాణిజ్యమంత్రితో 80 నిమిషములు మాట్లాడిరి. వచ్చేవారము మరల చర్చలు జరుగును. రాయబారవర్గమువారు బర్మాలో వారముదినములుందురు. (అ. ప్రె.)

సం॥ రాష్ట్ర టెనెన్సీ బిల్లు

లక్నో, డిసెంబరు 2:—

సం॥ రాష్ట్రీ భూమికౌలుచట్టమునకు గవర్నరుగారు డిశంబరు 6 వ తేదీలో విరమించుటకు యుక్త ఆమోదించునా లేదా యని రాజకీయ రంగములందు విమర్శన జరుగుచున్నది. ఈచట్టం కాంగ్రెసు ప్రభుత్వం రెండేండ్లు చిత్రప్రయత్నం చేసి శాసనసభలో ఆమోదింప జేసినది. ఇపుడు గవర్నరుగారు రాజ్యాంగవిధానం భగ్నమయిందని ప్రకటించిన ప్రకటనను యిటీవల సవరించి, చట్టములకు అనుమతి నొసంగే అధికారం తిరిగి పడసి త్వరలోనే మిగిలినందున యున్న చట్టములన్నింటికి అనుమతినొసంగెదరని ఎంచబడుచున్నది.

బారానీపూరు మునిసిపలుబోర్డు ఎన్నికలు జరిపేస్థలం సరుపాయం గా లేనందున, ఒక్క నెలవరకే వాయిదావేయబడెను. కాని కొన్ని పత్రికలలో ప్రకటింపబడినట్లు శాశ్వతంగా నిలిపివేయ లేదని ప్రభుత్వంవారు ప్రకటించిరి.

కౌన్సిలు ఎన్నికలు జరుగును

సం॥ రాష్ట్రీయుల కౌన్సిలు (పెద్దలశాసనసభ) స్థానములలో మూడవంతు స్థానములకు 1940 సం॥ ప్రారంభమునందు ఎన్నికలు జరుపవలసి యున్నది. అవి తప్పక జరుగునని ప్రభుత్వము వారు నేడు ప్రకటించిరి.

రాజ్యాంగవిధానం భగ్నమయిందని నవంబరు 3-వ తేదిన గవర్నరుగారు గావించిన ప్రకటన ప్రకారం నడుచుంతే రాక ఏర్పడు శాసనసభ్యత్వపు ఖాళీలు పూర్తిచేయుటకు ఎన్నికలు జరుపవలసిరావలసిన లేకపరిమితి గుర్తించి మామూలుగా ఏర్పడు ఖాళీలకు ఎన్నికలు జరుపుటకు యీ ప్రకటన అడ్డురాదు. కౌన్సిలులో 3-వ వంతు స్థానమునకు ఎన్నిక జరుగునని ప్రభుత్వ ప్రకటనయందు తెలుపబడెను. (అ. ప్రె.)

అస్సాం మంత్రివర్గ బలము

పాదుల్లాగారికి 57 గురు అనుకూలురు

షిల్లాంగు, డిసెంబరు 2:—

సర్ పాదుల్లాగారు తమ మంత్రివర్గమును అల్పసంఖ్యాపార్టీ తోడ్పాటుతో ఏర్పాటుచేసినను అవిశ్వాసమును తొలగించుటకుగాను ప్రభుత్వ ప్రధాన విప్ అబ్దుల్ రహీమానుగారు యిట్లు ప్రకటించిరి:—

సర్ పాదుల్లాగారికి నేడు శాసనసభలో 57 గురి తోడ్పాటుగలదు, అందు-

ముస్లిములు	31
యూరోపియనులు	9
కార్మికులు	4
విద్యార్థులు	3
కొండజాతులు	4
క్రిస్టియనులు	2
హిందువులు	4
	57

త్వరలో నింక కొందరు గూడ చేరగలరు.

మొత్తం శాసనసభ్యుల సంఖ్య 108.

మరికొందరు మంత్రుల పదవీ స్వీకారమునకు కొన్నిరోజులు ఆలస్యమగును. (అ. ప్రె.)

సమ్మెకట్టులు

కలకత్తా, డిశంబరు 2:—

గౌరిపూరు జుమువారమిల్లులందు (జైహాతి) 8000 మంది పనివారు జీతాలు ఎక్కువ చేయుగోరుచు నిన్నటినుండి సమ్మెకట్టిరి. 1935 సంవత్సరానికి 54 గంటలు పనిచేయించినపుడు ఎంతమంది యిచ్చిరో యిపుడు అంత యిమ్మని కోరుచున్నారు. రెండు మిల్లులు మూయబడినవి.

ఏలూరు పురపాలకసభ

ప్రతికూలపక్ష సభ్యులు సభనుండి వెడలిపోవుట

(స్వకీయవిలేఖరి)

ఏలూరు, డిసెంబరు 2:—

ఏలూరు పురపాలకసంఘపు సాధారణసమావేశ మొకటి నేటిసాయంకాలము 4 గంటలకు సంఘ భవనమున సంఘాధ్యక్షులగు శ్రీ డా. హా. వ. జోగయ్యశర్మగారి అధ్యక్షతను జరిగియుండెను.

కౌన్సిలువారు కొన్ని రెండర్లు మున్నగు విషయములు నిర్ణయించిన పిదప, మ్యునిసిపలుకౌన్సిలుపై ఒకపౌరుడు, వృత్తిపన్ను విషయమై దావావేసి, మనసబుకోర్టులో దావా గెలిచియుండుటయూ, అందుపై అప్పీలుచేయవలెనా వలదా అనువిషయము చర్చకువచ్చెను. ప్రతికూలపక్ష నాయకుడు శ్రీ దామరాజు వెంకట్రావుగారు ఈకేసు అపీలుచేయవలెననియూ, మ్యునిసిపలు వకీలుగారు అపీలుచేయుట అంతిగా లాభకరముకాదని తమ అభిప్రాయ మెరుంగిన గాన, ఈ కేసులో అప్పీలు, మరొక వకీలుచేత చేయింపవలెననియూ, నుడివిరి. దానిని శ్రీ కేలం అప్పలస్వామిగారు, శ్రీ పి. వెంకటనారాయణ రాజుగారు ప్రతిఘటించుచూ, ఆఫీసువారి అజాగ్రత్తచే మ్యునిసిపాలిటీవారు దావాలో ఓడిపోయిరనిచెప్పిన వకీలును మార్చుమనుట యుక్తముకాదని నుడివిరి. తీర్మానము ఓటుకుపెట్టగా, అపీలు చేయవలెనను విషయము నందరూ ఏకగ్రీవముగా ఆమోదించిరి. తరువాత వకీలుమార్పు విషయమున ఓట్లు లెక్కపెట్టుసరికి, ప్రతికూల పక్షమువారికి 10 ఓట్లున్నూ, కాంగ్రెసు పార్టీ వారికి (జైహింద్ గారితో సహా) 10 ఓట్లున్నూ లెక్కతేలెను. అధ్యక్షులవారు మరల లెక్కపెట్టుటకు ప్రారంభించేలోపున మరొకకాంగ్రెసు పార్టీసభ్యుడు లోనికివచ్చి ఓటుచేసెను. ప్రతికూల పార్టీవారా సభ్యుని లెక్కింపకూడదనిరి. కాని అధ్యక్షులును, తానింకనూ ఓట్లసంఖ్య వ్రాయలేదుగాన, తాము మరల లెక్కించి వ్రాయవచ్చునని చెప్పిరి దానిపై ప్రతికూల పక్షమువారు తమ అసమ్మతిదెల్పుచూ సభనుండి లేచిపోయిరి. తరువాత సభ ముగింపబడెను.

"లిండ్లీలో నిరంకుశత్వము"

అ. భా. సంస్థాన ప్రజాసభవారి గ్రంథము

సర్దార్ పటేలు పీఠిక

బొంబాయి, డిసెంబరు 3:—

లిండ్లీ సంస్థానములోని నరకంకాళ స్థితిగతులను తెలియజేయు పుస్తకము నొకదానిని అ. భా. సంస్థానప్రజాసభవారు ప్రచురించియున్నారు. దానికి సర్దార్ పటేలు పీఠికవ్రాయుచు "ప్రపంచముయొక్క స్వాతంత్ర్యమునకు కంకణముకట్టుకొనినట్లు డంబములు పలుకువారు సంస్థానములలో నిర్బంధవిధానమును సహించుటమాత్రమేగాక తమ ఉదాసీనత్వముచే సంస్థానాధిపతులయొక్క నిరంకుశత్వమును పెంపుచేయుచున్నా"రని వ్రాయుచున్నారు. రాజప్రతినిధియంగీకారమువల్ల నే లిండ్లీప్రభువు తన నిరంకుశపరిపాలనమును సాగింపగలుగుచున్నాడనియు, రాజప్రతినిధిరక్షణకు తొలగింపబడుచో యిట్టి సంస్థానాధిపతుల నిరంకుశత్వము బొమ్మరిల్లువలె కూలునననియు సర్దారు చెప్పుచున్నారు. సంఘటనలు సాక్షిచెప్పి బ్రిటిష్ ప్రభుత్వమువారు సంస్థానాధిపతికి హద్దులువేసి ప్రజల స్వాతంత్ర్య పోరాటము నడపుచున్నారు. సంస్థానములలో జరుపదానికి బాధ్యులు బ్రిటిష్ ప్రభుత్వమువారే యని పటేలుగారు చెప్పుచున్నారు. (అ. ప్రె.)

కేరళరాష్ట్ర హిందీప్రచార మహాసభ

అచంట రుక్మిణమ్మగారి అధ్యక్షోపన్యాసము

ట్రివాండ్రం, డిసంబరు 3:—

ఇవాళ ట్రివాండ్రం విక్టోరియా జుబిలీ కొనుహాలులో సమావేశమైన 8-వ కేరళరాష్ట్ర హిందీ ప్రచార మహాసభకు అధ్యక్షురాలగు శ్రీమతి అచంట రుక్మిణమ్మగారు ఏ. ఇ. (మద్రాసు లెజిస్లేటివ్ అసెంబ్లీ డిప్టీస్పీకరు) తమ ఉపన్యాసమందు ఇట్లనిరి:—

దక్షిణభారతదేశములో హిందీప్రచారోద్యమము 20 సంవత్సరములనుండి జరుగుచున్నది. హిందూస్థానీ భాషను తద్వారా స్థిరస్థానమువహించినదని దక్షిణ భారతదేశము సగర్వముగా చెప్పుకొనవచ్చును. కొంత మంది స్వార్థపరులు తీవ్రముగా ఆక్షేపించినా, హిందూస్థానీ స్థిరపడినది. ఈ రాజధాని యొక్క ప్రజాహితి జీవితమునందు ప్రముఖ స్థానము ఆక్రమించినది. ఇదంతా దక్షిణ భారతీ హిందీ ప్రచార సభ, దానికి చెందిన కొంత మంది స్వార్థరహితుల కృషి వల్ల సాగింది. ఆ సభనుండి నేడు హిందీ జ్ఞానము, సభ్యత ప్రకాశించుచున్నవి.

ఏకభాష

ఏక భాషా నిర్మాణ ప్రయత్నము జాతీయోద్యమమునకు ప్రత్యక్షంగా అనుబంధించకపోయినను, దేశాభివృద్ధి కార్యము ప్రతి ఒక్కటియు జాతీయ తత్వము ప్రతిబింబిత మగును. ఏకభాషా నిర్మాణము మన జాతీయ సమరము నందు ఒక అంశము మాత్రమే. హిందీ ప్రచారోద్యమము ముస్లిం విద్యా, సభ్యతా సంబంధమైనది. ముఖ్యముగా సభ్యతా సంబంధమైనది సంస్కృత, ముస్లింసభ్యతలను కలుపుటయే దాని ఉద్దేశమనవచ్చును. ఇది జరిగినచో, హిందువులకు, ముస్లిములకు, సామాన్యమైన సభ్యత స్థాపించుటకు మార్గమేర్పడును. ఇకముందు ఇండియాకు ఒకటేభాష్యతయుండవలెను. దానిని మనము భారతీయసభ్యత అని పిలుస్తాము. హిందూసభ్యత, ముస్లింసభ్యత అని అనుబంధ నామము లివ్వవచ్చును. మనలో మత, సభ్యతా, సాంఘిక విభేదాలున్నా, మనము ఒకేజాతివారము. మనదేశములోని వివిధ మార్గములు వారి మతము, భాష, సంఘము, ఇతర విశేషములు కోలుపోవకనే, విశాల భారతీయైక్యతయందు యథాస్థాన మర్హమించగలవు.

ఒకే రాజకీయవిధానము, ఒకే సామాన్యభాష గల ఒకే భారతజాతిమాత్రమే ఉండగలదు. జాతీయైక్యతకు, బలమునకు భాష ఒకసాధనము. రాజకీయ, ఆర్థికాభివృద్ధి సాధించుకొనుటకు ఒక భాష అవసరము.

సామాన్యాశయములు, సామాన్య ఆదర్శములు, సామాన్యభాష, సామాన్యతత్వము-ఇవి, భారతదేశము ఏకజాతిగా నుండుటకు మనకు మార్గదర్శకముగ నుండవలెను. ప్రజాస్వామ్య నిర్మాణమునకు సామాన్యభాష అత్యావశ్యకము.

ఇటీవల ఇస్లామ్ అందుకుతగిన భాష హిందూస్థానీకన్న వేరేలేదని నిస్సంశయముగా చెప్పవచ్చును. హిందూస్థానియొక్క భాష హిందూస్థానీగాక మరియేదియూ నుండజాలదు. దానికుండే సౌకర్యాలు ఏమనగా ద్రావిడభాషలకది సంబంధముకలది; దాని వ్యాకరణము నిబంధనలు, సులభముగా నున్నవి. దానిని త్వరగా సులభంగా నేర్చుకొనవచ్చును. అందువల్ల ఎందుకు దానికంత ఆక్షేపణ ఉండవలెను? నిర్బంధమొనర్చనిదే మన దేశంలో ఏమీ సాగదు. అందువల్ల మద్రాసుప్రభుత్వము దానిని మొదటి మూడు పాఠములలో నిర్బంధముగా నొనర్చవలసివచ్చెను. హిందీవ్యతిరేక కొందోళన నిజంగా తమిళభాషా ప్రేమతో మాడినదా లేక రాజకీయాందోళనయో ప్రజలలో గ్రహించగలగు. అది కేవలం రాజకీయాందోళన. మన జేశభాషలను పాడుచేసినది ఇంగ్లీషు భాషా నిర్బంధము. హిందీ ప్రచారములో కేరళము అగ్రస్థానము వహిస్తున్నది. మలబారు, తిరువాంకూరులలో ఇంటర్మీడియేటు, బి. ఏ. పరీక్షలకు హిందీ రెండవ భాషగా ఉండుటకు అనుమతింపబడినది. అది కేరళవారి ఉత్సాహాన్ని తెలుపుచున్నది. తిరువాంకూరు మహారాజుగారు హిందీని పోషించుచున్నందులకువారికి మనము కృతజ్ఞులము.

నారాయణరావుగారి కేసు

బర్మా ఎక్సుప్రెస్ పత్రికలో గత జూను జూలై మాసములలో ఆనటపల్లి నారాయణరావు పంతులుగారికి అవమానం కలిగించే వ్యాసాలు రెండు ప్రకటింప బడినందులకు నారాయణరావు పంతులుగారు ఆపత్రిక సంపాదకులయిన యస్. పి. యస్. మణి అయ్యగుగారిపైనను, ముద్రాపకులయిన పి. హెచ్. డేవిడ్‌గారి పైనను పరువునష్టపుదావాను తెచ్చారు. ఈకేసు 2 వ అదిషనలు మేజస్ట్రీటుగారి కోర్టులో విచారించారు. సుదీర్ఘ ముద్దాయి తిరుపురు నారాయణరావుగారిని క్షమాపణ కోరుకొనిరి. నారాయణరావుగారు కూడా అందుకు అంగీకరించారు. కేసు ముగిసినది. (ఆంధ్ర మిత్ర)

మహాత్ముని జీవితంలోనే సంపూర్ణ స్వాతంత్ర్యం

(*)

శ్రీ ప్రకాశం పంతులుగారు కడపజిల్లాబోర్డుపై జాతీయపతాకమును ప్రతిష్ఠించుట

శ్రీ గాంధిమహాత్ముని చిత్రపటమును బహిరంగపరచుట

(ఆంధ్రపత్రికా విలేఖరి)

కడప, నవంబరు 30:—

"గాంధిగారి జీవితమంతయు మహితోపేతమై దేశసేవకు ధారబోసిన పవిత్రజీవి. ఆతని ఆత్మపరిశుద్ధియు, ఋషివంటి నడవడిక వందలకొలది జేరియుల దేశసేవకై ఆకర్షించినది. అనేకులు కౌటుంబికములకు వెళ్లిరి. బాటిచెట్టులకు గురియైరి. అనేకసుఖ త్యాగముల నొనర్చిరి; మరణించిరి. భారతదేశ రాజకీయములలో శ్రీ గాంధిగారు దౌర్జన్యరాహిత్యమును, అహింసను ప్రవేశపెట్టి పరబలమునకన్నను ఆత్మబలము ఎన్నియో అంతలు హెచ్చని ప్రపంచమునకు చాటిరి. శ్రీ గాంధిమహాత్ముని జీవితకాలములోనే కాంగ్రెసు రాష్ట్రీయ స్వాతంత్ర్యమును సంపాదింపగలిగెను. ఆయనచే ఎంతకాలములోనీ భారతదేశము తప్పక సంపూర్ణస్వాతంత్ర్యము బడయగలదను భావములను నిన్నటిరాత్రి శ్రీ గాంధిమహాత్ముని చిత్రపటమును జిల్లాబోర్డుభవనములో బహిరంగపరచు సందర్భములో ఆంధ్రకేసరి శ్రీ ప్రకాశంపంతులుగారు వెలిబుచ్చిరి.

జిల్లాబోర్డు భవనమంతియు స్త్రీ పురుషులచే క్రిక్కిరిసియుండెను. ప్రజలెల్లరు చాల ఉత్సాహపూరితులై యుండిరి. జాతీయపతాకమును జిల్లాబోర్డు భవనముపై ప్రతిష్ఠింపవలయుననియు శ్రీ గాంధిగారి చిత్రపటమును సభాభవనములో యుంచవలయుననియు జిల్లాబోర్డుగావించిన తీర్మానము ప్రకారము జిల్లాబోర్డు అధ్యక్షురాలైన శ్రీమతి కె. రామసుబ్బమ్మగారు ఆంధ్రకేసరి ప్రకాశంపంతులుగారిని కోరిరి.

ఆకోరికపై శ్రీ ప్రకాశంపంతులుగారు కరతాళధ్వనులు చెలరేగ జిల్లాబోర్డు భవనముపై జాతీయపతాకమును ప్రతిష్ఠించి, జిల్లాబోర్డు భవనములో యుండిన శ్రీ గాంధిగారి ఛాయాపటమును జయ జయ శబ్దములు చెలరేగ బహిరంగపరచెను డాక్టరు సుబ్బరాయన్ గారు మంత్రిపదవిలోనుండి నెల్లూరు జిల్లాబోర్డుపై ప్రతిష్ఠించిన జాతీయపతాకమును జిల్లా కలెక్టరుగారు తొలగించిన సంగతియు, అలహాబాదు విశ్వవిద్యాలయ భవనముపై జాతీయపతాకమున్నదను కారణముచే, విశ్వవిద్యాలయ చాన్సలరుగారు స్నాతకపదకు అధ్యక్షత వహించి, స్నాతకోపన్యాసము గావించులకు నిరాకరించిన విషయమున్ను, బాగపూరు జాతీయపతాక సత్యాగ్రహ ఉద్యమ సంగ్రహమును దెలిపిన తర్వాత శ్రీ గాంధిగారు ఈదినం ఈభవనముపై ప్రతిష్ఠించిన జాతీయపతాకము ఏకారణముచేత పైనను తొలగింపకుండ యుండునటుల జిల్లాబోర్డు సభ్యులు బాధ్యతవహింపవలె నని శ్రీ ప్రకాశంపంతులు గారు తెలిపిరి.

శ్రీ గాంధిగారి జీవితములోని కొన్ని ముఖ్యఘట్టములను, కాంగ్రెసు చరిత్రలోని కొన్ని ముఖ్యఘట్టములను తెలిపిన తర్వాత "భారతచరిత్రలో శ్రీ గాంధిమహాత్ముని నామము భారతదేశస్వాతంత్ర్య ప్రదాతలని స్వర్ణాక్షరములతో లిఖింపబడునని చెప్పిరి. ఈరాజధాని కంటికిని జిల్లాబోర్డు అధ్యక్షులలో మొట్టమొదటి స్త్రీ అధ్యక్షురాలైన శ్రీమతి రామసుబ్బమ్మగారు జాతీయ విషయములలో జిల్లాబోర్డు సభ్యులకు మార్గదర్శిగాయున్నదని ఆమెను అభినందించిరి.

రాష్ట్రీయపరిపాలన—బ్రిటిషుజోక్యం

"బ్రిటిషువారు యుద్ధమునకు ప్రకటించిన క్షణమునుండియే, ఇంగ్లాండులోను, ఇండియాలోను ఉన్న అధికారులలో ఎవ్వరు రాష్ట్రీయమంత్రులనుండి వారి అధికారమును గ్రహించెదరా అను యాతనపడ హెచ్చెను. కాంగ్రెసుమంత్రివర్గములవారు వారి అజ్ఞలను వారి ఇష్టానుసారముగా నెరవేర్చెదరని వారికి తెలియును. రాష్ట్రీయప్రభుత్వము క్రింద కొంత అధికారము ప్రజలకు మార్చబడియున్నది. ప్రజలు వారిప్రతినిధులను ఎన్నుకొనగా వారు ప్రభుత్వమును ఏర్పరచిరి. కొన్ని అసాధారణమైన సెక్షనులను ప్రయోగించుట లేదని గవర్నరులు హామీల నొసంగియుండియు, వారు సాధారణ రాష్ట్రీయప్రభుత్వము సాగుటలో ప్రవేశము కల్పించుకొనియున్నారు."

బ్రిటిషువారికి హెచ్చరిక

"ఇండియా రాజ్యాంగవిధానమునకు ఒక సవరణ తీర్మానము పార్లమెంటులో రెండుతొలుజులలోనికి ఆమోదింపబడెను. కంటనే ఇండియాలో ఇండియా డిఫెన్సుబిల్లు ప్రవేశపెట్టబడెను. తమయొక్క ప్రతీకారమును సూచించుటకై కాంగ్రెసు పక్షమునకు చేరిన భారతజాతిసభ్యులు హౌసుసభలను బహిష్కరించియున్న తరుణములో ఆబిల్లు హౌసువారు చేయబడెను. ఇండియాదేశము బ్రిటనీకి శత్రుదేశముగా భారతదేశవాసులలో సంప్రదింపకనే ప్రకటింపబడెను. ఇటువంటి కార్యములు యుద్ధ దేశములకుగాని, ఎక్సిజాక్షికాదేశములకుగాని బ్రిటిషువారు గావించియుండిరా అంటనే ఆదేశప్రజలు ప్రతిఘటించెడివారు అయితే హిందూదేశవాసులకన్నను బొర్లస్వరాహిత్యము. అహింసా వ్రతములు ధీరుగాగల వ్యక్తి హస్తములోయున్నది. కాబట్టి ఆ వ్యక్తిజీవితకాలములోనే బ్రిటిషు అధికారులు ఇండియాలో పబ్బతి పడకపోయినచో వారు ఒక గొప్ప అమూల్యమగు అవకాశమును గోల్పోయిరి వారయ్యెదరని నేను బ్రిటిషు అధికారులను హెచ్చరించుచున్నాను."

ఇండియా రాజ్యాంగ చట్ట సవరణయున్ను ఇండియా డిఫెన్సు చట్టమున్ను భారతదేశములో గల ప్రజల స్వాతంత్ర్యం నెల్లదోచివేసినవి. బ్రిటిషు పార్లమెంటుకుగాని లేక ఇండియా ప్రభుత్వమునకుగాని పై చట్టములు చేయుటకు అధికారము లేదు. ఇండియా రాజ్యాంగ చట్టములోని 93 సెక్షను ప్రకారము గవర్నరులు రాష్ట్రీయ ప్రభుత్వమును తీసుకొనుట అశాస్త్రీయము. ఒక వైపువారు రాష్ట్రీయ పరిపాలన జయప్రదమైనదని ప్రకటించిరి. మఱియొక వైపు 93 సెక్షను క్రింద అధికారమును స్వీకరించిరి. రాష్ట్రీయ పరిపాలనను కొనసాగుచున్న సమయములో, మంత్రివర్గమువారు శాసనసభలను తమ కనుకూలముగా వెంటకొనిపోవాలక పోయినప్పుడు కాని లేక విశ్వాసరాహిత్య తీర్మానములు మంత్రివర్గమువారిపై ఆమోదింపబడి ఇతర పార్టీవారు ప్రభుత్వమును నడుపుటకురాని పక్షములోనే 93 సెక్షను ప్రకారము గవర్నరుగారు రాష్ట్రీయ ప్రభుత్వమును స్వీకరింపవచ్చును. 160 మంది సభ్యుల కల ఒక పెద్దపార్టీ ఈరాష్ట్రములో యున్నది. వారెల్లరు ఇంకను శాసనసభ్యులుగనే యున్నారు. వారు ప్రజలచే ఎన్నుకొనబడినవారు. ఇట్టి పరిస్థితులలో గవర్నరుగారు ప్రజాప్రతినిధుల ఆమోదము లేక ఏరీతిగా పరిపాలనము సాగింపవచ్చును. కాని దీనిని పట్టియావ బ్రిటిషు ప్రభుత్వమువారు వారు ఒక చేతితో నిర్మించిన దానిని మరియొక చేతితో నిర్మూలము చేయుచున్నారు."

"మంత్రులు రాజీనామాల యిచ్చుటతో సహాయనిరాకరణోద్యమము ప్రారంభింపబడినది. కారాగృహముల ప్రవేశించుటకై వర్కింగ్ కమిటీ ఉత్తరువులై వేచియున్నారు. అనేక మంది యువకులు, వృద్ధులు, స్త్రీలు, పురుషులు కారాగృహములకు వెళ్లుటకు ముందుకు వచ్చుచున్నారు. దేశములో ఉత్సాహము దినదినమునకు హెచ్చుచున్నది. చేసు మంత్రిగా యున్నపుడు ఏ దినమున కాదినమే నామంత్రిపదవిని భావించుచుంటిని."

గత 27 నెలలకాలములో కాంగ్రెసు మంత్రివర్గమువారు ప్రజాహితకరమగు కార్యములను శీఘ్రముగా చేయజాలక పోతిమని శ్రీ ప్రకాశముగారు చెప్పిరి. జమీందారీ బిల్లు, గ్రామ పంచాయితీబిల్లు, మరి ఇతరబిల్లులు, ఒక్క నెల గడువు ఉండినచో శాసనరూపము దాల్చియుండెడివి. అయినను ప్రజలు చింతింప అవసరములేదు. ఈమూడు ప్రభుత్వమును ఏర్పరచుకొనవలసి వచ్చినప్పుడు జరూరుగా కావలసిన బిల్లులన్నియు ఒక నెల లేక రెండునెలల కాలములోనే ప్రవేశపెట్టెదమని ఖండితముగా వాగ్దానము గావించువారికే మీరు ఎన్నుకొనవచ్చును.

"వారు సంపూర్ణస్వేచ్ఛ యుండినచో నాశక్తికొలది ప్రయత్నించి, అవసరమగు బిల్లులన్నిటిని అచిరకాలములోనే శాసనము లగునరీతి చేయుండెడివారను. నాకు ఇంక 9 మంది ఇతర మంత్రులను జతపఱచినచుట్టు నా కోరికలు సాగలేదు. దీనికిని రాజు సెక్రిటరేటు సహకారము సలుపలేదు

అవతల గ్రామములను స్వతంత్రస్వయంపోషక సంఘములుగా నొనర్చు విధానము, అవసరమునూర్చి నెప్పినతర్వాత, జిల్లాబోర్డు అధ్యక్షురాలిని, జిల్లాకాంగ్రెసు అధ్యక్షుని-తాటిపత్రి ఖద్దరు వస్త్రాలయములో నిలువయుండిన ఖద్దరును విక్రయించు మార్గములు సన్నేషించుట ధర్మమని ప్రకాశం పంతులుగారు నుడివిరి.

బ్రిటిషుప్రభుత్వమై ఖరిని ఖండించుట

కడప, నవంబరు 30:—

"బ్రిటిషు ప్రభుత్వమువారిని యుద్ధాశయములను గుఱించి అందు ముఖ్యముగా భారతదేశమునకు సంబంధించినంతవఱకు ప్రకటింపవలయునని మాత్రమే తీర్మానములో కాంగ్రెసు ప్రారంభించుటగాని అవకాశములేక మంత్రివర్గమువారు రాజీనామాల నివ్వవలసిన పరిస్థితి లేర్పడినది. "ప్రస్తుతము ప్రజాప్రభుత్వము లేనందుచే ఆనినేద కను వార్తాపత్రికలద్వారా సంపాదింపవలయుననికోరుటకు కూడ వీలులేకయున్నది. యుద్ధమను మిషపై ప్రభుత్వమువారు ప్రజలకేమునకై చేయవలసిన కార్యములను ఆపుచేయుచున్నారు. తుంగభద్రాప్రాజక్టును, కసుమద్వతీ ప్రాజక్టును ప్రారంభించుటకు యుద్ధము ఏవిధముగా ఆటంకపఱచగలదు? ఈ దేశప్రజలకు, గూడు, గుడ్డ కలిగించి క్షామబాధనుండి రక్షించుటకును యుద్ధమునకును ఏమి సంబంధము" అని ప్రశ్నించిరి.

స్వాతంత్ర్యోద్యమమును సాధించుటకు మహాస్మశాన నాయకత్వమున ప్రజలందఱ లేకముఖముగ నడుచుట అవసరమని తెలుపుచు, అందుకు హిందూ మహమ్మదీయ సభ్యులు కొరకును నిర్మాణ కార్యక్రమము ననుసరింపవలెనని హెచ్చరించిరి.

క్షయరోగనివారణము

రాజప్రతినిధిప్రభ్వి క్రొత్త ఆసుపత్రి తెరుచుట

లాహోరు, డిసెంబరు 1:—

రాయబహదూర్ సుజార్‌మల్ గారి ధనముచే నిర్మింపబడిన క్షయరోగ ఆసుపత్రి నొకదానిని నేడు లిన్‌లిత్గో ప్రభ్వి అమృతసరమునందు తెరిచెను.

ప్రభ్వినిధినయను ప్రారంభింప వలసినదని కోరుచు తామక్షయవ్యాధికి గురియయ్యెననియు, వ్యాధినయము కాగానే తనతోడినూవులఉపయోగమునకై భగవత్కైంకర్యముగా తానొక ఆసుపత్రి కట్టింప దలచెననియు రాయబహద్దూర్ సుజార్‌మలుగారు చెప్పిరి ఆమృతసరు పట్టణవాసులకు మరియొక క్షయరోగ నివారణాలయమునకై క్రొత్తగా తాను 40 వేలరూపాయలిచ్చుచున్నట్లు ఆయన ప్రకటించెను. తనధనముచే కట్టబడిన ఆసుపత్రులు ప్రజలకు ఉపయోగకరముగానుండు గాకయని ఆయనకోరెను.

విద్యామంత్రి

విద్యామంత్రి మియా అజ్దుల్ హయీగారు రాజప్రతినిధి ప్రభ్వినీ ఆహ్వానించెను. భవనములను తెరువవలసినదని ప్రార్థించుచు పంజాబు ప్రభుత్వమువారు క్షయరోగ నివారణకు చేయుచున్న ప్రయత్నములను వివరించిరి.

ప్రభ్వి ఉపన్యాసము

రాజప్రతినిధి ప్రభ్వి భవనమును ప్రారంభించుచు క్షయరోగ నివారణమును గావించుటకు తాను చేయుచుండిన ప్రయత్నములు ఫలప్రదమగుచున్నందుకు కడుంగడు సంతసించెను. క్షయరోగము భారతదేశమునకు ప్రబలశత్రువని ఆమె చెప్పెను. ఈ శత్రువును నిర్మూలించుటకు రాయబహద్దూరను సుజార్‌మల్లువంటి దాతలు గుండుకు వచ్చుచుండుట చాల సంతోషింపదగిన విషయము. ఈ భవనమునకు 50 వేలును, మరియొక ఆసుపత్రికి 40 వేలును వాగ్దానముచేసిన సుజార్‌మల్లుగారిని ఆమె వేనోళ్ల కొనియాడెను.

ఈ ఆసుపత్రి బాగాగా నిర్మింపబడెను. క్షయరోగమును నిర్మూలము గావింపవలసినచో జనసమ్మర్దగుణల ప్రదేశమున మరియొక చికిత్సాలయము అవసరము. రాయ్‌బహదూర్ లాభచందుగారి దాతృత్వముచే నిట్టి ఆసుపత్రి నిర్మించు విషయమై నిర్ణయము గావింపబడెనని ఆమె చెప్పెను. దీనికి ఎక్సుకే పరికరములు కావలెననియు, మరి యెవ్వరైనను దానికి దానము చేయుదనుదురనియు ఆమె చెప్పెను.

ప్రజాహిత సంస్థలన్నియు కలిసి ప్రయత్నించినగాని క్షయరోగము నిర్మూలము కాదని ఆమె చెప్పెను. దిల్లీలోని సెంటర్లు, ప్రైవేటు డాక్టర్లు హెల్తు ఆఫీసర్లు, ప్రజాహితసంస్థలు కలిసి ఈ రోగనివారణకు పూనుకొనవలెను. ఒక సంస్థకు మరియొక సంస్థకు స్పర్ధ యుండరాదు. ప్రజలు సుఖమే తమ సేవకు ఫలితముగా వారు తలపవలెను.

సార్వభౌముని నిధికై ద్రవ్య మొసంగవలెనని తాను కోరగా, పంజాబు ప్రజలు ఉదారముగా ద్రవ్యమొసంగినందుకు ఆమె కృతజ్ఞత దెలిపెను. క్షయనిర్మూలనకై పంజాబు అన్నిరాష్ట్రముల కంటె ముందంజవేయుట సంతోష ప్రదమని ఆమె చెప్పెను. (ఆ. ప్రె.)

శ్రీ డాక్టరు అరండేలుగారి 62-వ వర్ధంతి

మదనపలి, డిశంబరు 1:—

స్థానిక దివ్యజ్ఞానసభా పాఠశాలలు నేటిదినము వసంతోత్సవంలో డాక్టరు అరండేలుగారి జన్మదినోత్సవమును ఉపాధ్యాయులు దినోత్సవముగ కడుంగడు జయప్రదముగను, ఉత్సాహముతోను జరిపారు. కార్యక్రమము ఉదయము 6 ఘంటలకు శ్రీమతులు కమలాబాయి త్రిలోకీకరగు, లక్ష్మీసుగుణమూర్తి, కమిశ్వపతిగార్లు మొక్కలను పూడ్చుటతో ప్రారంభమాయెను.

బహిరంగసభకు శ్రీమతి కమిశ్వపతిగారు అధ్యక్షత వహించారు. శ్రీ సి. యస్. త్రిలోకీకరుగారు కళాశాలతరఫునను, శ్రీ ఆర్. రామనందరావుగారు పాఠశాల తరఫునను, ఆర్. శేషగిరిరావుగారు, కళాశాల మాజీమెంటు తరఫునను, శ్రీ ఏ నంజుండప్పగారు పాఠశాల మాజీ మెంటు తరఫునను, శ్రీ ఆర్ కృష్ణశాస్త్రి (పంచాయతీబోర్డు ఉపాధ్యక్షులు) మదనపల్లి పౌరుల తరఫునను, ప్రొఫసరు ఇ. యస్. సుబ్రహ్మణ్యంగారు మదనపల్లి దివ్యజ్ఞాన సమాజము తరఫునను, శ్రీ ఆర్. దేవరాజరెడ్డిగారు యువక దివ్యజ్ఞానుల తరఫునను, శ్రీమతి పి. సరస్వతి కళాశాల విద్యార్థినుల తరఫునను, ఉపన్యసించగా, డాక్టరు అరండేలుగారిజీవితమునుగూర్చి ముచ్చటించగా, వారు భారతదేశమునకై చేసినసేవ అద్వితీయమని తెల్పుచు ఆతిథిగణములు కడుంగడు ప్రశంసించారు. (స్వ. వి)

భీమవరంవద్ద మరిరెండు దారుణ హత్యలు

ఈటెలు బల్లెములు ఉపయోగింపబడుట

(స్వకీయవిలేఖరి)

భీమవరం, డిసెంబరు 2:—

కొణితివాడ నివాసి నరసన్నపాలెంలో నరు వారంరాత్రి సుమారు 8-30 గంటలకు మల్లుల గంగన్న నరసన్న, తాతయ్య, కుక్కల కనకం అను వారలు భోజనమునుండి తిరిగి వచ్చుచుండగా బోగి రాముడు బొంకు పాటెయ్య ఇంకా మరి అయిదుగురు కత్తులు, బల్లెములు కర్రలతో ఎదురు వచ్చి తాతయ్య వగైరాలను తిట్టగా ఎందుకు తిట్టెదరని వీరు అడుగగా, రాముడువగైరా పార్టీవారు ఎదురుపార్టీవారి కర్రల్లో కారము జల్లి బల్లెములతో పొడువగా మల్లుల తాతయ్య పడి వెంటనే చచ్చిపోయినాడు అనిన్ని నర్సన్న పేసులు బయటకువచ్చి పడిపోయి రాత్రి 10 గంటల సమయంలో కొణితివాడ ఆస్పత్రిలో చనిపోయినాడనిన్ని, గంగన్న కనకం యింకా మరి కొందరికి బల్లెపుపోట్లలన గాయములు తగిలినవనిన్ని గ్రామమునకు దురిపోర్టు రాగా వెంటనే కోణితివాడ గ్రామమునకు ఆ స్థలమునకు వెళ్లి శవములపైని కాసులా పెట్టి పోలీసువారికి రిపోర్టు చేసినారు. సర్కిల్ యిన్‌స్పెక్టరు వి. వెంకటేశ్వరరావుగారు నిన్న వుదయం కొణితివాడవెళ్లి శవములపైని ఇన్‌క్వెస్టుచేసి పోస్టుమార్టం నిమిత్తము భీమవరం పంపినారు. ముద్దాయిలైన బోగి రాముడు బొంకు పాటెయ్య ఇంకా మరి ఏడుగురను అరెస్టుచేసి ఈ రోజున భీమవరం సంపగా శ్రీ కె. వి. నరసింహారావు పంతులుగారు (సబ్ మేజస్ట్రేటుగారు) రిమాండు యిచ్చినారు. శవములపైని కె. వల్లభరావుగారు పోస్టుమార్టం జరిపినారు ఈ తాలూకాలో ఈ సంవత్సరం ఫిబ్రవరి నెల లగాయతు యిప్పటికి దారుణకృత్యములవలన 10 మంది కూనీ కాబడిరని తెలియవచ్చుటకు చాల విచారించుచున్నాను.

బందరు పురపాలకసంఘం

వినోదములపన్నును ముదరాగోరుట

(స్వకీయవిలేఖరి)

బందరు, డిసెంబరు 1:—

బందరు మునిసిపల్ కౌన్సిలువారి సాధారణ సభ నిన్న సాయంకాలము కౌన్సిలు హాలునందు వైసువైరుమన్ గారైన శ్రీ వి. యం. ఫీనరాజుగారి అధ్యక్షతను జరిగెను

ఎంటరుటైనుమెంటు పన్నును మునిసిపాలిటీవారు వసూలుచేయు మొత్తమును ప్రభుత్వమువారు తీసుకొనక, యీ మునిసిపాలిటీ ఆదికముగా వెనుకబడియుండినది గాన ఆ రాబడిని మునిసిపాలిటీకి ఒసగవలెనని శ్రీ పి. లక్ష్మీపతి శాస్త్రిగారు తెచ్చిన ప్రతిపాదనను సభవారు ఆమోదించిరి.

మునిసిపాలిటీవారిచే నియమింపబడిన తిష్కర కమీటీలు గల పాకీ, యానాది మొదలగు వారికు కాబూలీలబద్ధ ఎక్కువ రేట్ల వడ్డీలకు ఋణములు చేసి ప్రతిమాసమును వారికి వచ్చు జీతములలో చాలాభాగము ఋణములకుగాను వడ్డీక్రింద యిచ్చుట తటస్థించుట కల్గుచున్నదనియు, అందువల్ల యీ స్వల్పజీతగాళ్లకు జీవనము జరుగుట దుర్లభముగా నుండుటయేగాక, యీ కాబూలీలు యమకింకరులవలె బాధించుచుండుట కల్గుచున్నది గాన, ఒక కమిటీని అప్పాయింటుచేసి వీరిని కాబూలీలబారినుండి తప్పించుటకు మార్గముల అన్వేషించి తగు సహాయము చేయగలెనని శ్రీ భోగరాజు వెంకటరత్నంగారు తెచ్చిన ప్రతిపాదనను సభవారు అంగీకరించుచూ, ఒక సబుకమిటీని ఏర్పాటు చేసిరి.

కుక్కలచంపుట

శ్రీ చిలంకుర్తి అప్పారావుగారు మునిసిపాలిటీవారు కుక్కలనుపట్టి చంపువిధానమును ఖండించుచూ పబ్లికు వీధులలోని కుక్కలను కొట్టుటవల్ల రక్తముచింది కుక్కలుచచ్చుటయు ఇట్టి అమానుషపు పనులుజరుగుచుండగా మునిసిపలు అధికారులెవరూ కుక్కలనుపట్టువపుడు లేకుండుటచేతనూ సంభవించుటయేగాక, పోలుడిపార్టుమెంటువారు తమయొక్క ఉద్యోగములోని విధులను సరిగా నెరవేర్చక కూలీలకు ఒప్పగించేయుట విరుద్ధముగాయున్నదనియు కుక్కలు జీవములతో పట్టుకొని పట్టణమునుండి తీసుకొనిపోయి చంపుట జరుగుటలేదని చెప్పిరి. ఈ విషయము రివరెండు జె. ముత్యాలుగారుకూడ బలపరచిరి. మునిసిపల్ హెల్తు ఆఫీసరుగారును యిట్టి దారుణపుపని జరుగకుండ జాగ్రతపెట్టెదనని జవాబిచ్చిరి.

సామాన్య వ్యవహారములకు సంబంధించి అయిటమలను చాలావాటిని విచారణచేసి తీర్మానములు చేసినపిదప సభ ముగిసెను.

శ్రీ పెడన పంచాయితీ బోర్డు

బందరు, డిశంబరు 1:—

పెడన పంచాయితీ బోర్డులో 11-వ వార్డులో ఎన్నికలు జరుపబడెను. శ్రీ కొడుగు రామయ్యగారు గెల్చిరి. (స్వ. వి)

మోటారు ఎద్దుబండిని ఢీకొనుట

కాకినాడ, డిసెంబరు 1:—

ఈరోజు ఉదయము కాకినాడ కాలేజి సమీపమున మెయిన్‌రోడ్డుమీద ఒక మోటారుకారు ఎద్దుబండిని ఢీకొనెను. ఎద్దుబండిలో కూర్చున్న రిటైర్డు డిప్యూటీ కలెక్టరు వింజమూరి పెంకన్న పంతులుగారికి తీవ్రమైన గాయములు తగిలెను. వెంటనే జనరలు ఆస్పత్రికి కొంపోబడిరి. (స్వ. వి.)

జర్మనీలో భారతీయఖైదీలు

చలిబట్టలు అందజేయుటకు నిరోధములు

బ్రిటిషువారు అమెరికాసహాయం కోరుట

దిల్లీ, డిశంబరు 2:—

జర్మనీలో బ్రిమెనుహార్బరునందు ఆర్జ్జనియందు భారతీయ నావికులకు (లస్కరులు) చలిరుక్కులు అత్యావశ్యకరంగా ఉన్నవి. వాటిని సిద్ధంచేసి వారందరికి పంచుటకు సిద్ధంగా ఉన్నను, హాలెండులో నున్న జర్మనీ రాయబారి వాటిని పరాపరి సెదర్లెండ్సు-అమెరికా లైనులో జర్మనీ పంపుటకు వీలులేదు. జినీవామీదుగా పంపవలెనని ఆటంకపరచెను. బ్రిటిషు విదేశమంత్రి కార్యాలయంవారు అమెరికా అధికారులకు తెలియజేసి, వస్త్రములు త్వరగ అందజేసే యేర్పాటు చేయుగోరుచున్నారు. (ఆ. ప్రె.)

కాకినాడ నిర్బంధములకు అనమ్మతి

కాకినాడ, డిసెంబరు 1:—

ఆంధ్రరాష్ట్ర విద్యార్థిసంఘ కార్యదర్శి పాలెపు సత్యనారాయణశర్మగారికి జారీ చేసిన నోటీసుక్రింద ఒక సంవత్సరం విడిచియిరు విధింపబడినందుకుగాను అనమ్మతి తెలియజేయుచు కాకినాడ విద్యార్థుల పెద్ద బహిరంగపు టుత్సవము జాతీయపతాకములతోను, విద్యార్థిపతాకములతోను నగర ముఖ్యవీధులగుండ జరిపిరి. బ్రహ్మోత్సవసమందిరముద్దర సభచేసి పి. ఎస్. శర్మగారి విడుదల కోరుచు తీర్మానించిరి.

కాకినాడ లేబరు నాయకులు కాంగ్రెసు సోషలిస్టులు అయిన కె. వి. కె. రావు, ఎం. వి. వీరయ్యగార్లకు క్రి. ప్రా. కోడు 108 సెక్షను క్రింద ఒక సంవత్సరము విడిచియిరు విధించినందున తమ అసమ్మతి తెలియజేయుచు కార్మికులు ఎర్రజెండాలతో ఊరేగిరి. టవున్ హాలులో డా॥ చెలికాని రామారావుగారి యధ్యక్షతక్రింద సభ జరిపి లేబరువాయకులను విడుదలచేయవలసినదని కోరుచు తీర్మానముగావించిరి. (స్వ. వి.)

ఆకిరిపల్లి

నవంబరు 30:—

శ్రీ కోథనాచల పలనమందిర సప్తమ వార్షికోత్సవము శ్రీయుత దుగ్గిరాల బలరామకృష్ణయ్య చౌదరిగారి అధ్యక్షతను యీనాల 28 వ తేది ఆదివారం జరుపబడగలదు. శ్రీయుత దర్శక సూర్యప్రకాశరావుగారు ప్రేమను గురించిన్నీ, శ్రీ దేవులపల్లి విశ్వనాథంగారు గ్రంథాలను, ప్రజాసేవలనుగురించిన్నీ, పులిపాక వెంకటరామారావుగారు గ్రంథాలయ ఆవశ్యకతను గురించిన్నీ ఉపన్యసించిరి. (స్వ. వి.)

రాజమహేంద్రవర పురపాలక సరిఘము

రాజమహేంద్రవరం, డిసెంబరు 1:—

నిన్న సాయంకాలము మ్యూజియము హాలులో బ్రావిన్సు లిగరాజుగారి అధ్యక్షతను స్థానిక మునిసిపల్ సంఘసభ జరిగెను. 1940 41 ఎలిమెంటరీ ఎడ్యుకేషను బడ్జెట్టును, 1939-40 రివైజ్డు బడ్జెట్టును సభవారు ఆమోదించిరి. పట్టిక్కు హెల్తుసిబ్బందిని నియమించుటకు మునిసిపలు అప్పాయింటుమెంటు కమిటీకి అధికారము లేదని తెల్పుచువచ్చిన గవర్నమెంటు ఆర్డరుపై సభవారు తమ అసమ్మతిని తెల్పిరి. పట్టణములోని కొన్ని సందులను వీధులను వెడల్పుచేయుటకుగాను సభవారు కొన్ని స్థలములను ఎన్నుకొనియు చేయుటకు తీర్మానించిరి.

ఇన్నీసుపేట హైటుస్కూలును పూనిచేయుట విషయమునుగురించి ఆలోచించుటకును 1938-39 పరిపాలనా నివేదికపై కలెక్టరుగారి రిమార్కులనుగురించి ఆలోచించుటకును స్పెషల్ మీటింగుకూడ జరిగెను. ఇన్నీసుపేట హైటుస్కూలును ఎత్తివేయుటకు సభవారు తీర్మానించిరి. కలెక్టరుగారి రిమార్కులలో తప్పులు పట్టుటకే ఎక్కువ ప్రాముఖ్యం యివ్వబడెనని యా కౌన్సిలువారు పౌరులమన్ననలను గోల్పోవుదనియు తీర్మానించిరి. (స్వ. వి.)

సాలెతోట నేతవారి కష్టములు

ప్రొద్దుటూరు, డిసెంబరు 1:—

కడప జిల్లాకలెక్టరు శ్రీ టి. శివశంకరన్ గారు ఇన్పుట సబ్సిడీ యీయదు ఇచ్చుటకు నేతవారిని బిలిపించి వారి యిబ్బందులు విచారించిరి. ఇటీవల సావుకారులు వారి కివ్వవలసిన తగ్గించినందున వారికి కూలీ గిట్టుటలేదనియు యిబ్బందులు కష్టపడినను వారికడుపు నిండుట లేదనియు విన్నవించిరి. కలెక్టరుగారు కష్టములను విని వీరిచేసిన వస్త్రములు తగ్గించినందులకు కారణములు వడిగెకి వారు నంసలధరలు, నూలుధరలు పెరిగినందున, మార్కెట్టులో వస్త్రములగిరాకి లేదనియు, వారి ధరలు తక్కువకష్టము గలుగునియు, వారికి సామాన్యలాభముకంటె ఎక్కువలాభములు లేవనియు విన్నవించిరి. కలెక్టరు వారి స్టేటుమెంటు వ్రాసుకొని తగు సహాయము చేయుదునని చెప్పిరి. (స్వ. వి.)

హిందువులను ఏకముచేయు ఉద్యమము

బెంగాలు హిందువులకు విజ్ఞాపనము

కలకత్తా, డిసెంబరు 2:—

హిందువులను ఏకముచేయు ఉద్యమమునకు చేరుకొనవలసినయు, కలకత్తాలో జరుగనున్న అ. భా. హిందూమహాసభకు జయప్రదముగా జరుపవలసినదనియు నేడు అల్బర్టుహాలులో జరిగిన మహాసభయందు బెంగాలీ హిందువులకు విజ్ఞాపన గావింపబడెను. రాష్ట్రీయ హిందూ సభాధ్యక్షులగు సర్ మన్మథనాథ ముఖర్జీగారు అధ్యక్షతవహించిరి. హిందూసభ మత సంస్థకాదనియు, మత సంకుచిత్వమును హిందువుల ప్రకృతిలోనే లేదనియుహిందూ ఉద్యమము జాతీయమైనదనియు ఉపన్యాసపలు చెప్పిరి. హిందువుల హక్కులను రక్షించుటకై హిందువులను ఏకముచేయుటమాత్రము సభయొక్క యుద్దేశ్యమని వారు చెప్పిరి.

రాజోవు మార్చిలో కలకత్తా కాన్పరెన్సును వారు అధ్యర్థులను నిలిచెదమని సభ్యులకు చెప్పిరి. ఇప్పుడు హిందువుల ప్రతినిధులు కాన్పరెన్సులో చేయుచున్న పని హిందూమహాజనులకు సంతృప్తికరముగా లేదని వారు చెప్పిరి. రాజోవు హిందూమహాసభము జరుపుటకు 20 వేలకుపైగా ద్రవ్యము సమకూరెనని ప్రకటింపబడెను (అ. ప్రె.)

కాంగ్రెసువారి కోరికలు

అతిథప్రసాదు జెయినుగారి భావములు

లఖ్నౌ, డిసంబరు 2:—

కాంగ్రెసువారి కోర్కెలను ఇంగ్లండు అంగీకరింపవలసినచో భారతదేశప్రజలు తమకోర్కెలను సాధించుటకు సిద్ధపడవలెనని నేడు మధ్యాహ్నము విశ్వవిద్యాలయములో సుపన్యాసించుచు నిరతిశయప్రసాదు పార్లమెంటరీ కార్యదర్శిగానున్న శ్రీ అతిథప్రసాదు జెయినుగారు చెప్పిరి. బ్రిటిషువారి యుద్ధాశయములను తెలుపవలసినదని కాంగ్రెసువారు కోరుట సమంజసమే యనియు, దీనికి బ్రిటిషుప్రభుత్వమువారొకవంగు ప్రత్యుత్తరముపై ఆంగ్లేయులు ధర్మమునకుగాను యుద్ధము ప్రవేశించిరో, అధర్మమునకుగాను యుద్ధములో ప్రవేశించిరో స్పష్టమగునని ఆయనచెప్పెను. ఐరోపాఖండములో ప్రబలియున్న మూడు సిద్ధాంతములను ఆయన వివరించెను. ఫ్రాంసు ఇంగ్లండు దేశములును, వాని అధిన దేశములును, ప్రజాప్రతినిధి ప్రభుత్వమునందు దృఢనమ్మకము కలిగియుండిరి. జర్మనీ, ఇటలీ నిరంకుశాధికారములుగా నుండెను రష్యా కమ్యూనిస్టుదేశముగా నుండెను. ఈ మూడు సిద్ధాంతములకు సంఘర్షణము ప్రబలెననియు, ఈ కారణముచే యుద్ధము తప్పనిసరియైనదనియు ఆయన చెప్పెను. (అ. ప్రె.)

పండిత విశ్వంభర్ త్రిపతిగారిపై కేసు

కోర్టువారికి త్రిపతిగారి దరఖాస్తు

యరవో, డిసెంబరు 2:—

రాజద్రోహమునకును, వివిధతరగతులవారికిని ద్వేషము కలిగించినందులకును పండిత విశ్వంభర దయాళు త్రిపతి ఎమ్. ఎల్. ఏ. గారిపై నేరము నారోపింపబడియుండెను. వీరి కేసు దయనోల్లా మేజిస్ట్రేటు యెదుట విచారణకు వచ్చెను. ఈ కేసు నుండి మరియొక జిల్లాకు కేసును మ

Advertise in Andhra Patrika,
The Premier Telugu Daily,
& increase Your Sales.

ఆంధ్రపత్రిక

1939 సం॥ డిశంబరు 3 తేది ఆదివారము

ఆంధ్రపత్రికలో
మీ ప్రకటనలను ప్రచురించి
వ్యాపారమును వెంపొందించుకొనుడు.

స్వరాజ్యము సాధించుటకు స్త్రీలకుగల గొప్ప అవకాశము

హరిజనపత్రికలో మహాత్మునివ్యాసము

స్త్రీలు మూర్తీభవించిన అహింసా, త్యాగ దేవతలు

బొంబాయి, డిశంబరు 2:—

"స్త్రీల ద్వారా స్వరాజ్యము సంపాదించుట" అను శీర్షిక క్రింద హరిజన పత్రికలో గాంధి మహాత్ముడు క్రింది వ్యాసము వ్రాయుచున్నాడు :—

నూలు వడికిన గాని కాంగ్రెస్ సంఘము ప్రాతర్గుణీపం బడదని వర్కింగు కమిటీవారు నిర్ణయించిరి. గనుక భారత వాసులకు దేశసేవ చేయుటకు మహాత్తరమైన అవకాశము లభించినది. ఉప్పు సత్యాగ్రహ సమయమున అనేక వేల స్త్రీలు వీధులకి వచ్చి పురుషుల తోబాటు తామును దేశసేవ చేయగలమని బుజువు చేసిరి. నుంచెన్నడును స్త్రీలకు లేని గౌరవము నూలు వడుకుటవలన గ్రామ స్త్రీలకు కలిగెను. స్వాతంత్ర్య తత్వమును శ్రేయస్సులను క్రింది స్వతంత్రులనుటకు భారత దేశము శాంతి యుతముగా చేయుచున్న పోరాటమునందు రాట్నా పరిశ్రమకు ప్రధాన స్థానము లభించుట వలన స్త్రీలకు గౌరవము హెచ్చును. నూలు వడుకుట యందు పురుషుల కంటె స్త్రీలకు సహజమగు ఆధిక్యము కలదు.

అనాది నుండియు పురుషులు చేయు పనులకును స్త్రీలు చేయు పనులకును భేదముండెడిది. ఈనాడు అను స్త్రీ పురాతన కాలమున నూలు వడికెను. ఆమె భర్త ఆదాను ఆమె వడికిన నూలును నేసెను. ఈ భేదము ఈనాడు గూడ నున్నది. నూలువడకు పురుషులు అపరూపుగా నున్నారు. 1920-21 సం॥ నందు నూలు వడకవలసినదని పంజాబుప్రజలను నేను కోరగా నూలు వడుకుట స్త్రీయొక్క పనియనియు, తామపని చేయుట నామర్దాయనియు పంజాబువారు చెప్పియుండిరి. ఈ రోజులలో నామర్దా యను కారణమున పురుషులు వడుకుటకు అక్షేపణ చెప్పుట లేదు. సూత్రయజ్ఞమును చేయుచున్న పురుషులు వేలకువేలు కలరు. దేశహితబుద్ధితో పురుషులు నూలువడక నెప్పుడు ప్రారంభించిరో అప్పుడు నూలు వడకుట ఒకశాస్త్రమయ్యెను. మరియు నితరశాస్త్రములలో కొత్త విషయములు కనిపెట్టబడినట్లే దీని విషయమున గూడ అనేక కొత్తవిషయములు కనుగొనబడెను. ఐదు నూలు వడకు పరిశ్రమ ముఖ్యముగా స్త్రీలపనియే యని అనుభవమువలన తెలియుచున్నది ఈ అనుభవమునకు మంచి కారణమున్నదని నేను నమ్ముచున్నాను. నూలువడుకు పని చాల మెల్లగా, నిరాడంబరముగా జరుగవలసిన పని. స్త్రీమూర్తీభవించిన త్యాగదేవత కావున నే ఈ హింసకుటిలమన్నాను. కావునే స్త్రీచేయుపనులు యుద్ధమునకు తోడ్పడునవిగాక శాంతికి తోడ్పడునవి గానుండవలెను. స్త్రీలు యుద్ధములోనికి లాగబడుచుండుట యిక్కాలపు వారికిరక శాంతమార్గమును గౌరవపడదగునుకాదు. హింసాతత్వము స్త్రీల ప్రకృతికి వ్యతిరేకమగుటచే తమ ప్రకృతికి విరుద్ధముగా పనులను చేయుటకు వారంగీకరించరనుట నిస్సంశయము. స్త్రీలను యుద్ధములోనికాకర్షించిన నేరమునకు పురుషుడుగూడ పరితపించగలడు. పురుషులును, స్త్రీలును సమానులు, అని యున్నప్పుడు యీరువురును ఒకేవిధమైన పనిచేయవలెనని అర్థముకాదు. వేటాడుటకుగాని, బళ్లెమునుపయోగించుటకుగాని స్త్రీలకు న్యాయసంబంధముల ప్రతిబంధకములు లేకపోవచ్చును. కాని పురుషునికార్యములను చేయుట స్త్రీకి పదహారుపాళ్ళుగానుండుట సహజము, ఒకరు చేయు బాలని పనులు మరియొకరు చేయుటకు ఈశ్వరుడు పురుషులను స్త్రీలను సృష్టించెను. స్త్రీ పురుషుల అంగనిర్మాణమునం దెంతభేదము కలదో వారుచేయదగిన కార్యములలోగూడ నంతభేదము కలదు.

స్త్రీలు పురుషులు చేయవలసిన పనులు వేరు వేరని బుజువుచేయుట ఈవ్యాసముయొక్క ఉద్దేశ్యముగాదు. నూలువడుకుట తమపని యని భారతదేశమునందలి కోటానుకోట్ల స్త్రీలు తలచుచున్నారనుట తథ్యము. కర్కింగుకమిటీ తీర్మానమువలన నూలువడుకుకు బాధ్యత పురుషులనుండి స్త్రీలకు సంక్రమించుచున్నది. స్త్రీలు తమ ప్రాణిణ్యమును ప్రదర్శించుటకు గొప్ప అవకాశము కలిగినది. నా నేనలో పురుషులకంటె స్త్రీలు యొక్కువగా నుండుట వారికా మోదమునొడగూర్చును. పోరాటము తటస్థించునో పురుషులు హెచ్చుగానున్నప్పటికంటె స్త్రీలు హెచ్చుగా నున్నప్పుడే యొక్కువవిశ్వాసముతో నేనుపోరాటములో ప్రవేశింపగలనుకొను. పురుషుల దౌర్జన్యము నాకు భయము కలిగించును. ఇట్టిదౌర్జన్యము బయలుదేరకుండ స్త్రీలు రక్షగానుందురు.

(అ. ప్రె.)

క్రమశిక్షణ లేకపోతే ఏమీ చేయలేము

జిల్లాబోర్డు సభ్యులకు ప్రకాశంగారి హితవు

చిత్తూరు, డిసెంబరు 1:—

నిన్నటి ప్రొద్దు 9 గంటలకు శ్రీ ప్రకాశం పంతులుగారు శ్రీయుతులు కట్లూరు సుబ్బారావుగారు, బి. ఎస్. మూర్తిగార్లతో కలసి చిత్తూరుకు వచ్చి మునిసిపల్ మునాపరబంగాళాలో బసచేసి యచ్చట సందర్శనమునకై వచ్చిన వారి కెల్లరకిప్పటి పరిస్థితులలో కర్తవ్యాశయము లనగూర్చి బోధించుచుండిరి.

సాయంత్రము కాంగ్రెసు భవనమున సమావేశమై యుండిన జిల్లాబోర్డు సభ్యులకును, తదితర కాంగ్రెసు సభ్యులకున్ను శ్రీ పంతులుగారు శిక్షణ నవసరించి కాంగ్రెసు కార్యనిర్వాహక వర్గమువారి తీర్మానము ప్రకారము మహాత్ముని యాదేశముల నిరసావహించి యిప్పటి పరిస్థితులలో చేయవలసిన ఖద్దరు మున్నగు పరిశ్రమలు, అస్పృశ్యతా నివారణము, హిందూ మహమ్మదీయైక్యత, మొదలగు నిర్మాణ కార్యవిధానములను గూర్చి విపులముగ బోధించుచు యందులకై యుపాయముల గొన్నింటిని వివరించి సూచించిరి.

అప్పట్లో శ్రీ. యల్. సుందరరాజ అయ్యంగారు, కాంగ్రెసు మంత్రుల రాజీనామాలతోనే అసహాయోద్యమము ప్రారంభించ బడినట్లు అర్థమగుచుండ నెందులకు నిర్మాణ విధానములతోపాటు పన్నుల నిరాకరణము మున్నగు కార్యములను సాగింపకూడదు, అను ప్రశ్న నడిగిరి.

అందులకు శ్రీ పంతులుగారు బహిరంగ సభలో బదులిచ్చెదనని తెలిపిరి.

బహిరంగ సభ

తరువాత, కాంగ్రెసు భవన ప్రాకారములో శ్రీ రామకృష్ణరాజుగారి యధ్యక్షతక్రింద జరిగిన బహిరంగ సభలో శ్రీ పంతులుగారు, శ్రీ సుబ్బారావు, శ్రీ మూర్తిగారలు గంభీరముగ నుపన్యసించిరి.

శ్రీ ప్రకాశం పంతులుగారు శ్రీ సుందరరాజ అయ్యంగార్ వారడిగిన ప్రశ్నలకు క్రమశిక్షణ యొక్కటియే జవాబు, అని నిరూపించుచూనట్టి శిక్షణయుండినందునకే పాశ్చాత్య దేశములెంతయు ముందుకువచ్చినవి యనియు, చాలకాలమునుండి యట్టిశిక్షణను గోల్పోయిన మన దేశములో స్వల్పకాలములోనే యా శిక్షణను (డిసిప్లిన్) పుటకుద్ధరించిన అసమాన ప్రతిభాయుతులను గాంధిగారి యాజ్ఞలకు బద్ధులై ప్రవర్తించినవేగాని మోక్షము రాజాలదనియు, నిస్వార్థ నిర్మాణముల జేయుమని చెప్పుచున్న గాంధిగారు రేపు కారాగృహములకేగుదురని చెప్పవచ్చును. అప్పుడు మనమట్లే చేయవలసి వచ్చునని తెలిపిరి.

హిందీవిద్యార్థులకు పట్టములనొసంగుట

నిన్న సాయంకాలము కాంగ్రెస్ కట్టడమున చిత్తూరులో శ్రీ టి కన్నయ్యగారి యాజమాన్యముక్రింద జరుగుచున్న హిందీ ప్రచారమందలి విద్యార్థులకు శ్రీ. టి. ప్రకాశం పంతులుగారు యోగ్యతాపత్రముల నొసంగిరి.

పట్ట విదానానంతరము, శ్రీ పంతులుగారు చిత్తూరులో హిందీపండితులు శ్రీ కన్నయ్యగారి యాధ్వర్యముక్రింద జరుగు హిందీ ప్రచారమునుంగూర్చి చాలవరకు కొనియాడుచు మాట్లాడిరి. (స్వ. వి)

కర్నూలు పురపాలకసంఘం

కర్నూలు, డిశంబరు 1:—

నిన్నటిదినం సాయంత్రం చిత్తరంజన మెమోరియల్ హాలులో పురపాలకసంఘ సమావేశము రా॥ పా॥ జాటూరు రామయ్యశ్రేష్టిగారి అధ్యక్షతను జరిగెను.

ఆ సమయమున ఆంధ్ర విశ్వవిద్యాలయపు రిజిస్ట్రారుగారు ఒకరికెట్టిసీటును యేర్పాటుచేయుటకు గాను కౌన్సిలువారి సంవత్సరమునకు రూ. 360/- కోరగా కౌన్సిలువారు రాబోయే బడ్జెటుమీటింగుకు యీ విషయము వాయిదా వేసిరి. సెయింటు తెరిసా గోషా వైద్యశాలకు రు. 100 విరాళం మంజూరుచేసిరి.

(స్వ. వి.)

గుంటూరు పురపాలక సంఘము

సిబ్బందిపై ఆరోపణల విచారించుట కధికారం

బ్రిటిషువారి కప్పెట్టవలసను ప్రతిపాదన

(స్వకీయవిలేఖిని)

గుంటూరు, డిసెంబరు 1:—

నిన్న సాయంకాలం గుంటూరు పురపాలక సంఘ సాధారణసమావేశము జరిగెను శ్రీయుత తెల్లాకుల జాలయ్యగారు అధ్యక్షతవహించిరి.

జిన్నాగారి జన్మదినోత్సవం

ప్రథమమున జాతీయులలో జాన్ సాహెబుగారు పురపాలకసంఘము జిన్నాగారి జన్మదినోత్సవము జరుపవలసినదనియు, అందుకుగాను రూ 100 ల మంజూరు చేయవలసినదనియు తీర్మానమును ఉపపాదించిరి.

ఈ తీర్మానము యజమానులో లేదనియు, గవర్నమెంటువారి ఉత్తర్వులప్రకారం యజమానులో లేని తీర్మానము నర్హించుటకు వీలులేదని తెల్పుచు అధ్యక్షప్రకారం రూలింగు ఇవ్వవలసినదిగా శ్రీ పాత్తూరి వెంకటప్పయ్యగారు పాయింటు ఆఫ్ ఆర్డరుగను రైజుచేసిరి. దానికి సమాధానముగా లాల్ జాన్ గారు అవసరమైనవిషయముగా భావించి, చర్చించవలసినదని అధ్యక్షులను కోరిరి అధ్యక్షులు తాను తీర్మానమును చర్చకు పెట్టుటకు అనుమతి ఇచ్చినానని తెలియజేసిరి.

లాల్ జాన్ గారు తమ తీర్మానము నుపపాదించిరి.

శ్రీ ఉన్నవ లక్ష్మీనారాయణ పంతులుగారు జిన్నాగారు గొప్పవారిలో నొకరనుటకు సందేహములేదనియు, గుంటూరు పురపాలక సంఘములోని కాంగ్రెసుపార్టీ రద్దుచేయబడియుండెననియు, అందుచే కాంగ్రెసుసభ్యులు తమ ఇష్టానుసారముగా వోటుచేయవచ్చునని తెలిపిరి.

అంతట తీర్మానము వోటుకు పెట్టబడెను. 8 మంది అనుకూలముగను, 11 మంది ప్రతికూలముగను వోటుచేసియుండుటచే తీర్మానము వోడిపోయెను.

శానిటరీ ఇన్‌స్పెక్టర్ల మీద విచారణ

పురపాలక సంఘములో శానిటరీ ఇన్‌స్పెక్టర్లుగా పనిచేయుచున్న ఇరువురిమీద చేయబడిన ఆరోపణలను విచారించి, రిపోర్టు తయారుచేయుటకొక ఉపసంఘమును నియోగించుటకు యేర్పాటుచేయవలసినదిగా శ్రీ మద్దిసుదర్శనంగారొక తీర్మానమును ఉపపాదించిరి. శ్రీ బంగాలపల్లి లక్ష్మయ్యగారు, ఇట్టి తీర్మానములు చేయుటకు పురపాలక సంఘమువారికి అధికారములకలదా యని ప్రశ్నించుచు, దానిమీద చైర్మనుగారిని వారి అభిప్రాయము తెలియచేయవలసినదిగా కోరిరి

హెల్తు ఆఫీసరుగారైన యం, గోపాలంగారు అట్టి తీర్మానములు చేయుటకు పురపాలకసంఘమువారికి అధికారములేదనియు, మునిసిపాలిటీ సిబ్బందిని శిక్షించుటకు యెవ్వరికి అధికారము గలదో వారికే వారిమీద వచ్చిన ఆరోపణలను విచారించుటకు అధికారములకలవనియు, శిక్షించుట, విచారించుట, యేర్పాటుచేయుట మొదలగు నధికారములన్నియు హెల్తు ఆఫీసరు కమీషనరుగారికాని పురపాలకసంఘమువారికి లేవనియు తెలియచేసెను

హెల్తు ఆఫీసరుగారి వాదనను సమర్థించుచూ, లాల్ జాన్ సాహెబుగారు పురపాలక సంఘమువారు అట్టితీర్మానముచేయుట సమంజసముగాదని చెప్పిరూలింగు ఇవ్వవలసినదిగా కోరెను.

పైకి గుమాస్తాగారు మునిసిపాలిటీ చట్టములో 19 వ సెక్షను ప్రకారము కౌన్సిలుకు సిబ్బందిపై అధికారము కలదనియు చెప్పి ఆవిధముగా తీరురూలింగునిచ్చెను అంతట శ్రీ మద్దిసుదర్శనం, పూసల సుబ్బయ్య, కేశవల్లి భాస్కరరావు ఉన్నవ లక్ష్మీనారాయణగారు గల ఒక ఉపసంఘమును యేర్పాటుచేసిరి.

ఈ తీర్మానమునకు 15 మంది అనుకూలముగను 3 ప్రతికూలముగను వోటు చేసిరి

బ్రిటిషు తాకిడి

తరువాత శ్రీ లాల్ జాన్ సాహెబుగారు పురపాలకసంఘముపై నున్న జాతీయ జండాను తొలగించి దానిస్థానే బ్రిటిషువారిజండాను పెట్టవలసినదనియు లేనిపక్షమున కాంగ్రెసు జండాతోపాటు ముస్లింలీగు జండాగుకూడ ఉంచవలసినదనియు నొకతీర్మానమును పెట్టెను. దీనిమీద కొంత చర్చజరిగినతర్వాత తీర్మానము వోటుకుపెట్టబడి వోడిపోయెను.

వందేమాతరం నద్దు

లాల్ జాన్ గారు పురపాలకసంఘము యొక్క ఆధీనములో యున్న పాఠశాలలో "వందేమాతరం" అను గీతమును పాడుచున్నయెడల అట్టిదానిని మన్నించి దీనిస్థానే బ్రిటిషువారి జాతీయగీతమును పాడుచవలసినదిగా మరొక తీర్మానముపెట్టిరి. ఈ తీర్మానముకూడ వోడిపోయెను.

ఏలూరు పురపాలక సంఘము

కొన్నిలు: యమించిన మేనేజరును ప్రభుత్వమువారు తొలగించుట

(స్వకీయవిలేఖిని)

ఏలూరు, డిశెంబరు 1:—

కొలదిదినముల క్రిందటనే, ఏలూరు మ్యునిసిపల్ కౌన్సిలు అప్పాయింటుమెంట్సు కమిటీవారిచే మ్యునిసిపల్ ఆఫీసు మేనేజరుగా నియమింపబడిన శ్రీ అర్జా బాపయ్యగారిని వెంటనే ఆ పదవినుండి, విడుదలచేయవలయునని, ప్రభుత్వమువారు నవంబరు 24 వ తేదీని ఉత్తర్వులు పంపియుండిరి. మరియూ, ఇదివరలో మ్యునిసిపల్ ఆఫీసు రవన్యూ ఆఫీసరుగా పనిచేసిన శ్రీ కె. శేషయ్యగారు, బాపయ్యగారి నియామకమునుమీద గావించిన అప్పీలును, మ్యునిసిపలు అప్పాయింటుమెంట్సు కమిటీవారు తమరిమార్కులతో సహా పంపవలసినదనియూ ప్రభుత్వమువారు తీర్పువ్రాసిరి పైయుత్తర్వుల ప్రకారము మ్యునిసిపలు కమీషనరుగారు శ్రీ బాపయ్యగారిని 29 వ తేదీన మ్యునిసిపలు మేనేజరుపదవి నుండి తొలగించిరి.

ఈమధ్య మ్యునిసిపలు ద్రవ్యము కొందరు యుద్యోగులచే అపహరింపబడినదను ఆరోపణల సందర్భములో, ముదరాసు నుండి, ఆడిట్ పైటు ఎగ్జామినర్ ఆఫ్ లోకల్ ఫండు అకౌంట్సు, శ్రీ కె. శ్రీనివాస మొదలియారుగారు మొన్న ఈ దుమరచ్చి, మ్యునిసిపలు ఆఫీసును తనిఖీచేసి వెళ్ళిరి.

ఏలూరు

ఆరోగ్య శిశువారోత్సవము

(స్వకీయవిలేఖిని)

ఏలూరు, డిసెంబరు 1:—

ఏలూరు పురపాలక సంఘమువారిచే యేర్పాటుచేయబడిన ఆరోగ్య శిశువారోత్సవములు నేడు ప్రారంభింపబడెను.

పురపాలక సంఘభవనమున యేర్పాటుచేయబడిన ఆరోగ్య ప్రదర్శనము శ్రీ పాలకోడేటి సరుమూర్తిగారిచే తెరువబడెను. అనంతరం పురపాలక సంఘ ఆవరణయందు శ్రీ డా॥ పా. సరుమూర్తిగారి అధ్యక్షతను బహిరంగసభ జరిగెను. సభా ప్రారంభమున దక్షిణపుపిఠి బాలికా పాఠశాల విద్యార్థినులు గొబ్బిపృథ్యము మున్నగునవి గావించిరి.

శ్రీ సరుమూర్తిగారు, ఆర్. వణ్ణుగంపిళ్ళై, శ్రీ ఘంటసాల సీతారామశర్మ (బెజవాడ) గార్లు ఆరోగ్యనియమము గురించి యుపన్యసించిరి.

శ్రీ అరండేలుగారి జన్మదినోత్సవము

దివ్యజ్ఞాన సమాజాధ్యక్షులగు డా॥ జి ఎస్. అరండేలుగారి 62 జన్మదినోత్సవము, ఏలూరు దివ్యజ్ఞాన సమాజమువారిచే నేడు జరుపబడెను. శ్రీ సోమంచి సీతారామయ్యగారు అరండేలుగారి జీవిత చరిత్రను గురించి విపులముగా యుపన్యసించిరి. అనంతరము అరండేలుగారు దివ్యజ్ఞాన సమాజమునకు ప్రపంచమునకు జేసిన సేవను ప్రస్తుతించుచును తీర్మానమొకటి గావింపబడెను.

ఏజన్సీహత్యకేసు

బరంపురం, డిసెంబరు 1:—

గత జూన్ 30 వ తేదీని ఆసుమారి పాధాను అను వానిని చంపినందుకు తొండమి గ్రామవాసులైన 1 సువార్సింగుడొడ్డి, 2 బాపింగొడ్డి, 3. జగుడొడ్డి, 4 మొహంగాడొడ్డి, 5 కొడపరడొడ్డి అను యీ 5 గురికి ఏజన్సీ సెషన్సుజడ్జి (గంజాం) గారైన ఆర్. పి వాగ్గుగారు ట్రాన్సుపోర్టేషన్ ఫర్ లైఫ్ శిక్షవిధించిరి.

బాంబాధానా అను వానిని బాధించినందుకుగాను ప్రత్యేకముగా ఒక సంవత్సరము కఠిన శిక్ష సువార్సింగునకు విధించిరి. రెండు శిక్షలును ఒకేసారి అనుభవించవలెను (స్వ. వి)

శ్రీ భావనారాయణ మెమోరియల్ టోర్నమెంటు

సంగం జాగర్లమూడి, నవంబరు 30:—

నవంబరు 24, 25, 26 తేదీలలో పైపేరుతో చెస్సుపోటీ, ఈతి, విలువిద్యలలో పోటీలుజరిపి జయముపొందినవారికి బహుమతులొసంగబడినవి.

(ఉ. వి)

బ్రిటిషువారికి విజయాశీర్వాదము

ప్రస్తుత క్లిష్టపరిస్థితులలో బ్రిటిషు ప్రభుత్వమువారిని దైవము ఆశీర్వదించవలసినదిగా లాల్ జాన్ గారు మరియొక తీర్మానమును పెట్టిరి. దీనికి సవరణగా ఆశీర్వదించుచు భారతదేశమునకు కాంగ్రెసు అభేద్యప్రకారం సమానప్రతిపత్తి ఇవ్వవలసినదిగా శ్రీ జాలయ్యగారు ఉపపాదించిరి.

సవరణతో కలసిన తీర్మానము బహుసంఖ్యాకులతో ఆమోదింపబడెను. (స్వ. వి)

ఉస్మానియా విశ్వవిద్యాలయము

దివి॥ బి॥ రంగనాథశర్మగారి స్నాతకోపన్యాసము

దేశభాషలలో విద్యనేర్పుటవలన లాభములు

(అ. ప్రె. వ్రాయలు)

హైదరాబాదు డిశెంబరు 2:—

ఉస్మానియా విశ్వవిద్యాలయపు స్నాతకోత్సవము ఇవాళ మధ్యాహ్నము ఆడిటోరియంలోని ఈపన్యాసమంతరమున జరిగినది. చాలామంది ప్రఖ్యాతి పురుషులు హాజరై యుండిరి. ఛాన్సెలరు రైటు హానరబులు సర్ అక్బరు హైదరీగారు అధ్యక్షత వహించి, 202 మందికి డిప్లోమాలు, పతకములు పంచిపెట్టిరి అందులో పదుగురు స్త్రీలుండిరి. యం. ఏ. డిగ్రీ పొందిన 15 మందిలో 5 గురు స్త్రీలుండిరి. మదరాసు విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సెలరు, దివి॥ బి॥ ఎస్. ఇ. రంగనాథశర్మగారు స్నాతకోపన్యాసమిచ్చిరి.

రంగనాథశర్మగారి ఉపన్యాసము

"క్రమశిక్షణ స్వాతంత్ర్యమునకు వ్యతిరేకము గాదు; దానికి పరిపూర్ణతే నిచ్చేదని విద్యార్థులు గుర్తించవలెను. క్రమశిక్షణయొక్క తుది ఉద్దేశము ఆత్మనిగ్రహమును పెంపొందించుటగా నున్నది ఆత్మనిగ్రహము, సాలోచితమైన ప్రవర్తన చింతన లేకున్న స్వాతంత్ర్యము అని నీతికరముగ క్షీణించగలదు." అని రంగనాథశర్మగారు తమ ఉపన్యాసంలో నుడివిరి.

ఈ నాటి భారతీయ యువకులలో చంచలత, అశాంతి, అధికారమును అనాలోచితంగా తృణీకరించుట వ్యాపించుట చింతనీయమని రంగనాథశర్మగారనిరి. హైదరాబాదులో నైజాం కాలేజిని మద్రాసు విశ్వవిద్యాలయమును అనుబంధించి ఉండనిచ్చుటలో నైజాంప్రభుత్వము ఉభయ విద్యా విధానములను ప్రోత్సహించు నుద్దేశమును కనుపరచిరి ఇంగ్లీషుభాష నిర్బంధంగా చదువవలసిన, ఉన్నతవిద్యను ఉర్దూమూలముగ నేర్పవలసినదని సర్ అక్బరు హైదరీగారు నైజాంగారికి సలహా యిచ్చినందుకు హైదరీగారిని రాగనాథన్ గారు ప్రశంసించిరి.

దేశభాషలద్వారా ఉన్నతవిద్య నేర్పుట వలన కలుగు లాభములను రంగనాథశర్మగారు తెలిపిరి. దేశభాష ద్వారా నేర్చుకొన్న జ్ఞానము విద్యార్థికి అంటగలదు. విద్యావంతులైన కొద్దిమందికిని, ఆ విద్యావంతులైన అనేకమందికిని సంబంధము కుదుర్చగలదు. దేశభాషాభివృద్ధికి తోడ్పడగలదు జ్ఞానసభ్యతా ప్రచారమునకు సహాయపడగలదు దురదృష్టవశాత్తు, హైదరాబాదులో జయప్రదంగా జరిగిన ఈప్రయత్నము ఇతర భాగములలో సాగిందుట కష్టముగా నున్నది. ఇంగ్లీషుస్థానే దేశభాషలను తక్షణమే వాడుటలో గొప్పకష్టములున్నవి. మనదేశభాషలలో నసేకములు అనువాదతత భావములను వ్యక్తీకరించుటకు తగినవి గాకున్నవి. పరిస్థితులు అనుకూలంగా నున్నప్పుడు హైదరాబాదు వలెనే తక్కిన విశ్వవిద్యాలయములు దేశభాషల ద్వారానే ఉన్నతి విద్యగరపుదురనుట నిస్సంశయము.

పరిశోధన

"జ్ఞాన ప్రపంచ విస్తరణ తమ కృషికి ఉత్తమాదర్శమని విశ్వవిద్యాలయములు గుర్తించుట గొప్ప సంగతి జ్ఞాన, విజ్ఞాన విషయములలో పరిశోధన యొక్క విలువ, ప్రాముఖ్యము ఇంతింత గాదు. పరిశోధన వల్ల ప్రకృతి, మానవ ప్రపంచ జ్ఞానము వృద్ధిగాను చున్నది. ఆజ్ఞానమిచ్చు విద్యను సజీవ మొనర్చుచున్నది. పరిశోధన డిగ్రీలు స్థాపించుట ముఖ్యమైన విద్యార్థులకు తగు తరిదీరు చేర్పాటుచేయుట ప్రధానపరముగ నున్నది విశ్వవిద్యాలయోపాధ్యాయులు తమ విషయములలో పరిశోధనచేయుచుటే గాక, పరిశోధన మార్గములలో విద్యార్థులను శరీరీకుచేయవలెను. ఇందుకు లైబ్రరీలు, లేబరేటరీలు కావలసియుండును. ఉపాధ్యాయులకు జ్ఞానార్జనకు తగినంత అవకాశముండవలెను. ఈవిధముగనే తమ జ్ఞానాభివృద్ధివిధిని విశ్వవిద్యాలయములు నిర్వర్తించి, నిష్కామ సత్యాన్వేషణకు విద్యార్థులలో ఉత్సాహము పురికొల్పగలవు

ఉస్మానియా విశ్వవిద్యాలయపు భాషాంతరీకరణ పీఠిలో మంచిపనిచేయుచున్నది. ప్రాచీన సారస్వత, చరిత్రను సమగ్రీయముగా పరిశోధించుటకు ఒక కేంద్ర పరిశోధన సంస్థను ఈ విశ్వవిద్యాలయము స్థాపిస్తే చాలా బాగుంటుంది. హైదరాబాదు సంస్థానంతో పల్లెకు, పైరేటు లైబ్రేలలోనుండే అమూల్యమగు ఆరదికు, పెర్షియను వ్రాతప్రతులను సంగ్రహించి, సంపాదించినచో, ప్రాచ్యవిద్యకు ఈవిశ్వవిద్యాలయము గొప్ప సేవచేసినదగును. పెద్దికలు విద్యవిస్తారము గురించి శ్రద్ధవహించుచున్నందుకు సంతోషము. ఈ విశ్వవిద్యాలయములో పెక్కా లజీ పాకల్టీ స్థాపించుటకు కావలసిన అన్ని సౌకర్యములు హైదరాబాదు కున్నవి. ఈరాష్ట్రములో అభివృద్ధిచేయుదగు సహజ సంపత్తి విస్తారంగా నున్నది. సర్ అక్బరు హైదరీగారి సేవ్వల్ల, సత్కార్యములకు కావలసిన అపారధనము రాజ్యమున నున్నది. ఉదారదానములతో విశ్వవిద్యాలయమునకు హైదరాబాదులోని గొప్ప సర్దారులు, సంపన్నులు సహాయపడవలెను.

హిందూ ముస్లిం సఖ్యము

"హిందూ ముస్లిం సంఘములకు మధ్య సమరసము సద్భావము పెంపొందించుట ఈనాటి మనదేశ ముఖ్యావసరమని విచారపూర్వకముగా ఒప్పుకొనవలసి యున్నది తమ అనుష్ఠానమువలన, పలుకుబడి వలన ఈ విశ్వవిద్యాలయపు విద్యార్థులు ఈ విషయమై చాలా చేయగలరు. ఆవర్మ స్థితిగతులలో వారికడ సమష్టి జీవనము గడుపుచున్నారు. విద్యార్థులు కాబట్టి వారికి ప్రజాహిత జీవితానుబంధములైన తగాదాలు, ద్వేషములు ఉండవు జాతి సంఘ ఆటంకములు లేని జ్ఞాన సంపాదనార్థము వారిక్కడ కలుసుకున్నారు.

"సంఘక్షేమమునకు సంబంధించిన అన్నిఅంశములలోను ప్రతిపౌరుడును హృదయపూర్వకముగ, బిచ్చికముగ సహకారమొనర్చుట నిజమైన నాగరికతగల సంఘమునకు ముఖ్య ప్రమాణము. అసహకారమునందు ఆత్మనిగ్రహము, అన్యభావగ్రహణము, సమష్టిక్షేమమునకు స్వార్థమును త్యజించుట ఇమిడియుండును మన దేశంలో స్వాతంత్ర్యమునుగురించి మాటలు చాలా ఉన్నా, గట్టి శాఖా మత ద్వేషములున్నా, తరింపరాని సాంఘిక విభేదములు, పరస్పర అనుమానము అపనమ్మకము మనలోనున్నవి. ఈస్థితులలోనుండి మంచిమార్పు యువకులవద్దనుండే రావలెను. నూతనపరిస్థితులకనుగుణంగా నూతనజీవితపద్ధతులను విద్యార్థులు స్వీకరించవలెను. తమ సమష్టి కృషివలన విశ్వతసంపన్నము; గలిగిన భారతదేశ ముత్పన్నము కావలెను.

నవ్యభారత నిర్మాణమునకు ముస్లింసభ్యతా కేంద్రమైన హైదరాబాదు ముందినిలవచేయగలదు.

ప్రాచ్యసభ్యతలలో కెల మహమ్మదీయమతము చరిత్రాత్మకంగా యూరపులో అతిసన్నిహితత్వం కలిగియుండినది. యూరపులోగూడ పురాతనత్వముపుచుకొన్నది. అంతేగాక ఇంకియూ 12 దీర్ఘశతాబ్దములుగా ఆమతము హిందూమతములో సంబంధము కలిగియున్నది. ఆ సంయోగమువల్ల ప్రజలజీవితంలోను భావములలోను కొంత మార్పుకలిగినది. తన పరిసరములవల్ల ఆమతము వారిలోను మార్పుకలిగినది. దేశభక్తి చాలాగొప్ప ఉన్నతస్థానము. కాని దానిని నిష్ప్రయోజక నీచ కార్యములకు వినియోగించుచున్నము. విద్యార్థులు తమ దేశభక్తిని యోగ్యతీతగ దేశసేవామార్గముల ద్వారా నడిపించవలెను, అని దివానుబహదూరు యస్. ఇ. రంగనాథశర్మగారు తమ స్నాతకోపన్యాసము ముగించిరి.

బెంగాలు ఆర్థికాభివృద్ధి

నేషనల్ బోర్డు స్థాపింపబడుట

కలకత్తా, డిసెంబరు 2:—

దేశముయొక్క ఆర్థికాభివృద్ధిని, ముఖ్యముగా బెంగాల్ రాష్ట్రముయొక్క ఆర్థికాభివృద్ధిని విచారించుటకుగాను సుభాషుబోసుగారొకసభను తాత్కాలికముగ ఏర్పరచిరి. ఈసభ రాత్రి బోసుగారి గృహమున జరిగెను సభకు ప్రముఖులను వర్తకులు, శాసనసభ్యులు వచ్చిరి.

ప్రజాజీవిత జీవనమునందు పాల్గొనుచున్నవారు పరస్పరము సహాయము చేసికొనుచూ బెంగాలు పరిశ్రమలు త్వరగా అభివృద్ధి యగునవకాశము కలదని సభవారు ఉద్దేశపడిరి. పరిశ్రమలయందును, వర్తక వాణిజ్యములయందును అభివృద్ధిసేయుటకొక బోర్డు నేర్పరుచుటకు సభవారు నిశ్చయించిరి. దానిలో నన్ని పార్టీలవారు నుందురు. దీనిపేరు నేషనల్ బోర్డు ప్రస్తుత పరిశ్రమలను వృద్ధిచేయుటకును, క్రొత్త పరిశ్రమలను స్థాపించుటకును ఈబోర్డు ప్లానులు తయారు చేయును. ఈబోర్డుకు నియమావళి తయారు చేయుటకు ఒక ఉపసంఘముకూడ నేర్పరుపబడెను. (అ. ప్రె.)

గుంటూరులో ఠక్కరుబాపా వర్ధంతి

గుంటూరు, నవంబరు 30:—

నిన్న సాయంకాలం శ్రీయుత ఏ. వి. ఠక్కరు బాపాగారి 71 జన్మదినోత్సవ సందర్భమున స్వరాజ్య మైదానములో శరణు రామస్వామి చౌదరిగారి అధ్యక్షతక్రింద ఒక గొప్ప బహిరంగ సభ జరిగెను.

మద్ది వెంకట రంగయ్యగారు, పాలపర్తి నరసింహంగారు హరిజనోద్ధరణకు ఠక్కరు బాపా గావించుచున్న సేవను ప్రశంసించుచు వివరించిరి. ఈ జిల్లాలో శ్రీఠక్కరుబాపా ఫండుకు పుచూరు రు 400/- వసూలు కావలసినవి. (స్వ. వి.)

లజీ పాకల్టీ స్థాపించుటకు కావలసిన అన్ని సౌకర్యములు హైదరాబాదు కున్నవి. ఈరాష్ట్రములో అభివృద్ధిచేయుదగు సహజ సంపత్తి విస్తారంగా నున్నది. సర్ అక్బరు హైదరీగారి సేవ్వల్ల, సత్కార్యములకు కావలసిన అపారధనము రాజ్యమున నున్నది. ఉదారదానములతో విశ్వవిద్యాలయమునకు హైదరాబాదులోని గొప్ప సర్దారులు, సంపన్నులు సహాయపడవలెను.

హిందూ ముస్లిం సఖ్యము

"హిందూ ముస్లిం సంఘములకు మధ్య సమరసము సద్భావము పెంపొందించుట ఈనాటి మనదేశ ముఖ్యావసరమని విచారపూర్వకముగా ఒప్పుకొనవలసి యున్నది తమ అనుష్ఠానమువలన, పలుకుబడి వలన ఈ విశ్వవిద్యాలయపు విద్యార్థులు ఈ విషయమై చాలా చేయగలరు. ఆవర్మ స్థితిగతులలో వారికడ సమష్టి జీవనము గడుపుచున్నారు. విద్యార్థులు కాబట్టి వారికి ప్రజాహిత జీవితానుబంధములైన తగాదాలు, ద్వేషములు ఉండవు జాతి సంఘ ఆటంకములు లేని జ్ఞాన సంపాదనార్థము వారిక్కడ కలుసుకున్నార